



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు






epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-8-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 182 పేజీలు: 8+4 వెల: 6.50






శుక్రవారం హెలిప్యాడ్ నుంచి గూడెంచెరువు ప్రజావేదిక వద్దకు ఆటోలో బయలు దేరిన సిఎం చంద్రబాబు

# 2029కి స్టీల్‌ప్లాంట్ పూర్తి

>> సీమలో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసి ఉద్యాన హబ్‌గా మారుస్తామన్నారు. శనివారం రైతు ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నిధులను జమచేయనున్నట్లు ప్రకటించారు. ఈ రకరకాలు అన్నదాతను అన్ని విధాల ఆదుకుంటున్నామని, ఏది రైతు ప్రభుత్వమో, ఏది రైతు వ్యతిరేక ప్రభుత్వమో ఆలోచించుకోవాలని కోరారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రాన్ని ఏమైనా చెడగొట్టడం, పడగొట్టడం చాలా తేలికని, నిలబెట్టడం చాలా కష్టమని జగన్ హయాంలో విధ్వంసం జరిగిందన్నారు. పది లక్షల కోట్ల అప్పు చేశారే తప్ప రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. జగన్ ఘరానా మోసగాడని విమర్శించారు. గాడిలో పెట్టడంతోపాటు సంపద సృష్టిస్తున్నామని తెలిపారు. పి4 విధానం ద్వారా పేదలకు మేలు చేస్తామని హామీ ఇచ్చారు. పింఛన్ల పంపిణీ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు. గతంలో ఒక్క నెలలో పింఛను తీసుకోకుంటే రద్దు చేసేవారని, తమ ప్రభుత్వంలో అలా చేయడం లేదని ఇంటి దగ్గర అందుబాటులో లేనివారిని ఎక్కడున్నా వెతికి వారికి ఇచ్చే బాధ్యత తీసుకుంటున్నామన్నారు. పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. గతంలో జాతీయ రహదారులంటే గుంతలు కూడా పూడ్చలేదని, తాము అధికారంలోకి వచ్చాక రూ.2000 కోట్లతో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామన్నారు. ఏడాదిలో రూ.2000 కోట్లు రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేసినట్లు చెప్పారు. ఈ నెల 7వ తేదీన చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత కార్మికులకు పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్‌కు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 15వ తేది నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని స్త్రీశక్తి పథకం ద్వారా అమలు చేసి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కొవ్వూరు మహిళా ఎమ్మెల్యేపై అవమానకరమైన విధంగా వ్యాఖ్యలు చేసిన వారిని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమర్థించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిని మందలించి చాల్సింది పోయి రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు, కార్యకర్తలు తప్పు చేస్తే వారిని మందలించాలని, సమర్థిస్తే వారు మరింతగా రెచ్చిపోతారని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. జమ్ములమడుగు మండలం గూడెంచెరువు గ్రామంలో ప్రజావేదికలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి పింఛన్లు పంపిణీ చేసి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. అంతకుముందు హెలికాప్టర్ దిగి ఆటోలో ప్రజావేదిక వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సవిత, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, వరదరాజులరెడ్డి, పుత్తా చైతన్యరెడ్డి, కలెక్టర్ చెరుకూరు శ్రీధర్, పలువురు నేతలు అధికారులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక

>> ప్రకటించింది. ఆగస్టు 21 లోపు నామినేషన్ల సమర్పించవచ్చని ఈసీ ప్రకటించింది. ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ ఆగస్టు 7, నామినేషన్ల సమర్పణకు తుది గడువు ఆగస్టు 21, నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఆగస్టు 22, నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఆగస్టు 25, పోలింగ్ సెప్టెంబర్ 9 (ఉదయం 10 నుంచి సాయంత్రం 5వరకు), కౌంటింగ్‌తోపాటే ఫలితాలను వెల్లడిస్తారు. కాగా సెప్టెంబర్ 9 ఎలక్టోరల్ కాలేజ్ ఖరారు. మరోవైపు ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎలక్టోరల్ కాలేజ్ జాబితా ఖరారైనట్లు ఇప్పటికే ఇసి ప్రకటించింది. అలాగే నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఇసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో ఎలక్టోరల్ కాలేజ్ జాబితా కొనుగోలుకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. త్వరలోనే ఎలక్టోరల్ కాలేజీ జాబితా ప్రకటిస్తామని తెలిపింది. ఇక ఉపరాష్ట్రపతి ఎన్నిక నిర్వహణకుగాను రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ పిసి మోడీ ఇటీవల నియమితులయ్యారు. న్యాయ మంత్రిత్వ శాఖను సంప్రదించడంతో పాటు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ సమ్మతి మేరకు ఇసి నిర్ణయం తీసుకుంది. రాజ్యసభ సెక్రటేరియట్ జాయింట్ సెక్రటరీ గరిమా జైన్, సెక్రటేరియట్ డైరెక్టర్ విజయ్ కుమార్ సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారు ఇదిలా ఉండగా, ఉపరాష్ట్రపతి పదవికి ఎన్‌డిఎ కూటమి ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వస్తున్నాయి. జెడియు నేత, కేంద్రమంత్రి రామ్‌నాథ్ ఠాకూర్‌ను ఎంపిక చేసే అవకాశాలున్నట్లు ప్రచారం మొదలైంది. అయితే, దీన్ని బిజెపి విశ్వసనీయ వర్గాలు తోసిపుచ్చాయి. తదుపరి ఉప రాష్ట్రపతిగా బిజెపి చెందిన నేతనే ఎన్నుకోనున్నట్లు వెల్లడించాయి. విపక్షాలు కూడా ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్ట నున్నాయని ప్రచారం జరుగుతోంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ అనూహ్యంగా పదవికి రాజీనామా చేశారు. కాగా బీహార్‌నుంచే వచ్చిన ప్రస్తుత రాజ్యసభ ఉపఛైర్మన్ హరివంశ్‌నారాయణ్‌కే పదవి దక్కుతుందని చెపుతున్నారు. బీహార్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కేంద్రం ఈనిర్ణయం తీసుకోవచ్చని బలంగా వినిపిస్తోంది. బిజెపి వర్గాలనుంచి అయితే ఈసారి ఖచ్చితంగా బిజెపికి చెందిన వారినే ఎన్నుకోవాలని పట్టుదలతో ఉన్నట్లు పేర్కొంటున్నారు. రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ ధన్‌ఖడ్ ముందుగానే వైదొలిగారు. అనారోగ్య కారణాలతో తప్పుకుంటున్నట్లు రాష్ట్రపతికి లేఖరాసిన ఆయన తక్షణమే రాజీనామా అమల్లోకి వచ్చేలా చూడాలని కోరారు. ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదం లభించగా తాజాగా ఇసి ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేసింది.

# భగవంత్ కేసరి

>> గ్రఫీలో హనుమాన్ సినిమా అవార్డు దక్కించుకోగా, ఉత్తమ గేయరచయితగా బలగంలో 'ఊరు పల్లెటూరు' పాటకుగాను కాసర్ల శ్యామ్ అవార్డును సొంతంచేసుకున్నారు. ఉత్తమ తమిళ చిత్రంగా పార్కింగ్‌కు అవార్డు వరించింది. తొలుత నాన్ ఫీచర్ చిత్రాల కేటగిరీ అవార్డులను కేంద్రం ప్రకటించింది.

ఉత్తమ మ్యూజిక్ దర్శకత్వంలో తమిళచిత్రం వాతి జివి ప్రకాష్‌కుమార్.

ఉత్తమ నేపథ్యయ సంగీతం : యానిమల్ హర్షవర్ధన్ రామేశ్వర్

బెస్ట్‌మేకప్: సామ్‌బహదూఊర్ (హిందీ) శ్రీకాంత్ దేశాయ్

బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్: 2018: ఎవ్విర్‌వన్ ఈజ్ ఏ హీరో (మళయాళం) మోహన్‌దాస్

బెస్ట్ ఎడిటింగ్: పూక్కాలమ్(మలయాళం)మిథున్ మురళి

బెస్ట్ సౌండ్ డిజైన్: హింది యానిమల్‌లో సచిన్ సుధాకరన్, హరిహరన్‌మురళీధరన్

బెస్ట్ స్క్రీన్‌ప్లే ఒరిజినల్: బేబి(తెలుగు) సాయిరాజేశ్ నీలం

బెస్ట్ స్క్రీన్‌ప్లే(ఒరిజినల్) పార్కింగ్(తమిళ్) రామ్‌కుమార్ బాలకృష్ణన్

ఉత్తమ సంభాషణలు: సిర్ఫ్‌ఏక బందా కాఫీహై(హిందీ) దీపక్ కింగ్రానీ

ఉత్తమ సినిమాటోగ్రఫీ: దికేరళ స్టోరీ(హిందీ) వసంతను మొహాపాత్రో

ఉత్తమ నేపథ్యగాయని: జవాన్‌లో (చెలియా పాటకు శిల్పారావు

ఉత్తమ నేపథ్యగాయకుడు : బేబి (పివిఎన్‌ఎస్ రోహిత్)

బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్: గాంధీ తాత చెట్టు(సుకృతివేణి), జిప్సీ(మరాఠి)కబీర్‌ఖందారి నాల్-2, త్రిషథోసర్, శ్రీనివాస్ పోకలే, భార్గవ్ జగ్‌దీప్‌లు ఎంపికయ్యారు.

ఉత్తమ సహాయ నటి: ఉల్లుకు(మళయాళం) ఊర్వశి, నష్(గుజరాతి) జానకీ బోడివాలా

ఉత్తమ సహాయనటుడుగా పూకానకలం(మలయాళం), విజయరాఘవన్, పార్కింగ్(తమిళం), ముత్తుపెట్టాయ్ సోముభాస్కర్‌లను వరించింది.

ఉత్తమ బాలలచిత్రం: నాల్ (మరాఠి)

ఉత్తమ జాతీయ సమగ్రత సామాజిక విలువలచిత్రం: శామ్ బహాదూర్(హిందీ)

ఉత్తమ ప్రజాదరణ చిత్రం: రాకీ ఔర్ రాణికి ప్రేమ్‌కహాని(హిందీ)

ఉత్తమ పరిచయ దర్శకుడుగా : ఆత్మపాంప్లెట్(మరాఠి)చిత్రం ఆశిష్ బెండే

ఉత్తమ ఫీచర్ ఫిలింగా : 12త్ ఫెయిల్

ఇక నాన్‌ఫీచర్ ఫిలింకేటగిరీలో క్రానికల్ ఆఫ్ ప్యాటీమాన్ మళయాళచిత్రం నేకల్, ఒడియాచినరతం ది సీ అండ్‌సెవెన్ విలేజెస్, కన్నడ చిత్రం సన్‌ఫ్లవర్స్ వోర్‌ది ఫస్ట్‌వన్స్‌టునో బెస్ట్ స్క్రిప్ట్ అవార్డును సొంతంచేసుకున్నాయి. బెస్ట్ వాయిస్ ఓవర్‌కు ది సేక్రెడ్ జాక్ ఇంగ్లీషు చినరతం, బెస్ట్ మ్యూజిక్ డైరెక్షన్ హిందీచినరతం ది ఫస్ట్ ఫలిమ్, ఇంగ్లీషు చిత్రం బెస్ట్ ఎడిటింగ్‌కు మూవీంగ్‌ఫోకస్,బెస్ట్ సౌండ్ డిజైన్‌కు హిందీచిత్రం దుందగిరి కేపూల్, బెస్ట్ సినిమాటోగ్రఫీకి తమిళ చిత్రం లిటిల్ వింగ్స్, బెస్ట్ డైరెక్షన్ విభాగంలో హిందీ చిత్రం ది ఫస్ట్ ఫిలిమ్, బెస్ట్ ఎడిటింగ్‌లో ఇంగ్లీస్ చిత్రం మూవింగ్ ఫోకస్,బెస్ట్ ఆర్ట్, కల్చర్ చిత్రంగా ఇంగ్లీష్ చిత్రం టైమ్‌లెస్ తమిళనాడు, బెస్ట్ బయోగ్రాఫికల్ సినిమాగా ఒడిశాకు చెందిన మాబావు, మాగావ్, లెంటినో ఓవో ఎలైట్ అన్‌ది ఈస్టన్ హోరిజన్(ఇంగ్లీష్), ఉత్తమ పరిచయ దర్శకుడుగా మిజో చిత్రం మావ్ ది స్పిరిట్‌డ్రీమ్స్ ఆఫ్ చెరా, బెస్ట్ నాన్‌ఫీచర్‌ఫిలిమ్‌గా ఫ్లవరింగ్‌మ్యాన్ హిందీచిత్రానికి దక్కాయి.

## మెగా డీఎస్సీ ఫైనల్‌కీ విడుదల

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మెగా డీఎస్సీ ఫైనల్ కీ విడుదలైందని డీఎస్సీ కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్‌లో కీని అందుబాటులో ఉంచారు. అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను స్వీకరించారు.విషయం నిపుణుల బృంద ఈ అభ్యంతరాలను క్షణంగా పరిశీలించి తుదికీని రూపొందించినట్లు కన్వీనర్ తెలిపారు. ఫైనల్ కీపై ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించడంలేదని పేర్కొన్నారు.

# తిరుమలలో కేంద్రమంత్రి గడ్కరీ

**తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ శ్రీవారి దర్శనం కోసం శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి విశ్రాంతిభవనం సముదాయం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాత్రి బసచేసి శనివారం వేకువజామున స్వామివారిని దర్శించుకోనున్నారు.



శుక్రవారం తిరుమల విచ్చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలుకుతున్న అదనపు ఇఒ వెంకయ్య చౌదరి

# ఇక ఎప్పటికప్పుడే గోవిందుని దర్శనం

>> దర్శనం కల్పించే సౌకర్యం శుక్రవారం నుండి మొదలైంది. ఉదయం 10గంటలనుండి 800 టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసిన తరువాత శ్రీవాణి కౌంటర్లు మూసివేస్తారు. అలాగే రేణిగుంట విమానాశ్రయంలో 200 టిక్కెట్లు జారీఅవుతాయి. ఈ టిక్కెట్ పొందిన భక్తులందరికీ సాయంత్రం 4.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ నుండి అనుమతిస్తారు. ఈ నూతన ప్రయోగాత్మక విధానం శుక్రవారం సాయంత్రం విజయవంతంగా అమలుచేశారు. ఉదయం 9.30గంటలకు కొందరు భక్తులు తిరుమలలోని అన్నమయ్యభవనం సమీపంలోని శ్రీవాణి టిక్కెట్లు జారీ కౌంటర్ వద్దకు వచ్చారు. వీరందరినీ 10గంటలకు అనుమతించడంతో సాఫీగా ,సులభంగా క్యూలైన్లలో చేరుకుని టిక్కెట్లను అందుకున్నారు. మధ్యాహ్నం 1గంటకే 800 టిక్కెట్లు జారీఅయ్యాయి. నూతన విధానం బావుందని, భక్తులు కూడా ప్రశాంతంగా,సాఫీగా వచ్చి టిక్కెట్లు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. తొలిరోజు శుక్రవారం ఉదయం భక్తులను అనుమతించే విధానం,కౌంటర్లలో సిబ్బంది టిక్కెట్లు జారీని స్వయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షించారు. భక్తులకు చిన్నపాటి అసౌకర్యం లేకుండా నూతన కౌంటర్లు,నూతన విధానం చక్కగా అమలుచేసేలా చూస్తున్నారు .ఇది వరకు ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న శ్రీవాణి టిక్కెట్ల భక్తులను ఉదయం 10.15గంటలకు అనుమతించి మధ్యాహ్నం 12గంటల వరకు దర్శనం చేయించేవారు. ఇప్పుడు నూతన విధానంలో ప్రయోగాత్మకంగా ఉదయం టిక్కెట్లు అందుకున్న భక్తులకు సాయంత్రం ఏడుకొండలస్వామి దర్శనం చేయించేలా అమలుచేస్తున్నారు. ఏరోజుకారోజు శ్రీవాణి టిక్కెట్లు జారీచేస్తారు. వారందరికీ సాయంత్రం 4.30గంటలకు శ్రీవారి దర్శనభాగ్యం కల్పిస్తారు. 10గంటల నుండి టిక్కెట్లు జారీముగిసే వరకు అందుబాటులో ఉన్న శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ టిక్కెట్ల సమాచారాన్ని డిజిటల్ స్క్రీన్ల ద్వారా తెలియజేస్తున్నారు.

# కొత్త ఎక్సైజ్ విధానంపై చర్చలు

>> కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ డైరెక్టర్ నిషాంత్ కుమార్ ప్రస్తుతం అమలులో ఉన్న 2022-25 బార్ పాలసీపై సమగ్రంగా వివరించారు. ప్రస్తుత పాలసీ క్రింద రాష్ట్రంలో 840 స్టాండలోన్ బార్లు, 50 స్టార్ హోటల్స్, మైక్రోబ్రూరీస్ లాంటి సంస్థలకు లైసెన్సులు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే 44 బార్ లైసెన్సులు గడువు ముగిసిన తర్వాత రిన్యువల్ కాలేదని తెలియజేశారు. పక్కటి రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ మరియు కేరళల బార్ విధానాలపై పోలికలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి. సాధారణ పరిపాలన (రాజకీయం), ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా వివిధ సంఘాల నుంచి వచ్చిన అభిప్రాయాలను మంత్రులకు వివరించారు. రాష్ట్ర వైన్ డీలర్లు, స్టార్ హోటల్‌ల అసోసియేషన్‌లు, హోటల్ యజమానుల సమాఖ్యల నుండి వచ్చిన వినతులను సమావేశం దృష్టికి తీసుకుని వచ్చారు. గతంలో పాటించిన బార్ లైసెన్సింగ్ విధానాలు, వాటి ప్రభావం, కొత్త విధానాల్లో ఆర్థిక ప్రయోజనాలు ఎలా ఉండబోతున్నాయన్నదాని గురించి వివరించారు. ఎక్సైజ్‌శాఖ మరింతగా ఆలోచించి, పాలసీ రూపకల్పనను ముందుకు తీసుకెళ్తుందని ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. తదుపరి సమావేశంలో నూతన విధానాన్ని సమీక్షించి, తుది నిర్ణయం తీసుకోవలసి ఉందన్నారు. ఈ సమావేశానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, అదనపు కమిషనర్ దేవకుమార్, జాయింట్ కమిషనర్లు, ఇతర అధికారులు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

02-08-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
అష్టమి ఉ.7.23
విశాఖ పూర్తి
వర్జ్యం : ఉ.9.57-11.44
దు.తె.5.49-7.28
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** తండ్రి తరపు నుండి ఆస్తి లాభం పొందే సూచన, కోర్టు వివాదాలు పరిష్కారమవుతాయి.

**వృషభం:** వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. పరిశ్రమలు, సంస్థల ఏర్పాటులో ఆటంకాలు తొలుగుతాయి.

**మిథునం:** కష్టానికి ఫలితం దక్కుతుంది. పెండింగ్ పనులు పూర్తికాగలవు. పట్టుదలతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు.

**కర్కాటకం:** గృహనిర్మాణాలు వాహనాలు కొనుగోలు ప్రయత్నాలు సాగిస్తారు. అప్రయత్నంగా అవకాశాలు లభిస్తాయి.

**సింహం:** ఉద్యోగ, విద్యావకాశాలు లాభిస్తాయి. ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**కన్య :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడువుతారు. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**తుల :** షేర్లు, భూముల క్రయవిక్రయాలు లాభసాటిగా సాగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృశ్చికం:** కొత్త ఒప్పందాలలో తొందరపాటు వద్దు. కుటుంబసభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు:** వ్యవహారాలు నిదానంగా పూర్తిచేస్తారు. సన్నిహితులనుండి కీలక సమాచారం అందుకుంటారు.

**మకరం:** వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఉద్యోగులకు కొంత ప్రోత్సాహం లభిస్తుంది.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**మీనం :** నూతన పరిచయాలు పెరుగుతాయి వాయ్వహారాలలో ఆటంకాలు ఎదురైన ధైర్యంతో ముందుకు సాగుతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 3 కీలక జాతీయ రహదారులు అనుసంధానం

>> గురించి బందరు ఎంపీ బాలశౌరి స్పెషల్ రిపోర్టుని రూపొందించి కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి వివరించారు. కృష్ణా జిల్లాలో ప్రస్తుతం అత్యంత ప్రమాదకర రహదారి అంటే గుడివాడ కంకిపాడు మధ్య ఉన్నదే. ఎన్‌హెచ్‌లు 165, 65, 216ఈ మూడు నేషనల్ హైవేలను కలిపే అత్యంత కీలకమైన రహదారి ఇది. గుడివాడ నుంచి విజయవాడకు వెళ్లేందుకూ ఈ రహదారి ఎంతో ముఖ్యం. ప్రస్తుతం ఇక్కడున్న ఇరుకైన రోడ్డుకి పక్కనే పంట కాలువ ఉండడంతో, ఎప్పుడూ దెబ్బతింటూనే ఉందనీ, నిత్యం వేలాదిమంది ప్రజలు తల్లడిల్లుతున్నారని కేంద్ర మంత్రి గడ్కరీకి ఎంపీ బాలశౌరి వివరించారు. అందుకే ఇక్కడ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిని ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అలైన్‌మెంట్ సర్వే సైతం పూర్తయిందనీ, వీలైనంత త్వరగా పీఎం గతిశక్తి పథకం కింద నిధులు మంజూరు చేయాలని ఎంపీ బాలశౌరి కోరారు గుడివాడపట్టణ పరిధిలో 216బీ నేషనల్ హైవే విస్తరణ పనులకు ఈ వార్షిక ప్రణాళికలో 18.50కోట్ల రూపాయల అంచనాతో ఇప్పటికే ప్రతిపాదనలు పెట్టామనీ, వాటిని సైతం మంజూరు చేయాలంటూ గడ్కరీకి ఎంపీ బాలశౌరి విజ్ఞప్తి చేశారు. విస్తరణ జాప్యంతో వాహనదారులు నిత్యం కష్టాలు పడుతున్నారని వివరించారు. అదే విధంగా మచిలీపట్నం పోర్టు నుంచి విబీ65 జాతీయ రహదారి వరకు ప్రతిపాదించిన 18.5కిలోమీటర్ల 6 లైన్ల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు 350 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గుడివాడలో విబీ165, విబీ 216బీ మధ్య అనుసంధానానికి మరో 28.53 కోట్ల రూపాయలతో డీపీఆర్‌ను మోర్త్‌కు సమర్పించామని దానిని సైతం మంజూరు చేయాలని కోరారు.మచిలీపట్నం, మంగినపూడి బీచ్‌మధ్యలో 11.07 కిలోమీటర్ల రోడ్డుని 4వరుసలుగా విస్తరించడంతో పర్యాటకానికి ఊతం ఏర్పడుతుందని ఎంపీ బాలశౌరి వివరించారు. మచిలీపట్నం పోర్టు పూర్తయితే దానికి అనుసంధానంగా 350 కోట్ల రూపాయలతోప్రతిపాదించిన 18.5 కిలోమీటర్ల 6వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి చాలా అవసరమని ఎంపీ బాలశౌరి వివరించారు. 7 అండర్‌పాస్‌లు, 4ఫ్లైవంతెనల నిర్మాణం దీనిలో భాగంగా చేపట్టనున్నారు. వీటిలో ఫ్లైఓవర్ బీచ్ రోడ్డులో నిర్మించనున్నారు.

# అన్నదాతా సుఖీభవ పథకానికి నిధులు జమ

>> 831.51కోట్ల రూపాయలను రైతులకు సాయంగా అందించనుంది. అంటే ఆగస్టు 2వ తేదీన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతు అకౌంట్‌లో రూ.7,000 జమ చేస్తాయి. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం అందించే సాయంతో కలిపి ఏడాదికి రూ.20,000 అందిస్తామని కూటమి ఎన్నికల వేళ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. పీఎం కిసాన్ పథకంలో ఏడాదికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతా సుఖీభవ కింద మరో రూ.14,000కలిపి అందజేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం మొదటి రెండు విడతల్లో రూ.5,000 చొప్పున, మూడో విడతలో రూ.4,000 ఇవ్వనుంది. అన్నదాతా సుఖీభవ్శకు సంబంధించి 59,750 వినతులు నమోదు కాగా 58,464 అప్లికేషన్ లను పరిష్కరించారు. ఈ పథకంపై సందేహాల నివృత్తికి ప్రభుత్వం 155251 టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులో తీసుకొచ్చింది.

# ప్రకాశం బ్యారేజ్‌కి వరద ఉధృతి

>> జలాశయం గరిష్ట నీటి నిల్వ 312 టిఎంసిలు కాగా గురువారం రాత్రి 8 గంటలకు 297.72 టిఎంసిలుగా నమోదైంది. సాగర్ నుంచి పులిచింతలకు 2,09,404 క్యూసెక్కుల నీరు వస్తోంది. అదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో ప్రకాశం బ్యారేజీకి వరద తీవ్రత కొనసాగుతోంది. ప్రకాశం బ్యారేజీకి 2,65,909 క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు విడుదల చేస్తున్నారు.కృష్ణానదిలో వరద స్థిరంగా కొనసాగుతోందని, ముప్పేమీ లేదని, అయినా జిల్లా అధికార యంత్రాంగాన్ని, నదీ పరివాహకంలోని లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని కలెక్టర్‌లక్ష్మీశ స్పష్టం చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు చేరుతోందని, రానున్న రెండు రోజుల్లో ప్రకాశంబ్యారేజీకి మూడు లక్షల క్యూసెక్కుల నీరువచ్చే అవకాశం మాత్రమే ఉందని వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను నమ్మొద్దని హితవు పలికారు.

## రిమాండ్ పొడిగింపు

>> ఎక్కడెక్కడ కలిశారో అక్షాంశాలు, రేఖాంశాలతో సహ తేల్చింది. ఈ వివరాల్ని ప్రాథమిక అభియోగపత్రంలో పొందు పరిచింది. మద్యం డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి రాజ్ కెసిరెడ్డి, ఆయన అనుచరులు ప్రతినెలా 50 నుంచి 60కోట్ల రూపాయలు వసూలు చేసి ఎంపీ మిథున్ రెడ్డి,విజయసాయిరెడ్డి, గోవిందప్ప బాలాజీలకు అందజేసే వారని, వారు ఈ డబ్బులను అప్పటి సీఎం జగన్ కు చేర్చేవారని సిట్ అభియోగపత్రంలో వెల్లడించింది. అందులో భాగంగానే మిథున్‌రెడ్డి, గోవిందప్పబాలాజీ, విజయ సాయిరెడ్డిలు రాజ్‌కెసిరెడ్డితోనూ, ఆయన నిర్వహించే ముడుపులవసూళ్ల నెట్‌వర్క్ సభ్యులతోనూ భేటీ అవుతుండేవారని సిట్ ప్రాథమిక చార్జీషీట్‌లో స్పష్టం చేసినట్లు సమాచారం.

# 'అన్నవరా'నికి గ్రహణం?

>> పౌష్టి కాహారం, మౌలిక సదుపాయాలు అరకొరగా ఉన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో గల కిర్లంపూడి సత్రంలో ఈ నెల 25తేదీ నుండి మైసూరు దత్తపీఠం ఆధ్వర్యంలో నవకోటి దత్త యాగం నిర్వహిస్తున్నారు. ఈ యాగంలో వేద విద్యార్థులు పాల్గొంటున్నారు. ఆహారం అక్కడే తీసుకొని తిరిగి పాఠశాలలోనే బస చేస్తున్నారు. బుధవారం వారు తీసుకున్న ఆహరంలో మిరియాల చారు వికటించడంతో 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురవ్వడంతో తుని ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు. గత ఏడాది జులై నెలలో వేద పాఠశాల చుట్టూ గడ్డి మొలవకుండా గడ్డి మందు పిచికారీ చేసినప్పుడు ఆ వాసనకు కొందరు వేద విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన అప్పట్లో సంచలనమైంది.

**కోలుకుంటున్న వేద విద్యార్థులు: దేవాదాయ కమిషనర్, ఛైర్మన్, ఈఓ పరామర్శ:** తుని ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుచున్న వేధ విద్యార్థుల ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు డిఎం అండ్ హెచ్వో జె. నరసింహ నాయక్ తెలియజేసారు. రాష్ట్ర దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్ శుక్రవారం తుని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న వేధ విద్యార్థులను పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసారు. మెరుగైన వైద్య సేవలు అందజేయాలని డాక్టర్లకు సూచించారు.అక్కడే ఉన్న విద్యార్థుల తల్లిదండ్రు లను ఓదార్చి ధైర్యం చెప్పారు. విద్యార్థులకు అందజేసే ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈఓకు సూచించారు. అనంతరం సత్యగిరి పైగల వేద పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందుచున్న సదుపాయాలు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఈఓ వీర్ల సుబ్బారావు,ఆర్జేసి త్రినాధరావు తదితర అధికారులు ఉన్నారు.

**ఛైర్మన్ పరామర్శ:** దేవస్థానం ఛైర్మన్ రాజా ఐవి రోహిత్ శుక్రవారం తుని ఏరియా ఆసుపత్రి లో ఉన్న వేద విద్యార్థులను పరామర్శించి విద్యార్థుల తల్లిదండ్రులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు.అన్నవరం దేవస్థానంలో అధికారుల పర్యవేక్షణ కొరవడటం తోనే రోజుకో సమస్య బయటపడి గ్రహణం పట్టినట్లు తయారవుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధానంగా ఈవో పాలన పర్యవేక్షణ కొరవడటం వల్లనే ఈవిధంగా తయారయ్యిందని గతంలో ఎన్నడూ ఆలయంలో అప్రతిష్టకు గురైన సంఘటనలు పెద్దగా కనిపించడంలేదని కానీ ప్రస్తుతం గత రెండు నెలలుగా రోజు కో సమస్య అన్నట్లుగా బయటపడుతున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానంలో జరిగిన సంఘటనలపై స్దానిక ప్రజాప్రతినిధి,జిల్లా ఇన్చార్జి మంత్రి, జిల్లా మంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా అధికారులు స్పందించక పోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

# కుట్రలు తిప్పికొట్టాలి

### ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలతో టెలీ కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు మంచి చేసేలా పాలన అందించాల్సిన బాధ్యత మాది.. దాన్ని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ యంత్రాంగానిదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంత్రులు, టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్లమెంట్ అధ్యక్షులు, జోనల్ కోఆర్డినేటర్లు, రైతుసంఘం నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్సులో రేపు ప్రారంభించనున్న అన్నదాత సుఖీభవ పథకంతో పాటు సుపరిపాలనలో తొలిఅడుగు వంటి అంశాలపై పార్టీ యంత్రాంగానికి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. సింగపూర్ పర్యటన విశేషాలను వివరించారు. వైసీపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..''చెప్పిన విధంగా హామీలు అమలు చేస్తున్నాం. శనివారం నుంచి అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ పథకం అమలు చేస్తునామన్నారు.

## బనకచర్లను అడ్డుకొని తీరుతాం

### కేంద్రం సపోర్టు ఉన్నదనే లోకేష్ మాటలు: హరీష్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు1:** కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టును కట్టి తీరుతామని చెబుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును కట్టి తీరుతామని లోకేశ్ మాట్లాడుతుంటే తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. మా తెలంగాణ హక్కుల సంగతి ఏమిటి అని ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి, కాంగ్రెస్ నాయకులు ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏదో లోపాయికారి ఒప్పందం చేసుకున్నందువల్ల వారు మాట్లాడటం లేదని ఆయన ఆరోపించారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకోవట్లేదని పేర్కొన్నారు. బనకచర్ల–గోదావరి ప్రాజెక్టును అడ్డుకుని తీరుతామన్నారు. గోదావరి –బనకచర్ల అజెండాలో ఉంటే తాము ఉమ్మడి రాష్ట్రాల సమావేశానికి రాబోమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేంద్రానికి లేఖ రాస్తే, ముఖ్యమంత్రి, అధికారులు మాత్రం ఇటీవల హాజరయ్యారని గుర్తుచేశారు. రాత్రికి రాత్రి ఢిల్లీకి వెళ్లి... మొదటి అంశమే బనకచర్ల ఉన్నప్పటికీ సమావేశంలో పాల్గొని, కమిటీ వేయడానికి అంగీకరించారని ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ధైర్యం చూసుకొని లోకేశ్ బనకచర్ల కట్టి తీరుతామని చెబుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బనకచర్లపై ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ మౌనం కారణంగానే చంద్రబాబు బనకచర్లపై బుల్డోజింగ్ విధానంతో వెళుతున్నారని విమర్శించారు. మేం బనకచర్ల కట్టి తీరుతామని లోకేశ్ చెబుతుంటే, అసలు బనకచర్ల కడితే కదా అడ్డుకునేది అని రేవంత్ రెడ్డి చెబుతుండటం విడ్డూరంగా ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకునే పనిలో ఉన్నట్లుగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. బనకచర్లపై లోకేశ్ బరితెగించి మాట్లాడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి గురు దక్షిణ చెల్లించే పనిలో ఉండగా, ఢిల్లీలో పీఠాన్ని కాపాడుకోవడం కోసం బీజేపీ మౌనంగా ఉంటోందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఏపీ అడ్డుకోలేదని లోకేశ్ అంటున్నారు. కానీ ప్రాజెక్టును అడ్డుకునేందుకు చంద్రబాబు 7సార్లు లేఖలు రాశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చిల్లు పెడతామంటే చూస్తూ ఊరుకోమన్నారు.

## 70 దేశాలకు సుంకాలు పెంచిన ట్రంప్

### పాకిస్థాన్‌కు తగ్గింపు!

**వాషింగ్టన్, ఆగస్టు 1:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. దాదాపు 70 దేశాలపై ఉన్న సుంకాలను పెంచారు. 10 శాతం నుంచి 41 శాతం వరకు పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేశారు. ఇందులో సిరియాపై అత్యధికంగా 41 శాం టారిఫ్‌ను విధించారు. కెనడా నుంచి వచ్చే దిగుమతులపై సుంకాన్ని 25 శాతం నుంచి 35 శాతానికి పెంచారు. బ్రెజిల్‌పై ఇప్పటికే ఉన్న 10 శాతం సుంకాలకు అదనంగా 40 శాతం జత చేశారు. ఇక, భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించారు. అయితే, పాకిస్థాన్ దిగుమతులపై 29 శాతంగా ఉన్న టారిఫ్‌లను 19 శాతానికి తగ్గించడం గమనార్హం. ఇక జాబితాలో లేని దేశాల నుంచి దిగుమతయ్యే వస్తువులపై 10 శాతంసుంకం ఉంటుందని ట్రంప్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.పరస్పర సుంకాల నేపథ్యంలో వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఆగస్టు 1 వరకు ట్రంప్ గడువు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన సుంకాలను సవరించారు. ఈ సవరించిన టారిఫ్‌లు ఏడు రోజుల్లో అమల్లోకి రానున్నాయి.

సాహిత్యం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
epaper.vaartha.com WWW.VAARTHA.COM : fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-8-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 182 పేజీలు: 8+4 వెల: 6.50

పోలీసు కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల
సప్తగిరుల్లో పచ్చదనం పెంపుపై దృష్టి 5లో


ఉత్తమ నటులు: షారుఖ్ ఖాన్ (జవాన్)


ఉత్తమ నటుడు: విక్రాంత్ మస్సే (12 ఫెయిల్)


ఉత్తమ నటి : రాణి ముఖర్జీ (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే)


ఉత్తమ దర్శకుడు: సుదీప్తో సేన్ (ది కేరళ స్టోరీ)

## ఉత్తమ తెలుగు చిత్రంగా
# భగవంత్ కేసరి

71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు

### టాలీవుడ్‌కు 7 జాతీయ అవార్డులు

**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** కేంద్ర ప్రభుత్వం 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను ప్రకటించింది. జాతీయ ఉత్తమ చిత్రంగా 12త్‌ఫెయిల్‌ను ఎంపికచేసింది. జాతీయ ఉత్తమనటుడి అవార్డుకుగాను ఇద్దరికి ప్రకటించింది. షారూక్‌ఖాన్‌కు జవాన్ చిత్రానికిగాను లభించింది. అలాగే 12త్ ఫెయిల్ చిత్రంలో హీరో విక్రాంత మస్సేకు


ఉత్తమ తెలుగు చిత్రం: భగవంత్ కేసరి


ఉత్తమ యాక్షన్ స్టంట్ కొరియోగ్రఫీ: హనుమాన్


ఉత్తమ బాలనటి: సుకృతి వేణి (గాంధీతాత చెట్టు)

ఉత్తమ నటుడి అవార్డులు వరించాయి. ఉత్తమనటిగా హిందీచిత్రం మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వేలో నటించిన రాణిముఖర్జి ఎంపికయ్యారు. ఉత్తమ తెలుగుచిత్రంగా బాలకృష్ణ నటించిన భగవంత్‌కేసరికి అవార్డు వరించింది. ఉత్తమ యాక్షన్ స్టంట్ కొరియో >>2


మారిన శ్రీవాణి టికెట్ల జారీ

## ఇక ఎప్పటికప్పుడే గోవిందుని దర్శనం

**తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఆలయం లోపల మరింత దగ్గరగా (కులశేఖరపడి-మొదటిద్వారం వద్దనుండి)దర్శనం చేసుకునే సదుపాయం శ్రీవాణి బ్రేక్‌దర్శనాల టిక్కెట్ భక్తులకు కల్పిస్తోంది. 10,500 రూపా యలు చెల్లించి అందుకున్న ఈ టిక్కెట్లతో ఏరోజుకారోజే భక్తులకు >>2



## సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక

### షెడ్యూలు విడుదల చేసిన ఇసి

**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 9నఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్, కౌంటింగ్ నిర్వ హించనున్నట్లు పేర్కొంది. ఈమేరకు వచ్చే నెల 9న ఉదయం 10నుంచి సాయం త్రం 5 వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపింది. ఇందుకోసం ఆగస్టు 7న ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు >>2

# 2029కి స్టీల్‌ప్లాంట్ పూర్తి

### సీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం
### 15 నుండి మహిళలకు ఉచిత బస్సు
### కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లు
### జమ్మలమడుగు ప్రజావేదిక సభలో సిఎం చంద్రబాబు


శుక్రవారం గూడెంచెరువుగ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్న సిఎం చంద్రబాబు

**కడప, ఆగస్టు1, ప్రభాతవార్త బ్యూరో:** వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. శుక్రవారం జమ్మలమడుగు మండలం గూడెంచెరువులో పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం గతంలో ఇతర ప్రాంతాలకు తరలివెళ్లారని, సీమను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఇతర ప్రాంతాలవారు ఇక్కడకికి వచ్చేవిధంగా చేస్తామని హామీ ఇచ్చారు. గత మహానాడులో ప్రకటించిన విధంగా స్టీల్‌ప్లాంట్ నిర్మాణం పనులు జిందాల్ సంస్థ ఆధ్వర్యంలో మొదలుపెట్టామని, 2029 నాటికి పనులు పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. మొదటి విడతలో రూ.450 కోట్లు, రెండవ విడతలో 11850 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. దీని ద్వారా కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలు దక్కుతా యన్నారు. సీమలో ప్రస్తుతం వర్షాలు తక్కువగా ఉన్నప్పటికి జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయని తెలిపారు. గండికోట ప్రపంచంలోనే సుందరమైన ప్రాంతమని, రూ.80కోట్లతో పనులు ప్రారంభించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని, ఒంటిమిట్ట, పెద్దదర్గా, గండికోట కారిడార్ ఏర్పాటు చేసి పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతామని సిఎం స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఆలోచన విధానంతోనే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం కలిగిందన్నారు. హెచ్‌ఎంఎస్‌ఎస్, జిఎన్‌ఎస్‌ఎస్, ఎస్‌ఆర్‌బిసి, తెలుగుగంగ ప్రాజెక్టులను తెలుగుదేశం పార్టీ హయాంలోనే చేపట్టామని తెలిపారు. సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలను బలోపేతం చేస్తున్నామన్నారు. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, డ్రోన్ సిటీ, ఏరో స్పేష్, గ్రీన్‌ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పనున్నట్లు తెలిపారు. రూ.3800 కోట్లతో 3900 క్యూసెక్కుల నీటిని హంద్రీనావా కాలువలకు అందిస్తామని చెప్పారు. 2014-19 మధ్య కాలంలో నీటి పారుదల రంగానికి రూ.12200 ఖర్చు చేశామన్నారు. శ్రీశైలం దగ్గర నుండి సముద్రంలోకి వెళ్లే నీటిని వినియోగించుకుంటే ఏపి,తెలంగాణకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గోదావరినది ద్వారాఏడాదికి 2000 టిఎంసిల నీరు సముద్రంలోకి వృధాగా పోతుందని, వీటిని వినియోగంలోకి తీసుకొస్తే ఉభయరాష్ట్రాలకు ఉపయోగంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అంతేగాక రాయల >>2

## 3 కీలక జాతీయ రహదారులు అనుసంధానం
# రూ.600కోట్లు కేటాయింపునకు కేంద్రం అంగీకారం

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కీలకమైన మూడు హైవేలను కలుపుతూ మరో గ్రీన్‌ఫీల్డ్ రహదారి రూ.600కోట్లతో అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అంగీకారం తెలిపారు.దీంతో దశాబ్దాలుగా కృష్ణాజిల్లాలో అత్యంత కీలక రహదారులకు మోక్షం లభించనున్నది.,కంకిపాడు నుంచి గుడివాడ మధ్యలో 27 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే పనులు పట్టాలెక్కబోతున్నాయి. ప్రధానమంత్రి గతిశక్తి పథకం కింద 600కోట్ల రూపాయలతో నిధులను ఈ రహదారి కోసం మంజూరు చేసేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అంగీకారం తెలిపారు. విజయవాడ నుంచి గుడివాడకు చేరుకునేందుకు అత్యంత కీలకమైన ఈ రోడ్డు ప్రాధాన్యం >>2

# ప్రజాప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు

### మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెనకేసుకొస్తున్న జగన్: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ల రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకాక, ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి, ఆనాటి ప్రతిపక్ష పార్టీ నేతలను, సామాన్య ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసి, 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఘోరంగా ఓటమి చెందటం వలన ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డికి మతి భ్రమించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు.ఆ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒకప్రకటన విడుదల చేసారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రాష్ట్ర ప్రజలకు అందిస్తూ ఉంటుంటే అది చూసి ఓర్వలేక, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్టానికి పెట్టుబడులు వస్తుంటే జీర్ణించుకోలేక ప్రజా ప్రభుత్వంపై జగన్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని మంత్రి అచ్చెన్న మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆస్తులను లూటీ చేసి, వేల కోట్లు దోచుకున్న జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు తన అసలైన రూపాన్ని మరోసారి బయటపెట్టారని అన్నారు. రాష్ట్ర మంత్రుల ఇళ్లపై దాడులు చేయండి అనే పిలుపు ఇచ్చిన జగన్ హత్యా రాజకీయాలకే ప్రాతినిధ్యం వహిస్తున్నాడని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో జరిగిన విపరీతమైన అవినీతిని ప్రజలు మర్చిపోలేరని, ప్రభుత్వ శాఖలన్నింటినీ తన దొంగ రాజకీయాలకు వాడుకున్న జగన్ రెడ్డి ఇప్పుడు ప్రతీకారం తీర్చుకునే దిశగా రాజకీయ అరాచకాన్ని ప్రోత్సహిస్తున్నాడని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాలను వెనక్కి తొక్కి, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, ఉద్యోగాలు, అభివృద్ధిని మట్టికరిపించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పటికీ గుర్తుండిపోయే దాడుల రాజకీయాలను జగన్ రెడ్డి ప్రోత్సహించాడని,అందుకే ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసారని అన్నారు. గతంలో విశాఖ స్టీల్ ఫ్యాక్టరీను కాపాడిన కార్యకర్తలపై దాడులు చేయించి, హిందూపురం, మంగళగిరి, భీమవరం తదితర చోట్ల ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై దాడులు చేయించిన గుండా జగన్ రెడ్డి అని మండిపడ్డారు. మీడియా, సోషల్ మీడియా వేదికల్లో ప్రజల స్వేచ్ఛను అణచివేతకు గురిచేసిన సంగతి ప్రతిఒక్కరికి గుర్తు ఉన్నాయని, ఇప్పుడూ అదే ముద్రతో తిరిగి దాడుల రాజకీయాన్ని తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు అని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. 2024లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు జగన్ రెడ్డికి, ఆయన పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పారు. కూటమిని గెలిపించి, అభివృద్ధికి, సంక్షేమానికి ఓటు వేశారు. అయినా తన పరాజయాన్ని జీర్ణించుకోలేని జగన్, ఇప్పుడు అశాంతిని రెచ్చగొట్టే కుట్రలు చేస్తుండటం దురదృష్టకరం. జగన్మోహన్ రెడ్డి తన వ్యవహార శైలిని మార్చుకోకపోతే ప్రజలు ఓట్లు కాదు కదా కనీసం రోడ్లమీద కూడా తిరగనివ్వరని పరిస్థితి తలెత్తుతుందన్నారు. అవినీతి పరులను, దొంగలను, బెట్టింగ్ ఆడే వారిని, సంస్కారం లేని వ్యక్తులను వెనకేసుకొచ్చే జగన్మోహన్ రెడ్డికి ముఖ్యంత్రి చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హతలేదన్నారు. ఒక మహిళ శాసనసభ్యురాలని అసభ్యకరంగా మాట్లాడి, వ్యక్తిగతంగా దూషించిన ప్రసన్నకుమార్ రెడ్డిని, అవినీతి చేసి జైలు లో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి రావడం విడ్డూరంగా ఉందన్నారు. తన కారు కింద పడి మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించలేని జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయిన గంజాయిముఠా నాయకులను, రౌడీషీటర్లను, మద మెక్కిస్త్రీలను అగౌరవంగా మాట్లాడుతున్న సంస్కారంలేని నాయకులను పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. టీ దుకాణాలు మొదలు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు కలెక్షన్లు వసూలు చేశారని ఇవ్వని కంపెనీలను బెదిరించి రాష్ట్రం వదిలి వెళ్ళే విధంగా చేశారని వారి అవినీతిలో జగన్మోహన్ రెడ్డికి కూడా వాటా వెళ్లిందని ఆరోపించారు.



# అన్నదాతా సుఖీభవ పథకానికి నిధులు జమ

### 46.85లక్షల మంది రైతులకు లబ్ధి

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** పీఎం కిసాన్‌అన్నదాతా సుఖీభవ్త పథకాన్ని ఆగస్టు 2వ తేదీన అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది. ప్రకాశంజిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో సీఎం చంద్రబాబు నాయుడు ఈస్కీమ్‌ని ప్రారంభిస్తారు. రాష్ట్రంలోని 46లక్షల 85వేల 838 మంది రైతులు ఈ స్కీమ్‌ద్వారా లబ్ధి పొందనున్నారు. మొదటి విడతలో రాష్ట్రవాటాగా ఒక్కో రైతుకు రూ. 5,000చొప్పున మొత్తం 2,342.92కోట్ల రూపాయలు రైతులఖాతాల్లో ప్రభుత్వం నేరుగా జమచేయనుంది. అర్హులైన రైతులందరికీ అన్నదాతా సుఖీభవ అందాలని సీఎం చంద్రబాబు సూచించారు. దీంతో ఆగస్టు 2వ తేదీన గ్రామ సచివాలయం నుంచి పంచాయతీలు,మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలస్థాయిలో కార్యక్రమం పండుగ వాతావరణం ఉండనుంది. అన్నదాతా సుఖీభవ అందుకునే రైతుల సెల్‌ఫోన్లకు ఒకరోజు ముందే మనమిత్రద్వారా సందేశాలు వస్తాయి. ఇప్పటికే రైతుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుంది. వెబ్‌ల్యాండ్‌లో రైతు ఆధార్ నంబర్ తప్పుగా ఉంటే రెవెన్యూ అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలి. జాబితాలో రైతుపేరు లేకపోయినట్లయితే వ్యవసాయ కేంద్రాల్లో సహాయకులను సంప్రదించాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని 46లక్షల 85వేల 838 మంది రైతులు పీఎం కిసాన్‌అన్నదాతా సుఖీభవ పథకాన్ని ద్వారా లబ్ధిపొందనున్నారు. ఒక్కో రైతు అకౌంట్‌లో రూ.7,000జమ,దీనికితోడుగా కేంద్ర ప్రభుత్వం పీఎంకిసాన్ పథకంకింద మొదటి విడతగా రూ.2,000 చొప్పున >>2


శుక్రవారం నూతన ఎక్సైజ్ పాలసీపై అధికారులతో చర్చిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

# కొత్త ఎక్సైజ్ విధానంపై చర్చలు

### 31తో ముగుస్తున్న ప్రస్తుత పాలసీ గడువు

**విజయవాడ, ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుత బార్‌పాలసీ గడువు ఈ నెల 31తో ముగియనున్న నేపథ్యంలో, నూతన ఎక్సైజ్ విధానంపై మంత్రుల బృందం శుక్రవారం ఒక కీలక సమావేశం నిర్వహించింది. మంగళగిరి ఎక్సైజ్ కమీషనర్ కార్యాలయం నుంచి హైబ్రిడ్ మోడ్‌లో జరిగిన ఈ సమావేశంలో రాబోయే కొత్తబార్ పాలసీ రూపకల్పన పై లోతైన చర్చ జరిగింది. సమావేశానికి ఎక్సైజ్, ఖనిజ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, సెర్ప్ మరియు ఎన్ఆర్ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఆరోగ్య, >>2

# 'అన్నవరా'నికి గ్రహణం?

### వేద విద్యార్థులకు అస్వస్థత రెండోసారి
### కొరవడిన అధికారుల పర్యవేక్షణ
### దేవస్థానం సమస్యలపై స్పందించని 'పెద్దలు'



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఆగస్టు 1 ప్రభాతవార్త:** అన్నవరం శ్రీరమా సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే దేవస్థానానికి గ్రహణం పట్టిందా అన్నట్లు ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శానిటరీ కాంట్రాక్టర్ నకిలీ చలాన్లతో మోసగించి దేవస్థానానికి అపకీర్తి తేవడం,టోల్ గేటు కాంట్రాక్టర్ నుండి జిఎస్టీతో పాటు లక్షలాది రూపాయలు లీజు సొమ్మువసూలు చేయకుండా తాత్సరం చేయడం, ఈఓకు, సిబ్బందికి నడుమ సమన్వయం కొరవడటం,కొందరు సిబ్బంది నిబంధనలకు తిలోదకాలిచ్చి ఇష్టారాజ్యంగా వ్యవహరించడం చూస్తుంటే ఈపరిణామాలు దేనికి దారితీస్తాయోనని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానంలో స్మార్త ఆగమపాఠశాల విద్యార్థులపై అధికారులకు శ్రద్ధకొరవడిందని విమర్శలు వస్తున్నాయి. వారు తీసుకునే >>2



# ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి

**విజయవాడ ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రకాశంబ్యారేజీకి వరద ఉధృతి కొనసాగుతోంది. ప్రకాశం బ్యారేజీకి 2,65,909 క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ అన్నిగేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి వరద నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి నుంచి బాపట్ల జిల్లా రేపల్లే వరకు కృష్ణా తీరప్రాంత గ్రామాల్లోని పొలాల్లోకి నీరు ప్రవేశించింది. సాయంత్రానికి వరద ప్రవాహం కొంతమేరకు తగ్గుముఖం పట్టడం వల్ల అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. సాగర్ 26క్రస్టు గేట్లను ఎత్తి 2,43,829క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ >>2

## లిక్కర్‌స్కాం నిందితుల రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ హయాంలో లిక్కర్ స్కాం కేసులో నిందితులకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. ఈ నెల 13వ తేదీ వరకు రిమాండ్ విధిస్తున్నట్లు తెలిపింది. ఈ కేసులో ఇప్పటి వరకు 12 మంది నిందితులను అరెస్టు చేశారు. అంతకుముందు నిందితుల రిమాండ్ నేటితో ముగియడంతో విజయవాడ జిల్లా జైలు నుంచి తొమ్మిది మందిని కోర్టులో హాజరుపరిచేందుకు సిట్ అధికారులు జిల్లా జైలు నుంచి కోర్టుకు తీసుకు వెళ్లారు. ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, రాజ్ కెసిరెడ్డి, పైలా దిలీప్, వెంకటేష్ నాయుడు, బూనేటి చాణక్య, బాలాజీ గోవిందప్ప, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి నిందితులుగా ఉన్నారు. విజయవాడ జిల్లా జైలు నుంచి తొమ్మిది మంది నిందితులు, గుంటూరు జిల్లా జైలు నుంచి ఇద్దరు, రాజమండ్రి జైలు నుంచి మిథున్ రెడ్డిని కోర్టులో హాజరుపరిచేందుకు అధికారులు తీసుకువెళ్లారు. కోర్టు వీరి రిమాండ్‌ను పొడిగించింది.ఈ కేసు లోని నిందితులు, ముడుపులు వసూలు చేసే ముఠా సభ్యులతో ఎప్పటికప్పుడు భేటీ అయ్యేవారని సిట్ నిగ్గు తేల్చింది. జగన్ సన్నిహితుల్లో మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, గోవిందప్ప బాలాజీ, సీఎంవో మాజీ కార్యదర్శి కె. ధనుంజయరెడ్డి, ఓఎస్డీ పి. కృష్ణమోహన్‌రెడ్డిలు ఉన్నారు. వీరంతా తరచూ సమావేశమయ్యేవారని టెక్నికల్,సైంటిఫిక్ ఆధారాలతో సిట్ నిర్ధారించింది. ఏయేతేదీల్లో, ఎవరెవరు >>2

వార్త

ఒక్కొక్కప్పుడు మన సందేహాలే మనలను మోసం చేస్తాయి. సందేహం కలిగినప్పుడు భయం వల్ల మన ప్రయత్నాన్ని విరమిస్తాం. మనం సాధించగలిగే దాన్ని సైతం పోగొట్టుకుంటాం.

-ఫిలిప్స్

# పెరుగుతున్న వైట్‌కాలర్ నేరాలు

కుల,మత వర్గ, లింగ బేధాలు లేకుండా అందరికీ సమానంగా వర్తించే విధంగా మనపెద్దలు రాజ్యాంగాన్ని, శాసనాలను రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సి న కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేక దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాదిరూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. ప్రధానంగా వైట్‌కాలర్ నేరాలు అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టరికార్డులు తయారు చేసి తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందుపెట్టి నేరాన్ని రుజువు చేయడంలో విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా, సకాలంలో ముందుకు నడవకపోతే, మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలు ఎంతోకాలంగా వినిపిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో అధికారులు సకలఅవస్థలు పడి కోర్టుల ముందు రుజువుకు సర్వంసిద్ధం చేసినప్పుడు కొందరు రాజకీయ నాయకులు మోకాలొడ్డుతున్నారనే విమర్శలు కూడా వినిపిస్తు న్నాయి. ఇలాంటి చర్యలతో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహ పెరుగుతున్నది. దీంతోపాటు ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవ రించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. తాజాగా కేంద్ర ప్రభుత్వం కొన్ని సంస్కరణలను, సవరణలుచేసి అమలు చేస్తున్నది. ఇంకా ఎన్నో మార్పులు, చేర్పులు చేయాల్సి న అవసరం ఉంది. ఆ విషయాన్ని అలా ఉంచితే ఉన్న నిబంధనలను, చట్టాలను ఏ మేరకు నిస్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద తేడా లేకుండా ఎంతమేరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండాలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రధానంగా దేశంలో బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి కోట్లాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవిత కాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే గత దశాబ్దకాలంలో దాదాపు ముప్పైఐదువేల కోట్ల రూపాయ లకుపైగా ఫైనాన్స్‌కంపెనీలు ప్రజలను మోసం చేసి దోచుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇందులో కొన్ని మాత్రమే పోలీసుల దృష్టికి వస్తున్నాయి. రికవరీల మాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇరవైఐదు లక్షలు మొదలు ఐదువందల కోట్లవరకు మోసం చేసిన ఫైనాన్స్‌కంపెనీల యజమానులపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. దేశంలో నిత్యం ఏదోఒకచోట ఈ దగా జరుగుతూనే ఉన్నది. ఇక ఇళ్ల స్థలాలు, అపార్ట్‌మెంట్ల అమ్మకాలలో ఘరానా మోసం చేసిన పెద్దలెందరో నిర్భయంగా తిరు గుతున్నారు. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోటీశ్వర్లుఅవుతున్నారు. ఈ విష యంలో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలాఉన్నా నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మా వద్దకు వచ్చేవాడివా? అంటూ సవాలక్ష ప్రశ్నలు సంధించి బాధితులు మళ్లీ పోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. అంతే కాదు మరికొన్ని సందర్భాల్లో ఇది సివిల్ తగాదా అని జోక్యం చేసుకోవడానికి వీలు లేదని కోర్టుకు వెళ్లి కేసులు పెట్టి పరిష్కరించుకోమని సలహా ఇస్తున్నారు. ఒకవేళ ఏదైనా కారణాలతో కేసు నమోదు చేయాల్సి వస్తే సాక్ష్యా ధారాలున్నాయా? లేవా? రికార్డు పరిశీలించి దర్యాప్తులో సంతృప్తి చెందితేనే నమోదు చేసి చర్యలు చేపడుతున్నా రు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పనిచేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపిల బందో బస్తులో ఎక్కువ సమయం గడపాల్సి వస్తున్నది. ఆయా ప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా, అరాచకశక్తులు విజృంభించడంతోపాటు శాంతిభద్రతలు క్షీణించినా పర్వా లేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పు తప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలు విస్మరించి నేతల సేవ వైపు మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంత వరకు ఇలాంటి ఫిర్యా దులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఇక నిరుద్యోగులను మోసం చేసే దళారులు ఎక్కువైపోయారు. ఉద్యోగాలు ఇప్పిస్తామనో, విదేశాలకు పంపిస్తామనో లక్షలాది రూపాయలు వసూలు చేసుకుంటూ పరారవుతున్న దగాకోరులు ఎక్కువవుతున్నారు. ఇలా ఒకటనికాదు. ఎక్కడ వీలైతే అక్కడ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా మోసపోయేది అధికశాతం మధ్యతరగతి ప్రజలే. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాల కులు ఈనేరాలను అదుపు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి.

# తిలాపాపం తలా పిడికెడు

**కల్తీ కల్లు విషయం ప్రత్యేకంగా నిఘా వేసి, దర్యాప్తు చేయాల్సి న పనిలేదు. ఆ ప్రాంతంలో చెట్లు ఎన్ని ఉన్నాయి? ఎంత కల్లు వస్తుంది? ఎంత అమ్ముతున్నారు? అని పరిశీలిస్తే తెలుస్తుంది. అయినా పాలకులు కళ్లు మూసుకుంటున్నారు. ఫలితంగా ఎందరో నిరుపేదలను ఈ కల్తీ కబళిస్తున్నది. ఇదే సమయంలో కల్తీకల్లుతోపాటు స్వచ్ఛమైన కల్లును కూడా నిషేధించడం ఏమాత్రం సమంజసం కాదు. కల్లుగీత పరిశ్రమపై తెలుగు రాష్ట్రాల్లోనే లక్షలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వారికి ప్రత్యామ్నాయం చూపించాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఒక్క కల్లు కల్తీయేకాదు మద్యం, పాలతోసహా ఉప్పు, పప్పు నూనె లాంటి నిత్యావసర సరుకుల్లో కల్తీని మట్టుపెట్టేందుకు పాలకులు త్రికరణ శుద్ధిగా ప్రయత్నం చేయాలి. అన్నింటి కంటె ముఖ్యంగా కల్తీవల్ల జరుగుతున్న అనర్థాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాలి. ఈ బాధ్యతంతా ప్రభుత్వంపైనే పెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాలు అంతా నడుం బిగించాలి.**


దామెర్ల సాయిబాబ

మాదకద్రవ్యాలు... నవజాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాలను పారద్రోలే విషయంలో ఆరాటమే కానీ, త్రికరణ శుద్ధిగా పోరాటం చేయడం లేదనే చెప్పాలి. ఈ రెండు వ్యసనాలతో మాదకద్రవ్యాలు తోడు కావడంతో దేశంలో కోట్లాది కుటుంబాలు చితికిపోతున్నాయని, లక్షలాది మంది మంచానికే పరిమితమై కృంగికృశించి మరణిస్తున్నారనే విషయం పాలకులకు తెలియంది కాదు. ఇప్పుడు కల్తీకల్లు ఈ వ్యసనాలకు తోడైంది. ఈ కల్తీకల్లు కారణంగా కూడా అనేక మంది రోగాలబారిన పడి చిక్కి శల్యమై ఎందరో అసువులు బాస్తున్నారు. వాస్తవంగా చూస్తే స్వచ్ఛమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందనే విషయం వైద్య నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. కానీ ఆ స్వచ్ఛమైన కల్లు స్థానంలో కల్తీకల్లు చేరుకొంటున్నది. సాగు విస్తరణ, నగరీకరణతో తాటి ఈత చెట్లు కనుమరుగు కావడంతో ఉత్పత్తి అయ్యే కల్లు తగ్గిపోతుండడంతో కల్తీ కల్లు పెరిగిపోతున్నది. అటు మద్యంలోనూ, కల్లులోనూ కల్తీ జరుగుతున్న విషయం పాలకులకు తెలియందికాదు. నియంత్రించేందుకు చట్టాలు చేస్తున్నారు, ఉపన్యాసాలు ఇస్తున్నారు. కానీ త్రికరణశుద్ధిగా వీటిని నియంత్రించేందుకు మాత్రం ప్రయత్నం చేయడం లేదు. కొందరిని కొంతకాలం మోసం చేయవచ్చు. అందరిని కొంత కాలం మోసం చేయవచ్చు. అందరిని ఎల్లకాలం మోసం చేద్దామనుకుంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను దగా చేసి ఇబ్బందులపాలు చేసిన ఎందరో చక్రవర్తులు, రాజులు, ప్రజాస్వామ్యంలో నేతలు చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రజా అవసరాలను గుర్తించి, ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చి ఆదరాభిమానాలు పొంది, వారి హృదయాల్లో చోటు సంపాదించుకున్నవారు చిరస్థాయిగా మిగిలిపోతారు. మాదకద్రవ్యాల విషయంలో అటు కేంద్ర, రాష్ట్ర పాలకులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ఎంత మంది అధికారులను నియమిస్తున్నా నిందితులను పట్టుకొని జైళ్లలో పెడుతున్నా అది ఏమాత్రం ఆగడం లేదు. అంతకంతకు పెరుగుతున్నది. యేటా దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయల మత్తుపదార్థాలు పట్టుబడుతూనే ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఏమాత్రం తక్కువ లేదు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, గౌరవప్రదమైన ఉద్యోగాలు చేస్తున్న కొందరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఈ మత్తుకు అలవాటు పడడమే కాదు అందులో కొందరు వ్యాపారం కూడా చేస్తున్నారు. ఈ వారంలో కూడా కోట్లాది రూపాయల మత్తు పదార్థాలు పట్టుబడ్డాయి. ఇక మద్యం విషయంలో పాలకులు పైకి ఏమిచెప్పున్నా ఆదాయం కోసం ప్రోత్సహిస్తున్నారనేది కాదనలేని వాస్తవం. గతంలో దశలవారీగా తగ్గిస్తామని చెప్పుకున్న పెద్దలే అంచెలంచెలుగా పెంచుతున్నారు. ఒకనాడు కేవలం వందకోట్ల ఆదాయంతో ప్రారంభమైన మద్యం వ్యాపారం నేడు రెండు రాష్ట్రాల్లో కలిసి యాభై,అరవై వేల కోట్లకుపైగా చేరుకున్నది. తెలుగు రాష్ట్రాల్లో నాటుసారా, గుడంబా, అక్రమంగా తయారయ్యే చీప్ లిక్కరు అంతా కలిపి ఎనభైవేల కోట్లకుపైగా ఉంటుందని అనధికార అంచనా. ఇది లక్ష కోట్లకు చేరుకోవడానికి ఎంతో కాలం పట్టకపోవచ్చు. కొన్ని రాష్ట్రాలకు మద్యం ఆదాయమే మహాప్రసాదంగా పరిణమించింది. ఇక మద్యం సరే. సారాను నిషేధించారు. కానీ ఏమాత్రం అమలవుతున్నది? మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉండొచ్చు. కానీ సారా దొరకని గ్రామం లేదు. గుడంబ, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా రూపుదిద్దుకున్నది. ఈ అక్రమ సారాను నియంత్రించేందుకు పాలకులే చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టారు. ప్రజారోగ్యానికి అత్యంత హాని చేస్తున్నది

## ఒక్క మాట

ఈ చీప్ లిక్కరే. ముఖ్యంగా పేదల జీవితాలు ఈ చీప్ లిక్కర్‌తో చితికిపోతున్నాయి. లక్షలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ధూమపానాన్ని నియంత్రించే విషయంలో కూడా పాలకులు విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, గుండెజబ్బులు, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని ఎందరో వైద్యనిపుణుల అధ్యయనంలో వెల్లడయింది. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. భారత దేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే అధికంగా ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారుతున్నది. ఇటీవల కాలంలో పదమూడు, పద్నాలుగేళ్ల వయస్సులోనే ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. కేవలం ధూమపానం వల్లనే దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయి, ఇవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయి. అయితే మరొకపక్క బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం వివేకం అనిపించుకోదు. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. లక్షలాది మంది రైతులు మరెందరో కూలీలు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సి న బాధ్యత పాలకులపై ఉంది. ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలోలాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి ఒక పరిష్కారం లభిస్తుంది. ఇక కల్తీ కల్లు కూడా ప్రజారోగ్యాన్ని కాటు వేస్తున్నది. గత నెలలో తెలంగాణలో కల్తీకల్లుకు తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఇరవైమంది వరకు ఆస్పత్రుల్లో చేరి చికిత్స చేయించుకొని బయటపడ్డారు. అటు చీఫ్ లిక్కర్‌తో కానీ కల్తీ కల్లుకు బలైపోతున్నవారిలో అధికశాతం రెక్కాడితే డొక్కాడని నిరుపేదలే. నీళ్లలో తెల్లగా నురుగు వచ్చేలా రసాయినికాన్ని కలిపి కల్లులా కనపడేలా తయారు చేసి మత్తు కోసం డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటి మత్తుపదార్థాలను కలుపుతున్నారు. ఇది సహజ సిద్ధమైన చెట్లనుండి వచ్చే కల్లు కాదని తెలిసినా కల్లుకు అలవాటు పడినవారు సేవిస్తున్నారు. పరిస్థితి ఎలా వచ్చిందంటే ఇదే అసలుసిసలైన కల్లుగా భావించి సేవించేవారు ఎక్కువైపోతున్నారు. ఈ కల్తీ కల్లు తాగకపోతే జీవించలేని పరిస్థితుల్లో కొందరు కొట్టుమిట్లాడుతున్నారు. కరోనా సమయంలో ఈవిషయం బయట పడింది. కల్తీకల్లు దొరకక ఆసుత్రుల పాలైనవారెందరో ఉన్నారు. ఎలాంటి చికిత్స చేసినా ఫలితం లేకపోవడంతో డాక్టర్ల సలహాలతోనే కల్తీకల్లు తాగిస్తేనే మామూలు మనుషులయ్యారు. కల్తీకల్లు గూర్చి పాలకులకు తెలియంది ఏమి లేదు. చట్టాలెన్నో ఉన్నాయి. అయినా చర్యలు తీసుకోరు. వారికున్న కారణాలు వారికి ఉన్నాయి. సహజ సిద్ధంగా తాటి, ఈత చెట్ల నుండి వస్తున్న స్వచ్ఛమైన కల్లును డాక్టర్లుతోసహా ఎవరు వ్యతిరేకించడం లేదు. గతంలో తాచు పాముల్లా ఉండే ఎక్సైజ్ అధికారులంటే భయభక్తులుండేవి. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా వారు కూడా తమ చిన్నిపొట్టకు శ్రీరామరక్ష అన్నట్లు వానపాముల్లా మారి కాలక్షేపం చేస్తున్నారు. దీంతో అటు మద్యంలోనూ, ఇటు కల్లులోనూ కల్తీ విజృంభించిపోతున్నది. కల్తీ కల్లు విషయం ప్రత్యేకంగా నిఘా వేసి దర్యాప్తు చేయాల్సి న పనిలేదు. ఆ ప్రాంతంలో చెట్లు ఎన్ని ఉన్నాయి? ఎంత కల్లు వస్తుంది? ఎంత అమ్ముతున్నారు? అని పరిశీలిస్తే తెలుస్తుంది. అయినా పాలకులు కళ్లు మూసుకుంటున్నారు. ఫలితంగా ఎందరో నిరుపేదలను ఈ కల్తీ కబళిస్తున్నది. ఇదే సమయంలో కల్తీ కల్లుతోపాటు స్వచ్ఛమైన కల్లును కూడా నిషేధించడం ఏమాత్రం సమంజసంకాదు. కల్లుగీత పరిశ్రమపై తెలుగు రాష్ట్రాల్లోనే లక్షలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వారికి ప్రత్యామ్నాయం చూపించాల్సి న బాధ్యత ప్రభుత్వం పైఉంది. ఒక్క కల్లు కల్తీయేకాదు మద్యం, పాలతోసహాఉప్పు, పప్పు నూనె లాంటి నిత్యావసర సరుకుల్లో కల్తీని మట్టుపెట్టేందుకు పాలకులు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. అన్నింటికంటె ముఖ్యంగా కల్తీవల్ల జరుగుతున్న అనర్థాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాలి. ఈ బాధ్యతంతా ప్రభుత్వంపైనే పెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాలు అంతా నడుం బిగించాలి. ●

> దేశాభివృద్ధి అంటే ఎత్తయినఅద్దాల మేడలు నిర్మించడంకాదు. పౌరుని నైతికాభివృద్ధే అసలైన అభివృద్ధి.



మహాత్మా గాంధీ

> నీవు జీవితంలో అభివృద్ధి చెందాలంటే నిత్యం నూతన మార్గాలు అన్వేషించాలి.



రాబర్ట్ ఆంథోనీ

# ‘అమృత్ కాలా’నికి అమెరికా నుంచి అపశకునాలు!

డా.డి.వి.జి. శంకరరావు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ వాణిజ్యంపై విరుచుకుపడ్డాడు. భారత్ నుండి తమకు వస్తున్న దిగుమతులపై ఇరవై ఐదు శాతం పన్ను విధించడంతోబాటు అదనంగా పెనాల్టీ కూడా వేస్తానంటున్నాడు. అది కూడా తక్షణమే అమలులోకి తీసుకు వచ్చాడు. భారత్ తాను అమెరికా ప్రయోజనాలకు, ఆకాంక్షలకు వ్యతిరేకంగా రష్యా, ఇరాన్‌లతో వాణిజ్య సంబంధాలు కొనసాగించడం ఈ నిర్ణయాలకు కారణాలుగా చెప్తున్నా, అంతకు మించిన కడుపు మంట, కంటగింపు నేపథ్యంగా ఉన్నట్టున్నాయి. అందుకనే పన్నులు పెంచడంతో బాటు మన దేశపు ఆర్థిక వ్యవస్థని ప్రాణం లేనిదిగా అభివర్ణించాడు. ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉన్న పెద్ద ఆర్థికవ్యవస్థ, జీడీపీ వృద్ధిఆరు శాతం పైగా కొనసాగుతున్న వేళ అలా అభివర్ణించడం పిచ్చితనమే. వీటి వెనుక అసలు కారణం భారత్ తన దేశ ప్రయోజనాల కోణంలో స్వతంత్రంగా వ్యవహరించడమే. అమెరికా కోరుకున్నట్లు వ్యవసాయ, పాడి ఉత్పత్తుల దిగుమతులకు సుంకాలు తగ్గిస్తే, అవి వెల్లువెత్తి మన దేశవాళీ పంటలు, పాలు నష్టపోతాయి. రక్షణ కొరవడుతుంది. అక్కడ ఆ దేశం వాటికి భారీ రాయితీలు సమకూర్చి ప్రోత్సహించడం వల్ల, అంత చౌకగా ఇక్కడ రైతు పోటీకి నిలువలేడు. ఒకసారి వాడు మార్కెట్ ఆక్రమించుకున్నాక, మోనోపలీ సాధించి తర్వాత తనప్రతాపం చూపిస్తాడు. అప్పటికి ఇక్కడి స్వయం సమృద్ధి ధ్వంసం అవుతుంది. అందుకనే ఈ విషయంలో బేరసారాలకు తావులేదు. రష్యా నుండి ఆయుధాలు, ఇంధనం కొనుగోలు చెయ్యడం. అది భారత్ ఇష్టం. పైగా ఒకప్పటి కన్నా ఇప్పుడు ఆదేశం నుండి కొనుగోళ్లు కూడా తగ్గాయి. పోనీ అమెరికా చెప్పినట్టు మన లాభం వదులుకొని అమెరికాతోనే అంటకాగితే ఫలితం ఏమైనా ఉందా? అమెరికాలో భారతీయుల ఉద్యోగాలతో సహా అన్నింట్లో కోత. పక్కన శత్రువుగా తయారైన పాకిస్థాన్‌ని పెంచి పోషించడం, దాని భారత వ్యతిరేక విధానాన్ని సమర్థించడం. ఏదేమైనా అమెరికా సుంకాలు, ఆంక్షలు భారత్‌ని కలవరపెట్టరాదు. మరింత బలం పొందడానికి, ప్రపంచ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరుచుకోడానికి కారణం కావాలి. ఈ మధ్య బ్రిటన్‌తో ఒప్పందం కుదుర్చుకున్న రీతిలోమిగతా దేశాలతో ప్రయత్నించాలి. దేశంలోని వనరుల్ని సద్వినియోగం చేసుకోవాలి. స్వతంత్ర భారతానికి అమృత కాలం అని భావిస్తున్న 2047లోగా అభివృద్ధి యాత్రలో, రాగల అడ్డంకుల్ని ఊహించి, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ముఖ్యంగా అమెరికాతో వాణిజ్యంలో సమాన స్థాయిలో బేరసారాలు సాగించాలి. బెదిరింపులకు, వడ్డింపులకు సై అంటే సై అనాలి. ఎందుకంటే ట్రంప్ దంతా మేకపోతు గాంభీర్యమే. చైనాని ఇలానే బెదిరించి వెనక్కు తగ్గలేదా! ●

# ప్రజావాక్కు



## కృత్రిమ మేధ ప్రభావం ముప్పు తప్పదా!

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్నఒకప్పటి మాట. ఇప్పుడు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావంతో మారిపోతుంది. ఏరోజు ఉద్యోగం ఉంటుందో, ఏరోజు ఊడుతుందోతెలియని పరిస్థితి నెలకొంది. ఈ మధ్యనే టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టి.సి.ఎస్) దేశ వ్యాప్తంగా 12వేల మంది ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నట్లుగా ప్రకటించింది. ఒక్కటి.సి.ఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్.సి.ఎల్, వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒక దానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇటువంటి ప్రకటనలతో ఉద్యోగుల్లో కలకలం సృష్టిస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకు పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. భారీ లాభాలు వస్తున్నప్పటికీ పలు సంస్థలు ఉద్యోగులపై వేటు చర్యలు చేపడుతున్నాయి. మనదేశంలో కొంత కాలంగా టెక్ రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## ప్రాథమిక తరగతులకు వర్ణమాల

ప్రభుత్వం ప్రాథమిక తరగతులకు తెలుగు పాఠ్యాంశంగా వర్ణమాల కనీసం ఐదో తరగతి వరకు ముద్రించాలి. అలాగే తెలుగు హిందీ పాఠ్యాంశంగా ప్రాథమిక పాఠశాలల్లో ఐదో తరగతి దాకా వర్ణమాల, గుణింతాలు పాఠ్యాంశంగా పెట్టడం మంచిది. ఎందుకంటే ఒకటి రెండు తరగతుల్లో విద్యార్థులు పూర్తిగా వర్ణమాల, గుణింతాలు నేర్చుకున్నా మరిచిపోయే అవకాశం ఉంటుంది. కావున ప్రభుత్వం తెలుగు హిందీ సబ్జెక్ట్‌లకు వర్ణమాల ముద్రించాలి.

- డి చాంద్ బాషా,కర్నూలు

## బదలీల తర్వాత పదోన్నతులు ఇవ్వాలి

ఉపాధ్యాయుల పదోన్నతి షెడ్యూల్స్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. గతంలో పదోన్నతి పొంది వివిధ జిల్లాల్లో చేస్తున్న వారికి ఇబ్బందిగా ఉంది. ఎప్పుడైనా బదలీల తర్వాత పదోన్నతి ఇస్తారు. ప్రస్తుతం కేవలం పదోన్నతులు ఇవ్వటం వల్ల జూనియర్ అయిన వారికి అనుకూలం అయిన పాఠశాలలు దొరుకుతాయి. వీనిని దృష్టిలో పెట్టుకొని ముందుగా బదలీల ప్రక్రియ తర్వాత పదోన్నతులు ఇవ్వాలి. బదలీలు కాకముందు ఇవ్వకూడదు.

-కామిడీ సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

## దూరమవుతున్న స్నేహ హస్తం

పార్లమెంటులో అధిక సమయం ఆపరేషన్ సిందూర్ పై చర్చలు ప్రభుత్వ ప్రతిపక్షాల మధ్య వాడివేడిగా జరిగాయి. ఫలితం ఏమొచ్చింది? కాలం వృధా అయింది. ప్రతి పక్షాలకు శాంతి లభించింది. పి.ఎమ్. నరేంద్ర మోడీ తన ధోరణితో కాంగ్రెస్‌పై ఆరోపణలు చేసారు. హోమ్‌మంత్రి వర్యులు అమితషా మరొక మెట్టు ఎక్కి కాంగ్రెస్ కాశ్మీర్‌లోని పాకిస్థాన్ అన్యాయంగా ఆక్రమించిన స్థలాన్ని భారత్‌లో కలపలేక పోయిందనీ అన్నారు. ఆ పని మేము చేసి చూపిస్తాం అన్నారు. ఈ పదకొండేళ్ళ కాలంలో ఈ విలీనానికికాలం సరిపోలేదా? డబ్బైఐదేళ్ళ సుదీర్ఘ సర్వసత్తాక ప్రజాస్వామ్యంలో పాక్ నుండి మన భూభాగాన్ని తిరిగి సాధించుకోలేక పోయామంటే పాకిస్థాన్ యీ విషయంలో ఎంత బలమయిన దేశమో చెప్పకనే చెబుతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మొక్కలు నాటాలి

దేశంలో పేదరికం కంటే ఆర్థిక అసమానతలు ప్రధాన సమస్య అనేది విదితమే. అయితే ఈఆర్థిక అసమానతలు పోగొట్టడానికి ఉపాధి హామీ ఏమైనా ప్రయత్నం గత రెండు దశాబ్దాలుగా చేసినదా అంటే అవుననే సమాధానమే వస్తుంది. అది భూమి చదును కార్యక్రమాలవల్ల కావొచ్చు సరిహద్దు కంధకాల ద్వారా కావొచ్చు. అయితే ఉపాధి హామీని పండ్ల తోటల పెంపకంలో విశ్లేషణ చెయాలి. రైతులకు నష్టం జరగకుండా ఉండాలి అంటే అంతర పంటలు వేయాలి. అంటే గేట్ల వెంబడి చెట్లు నాటడం మాత్రమే సరైన చర్య అయితే ఎకరానికి 40 చెట్లు నాటడం ద్వారా రైతులు 3 ఏండ్ల పాటు ఉపాధిని నిరంతరాయంగా చేయగలుగుతారు. అంత మాత్రమే కాదు వాటికి వేసే ఎరువుల ద్వారా కూడా వారికి డబ్బులు వచ్చే అవకాశం ఉంది. కావున పండ్ల తోటలు తెలంగాణకు ఉపయుక్తంగా ఉండగలవు.

-భారత అవినాష్,జనగామ

## బస్సులకు ఫిట్ నెస్ తప్పనిసరి

పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు ఎంత ఖర్చుకైనా వెనకాడడం లేదు. మంచి విద్యాసంస్థ ఎంపికతో పాటు తమ పిల్లల సుర క్షిత ప్రయాణం కోసం ప్రైవేట్ సంస్థల వ్యాన్లు, బస్సుల ఫిట్నెస్, అనుభవజ్ఞులైన డ్రైవర్లు, నిబంధనల మేరకు వాహనం ఉన్నదా లేదా కూడా తప్పక ఆరాతీయాలి. విద్యార్థులు కూర్చునేందుకుఅనువైనసీట్లు, ప్రథమ చికిత్స పెట్టె, పిల్లలు బస్సు ఎక్కే, దిగేసందర్భాల్లో బస్సు క్లీనర్ అందుబాటులో ఉండాలి.

-సి. చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా

# మహిళలకు వెలుగు దారి చూపే ‘ఉచిత బస్సు’



వాసంశెట్టి సుభాష్

ఆడపడుచులకు ఆయనే పెద్దన్న..మహిళలు కన్న స్వప్నాలను నిజం చేస్తున్న కుటుంబ పెద్ద. వనితలకు చేయి అందించితోడుగా నిలిచే బంధువు ఆయన. నిన్నటి కష్టాలు మరచిపోయి చిరునవ్వులతో హాయిగా తమ కాళ్ల మీద తాము నిలబడేటట్టు చేయాలనే తపన పడే నాయకుడు. ఆయనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ఉచితబస్ ప్రయాణం హామీ అమలు దిశగా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళా సాధికారతకు మార్గమన్న ఏకైక లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. నాలుగు గోడల మధ్య ఇంటికే బందీ అయిన మహిళలకు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లే స్వేచ్ఛఉచిత ఆర్టీసీ బస్సు వల్ల లభించనుంది. గ్రామీణ, పేద, మధ్య తరగతి మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉండదు. బాల్యంలో తండ్రి, పెళ్లి అయ్యాక భర్త, వృద్ధాప్యంలో కన్న బిడ్డలపై ఆధారపడి ఉండాలి. ఏ అవసరానికి ఎక్కడికి వెళ్లాలన్నా, ముందే మొరపెట్టుకోవాల్సిందే. ఆర్థిక పరిస్థితి అనుకూలించి అవసరమైన డబ్బులు ఉంటేనే మహిళలు ఇంట్లో నుంచి వెళ్లగలుగుతారు. ఈ బానిస బంధాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా బద్దలుకొట్టారు. ప్రయాణం చైతన్యానికి మొదటి మెట్టు. స్త్రీలు స్వేచ్ఛగా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం వారి జీవితాల్లో అనేక ఆశలు రేకెత్తిస్తోంది. రాష్ట్రంలోని మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉచితబస్సు ప్రయాణానికి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం చుట్టనున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా 50 శాతం ఆడవాళ్లు వంటింటికే పరిమితమై ఉన్నారు. బయట సమాజం గురించి అభివృద్ధి చెందుతున్న విజ్ఞానం గురించి, ప్రపంచంలో జరుగుతున్న సరికొత్త మార్పుల గురించి తెలియని మహిళలు నేడు జనాభాలో సగం మంది ఉన్నారు. ఈ పరిస్థితుల్లో పుణ్యక్షేత్రాల సందర్శనతో పాటు విజ్ఞాన విహారాన్ని కూడా మహిళలకు ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకం దరి చేరుస్తుంది. అడ్డకూలీలు, వ్యవసాయ కూలీలు, నిరుపేద మహిళలు, ప్రైవేట్ ఉద్యోగాలు చేసే మహిళలు తమ సంపాదనలో ఎక్కువ శాతం ప్రయాణానికే ఖర్చు పెట్టేవారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రస్తుతం వీరికి ఉపశమనం కలిగిస్తుంది. మంచి కూలి దొరుకుతుందంటే దూరం పోవడానికి ఇక వెనుకాడరు. అదే విధంగా పేద మహిళలు ఉచిత బస్సు సౌకర్యంతో ఆర్థికంగా ఎంతో మేలు పొందుతారు. పేద, మధ్య తరగతి మహిళలకు ఉపాధి మార్గాలు తెరచే విధంగా చంద్రబాబు నాయుడు చేశారని చెప్పవచ్చు. ఉచిత బస్సు పథకం అమలు చేయాలనే కూటమి ప్రభుత్వం లక్ష్యం ప్రశంసనీయమైన చొరవే. ఎందుకంటే ఇది



మహిళల ఆర్థిక స్వావలంబన మెరుగుపరచడం కోసం దోహదపడుతుంది. అయితే ఇది కూటమి ప్రభుత్వానికి గణనీయమైన ఆర్థిక చిక్కులు కలిగిస్తుంది. కాని ఆ చిక్కులను అధిగమించే దిశగా ఆలోచన చేయడమే చంద్రబాబు నాయుడు రాజకీయ చతురతకు అద్దం పడుతుంది. ఆర్టీసీకి భారం కాకుండా ఇతర మార్గాలను అన్వేషించే విధంగా కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నందున చంద్రబాబు ధైర్యంగా ముందడుగు వేయగలిగారు. ఈ పథకం విధివిధానాలపై దాదాపు ప్రభుత్వానికి స్పష్టత ఉంది. ప్రయాణ దూరం కేటాయింపు బస్సులపైన ఆర్టీసీ అధికారుల నుంచి ప్రభుత్వం వివరాలు సేకరించింది. జిల్లా పరిధిలో మాత్రమే మహిళలు ఉచితంగా ప్రయాణించేలా ఈ పథకం అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల పరిధిలో ప్రస్తుతం ఏ కేటగిరి బస్సులు ఎన్ని తిరుగుతున్నాయి, ఎంత మంది ప్రయాణం చేస్తున్నారనే వివరాలను ప్రభుత్వం ఇప్పటికే సేకరించింది. గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే పల్లె వెలుగు, అల్ట్రాపల్లె వెలుగుతోపాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో తిరిగే సిటీ ఆర్డినరి బస్సుల్లో 88శాతం ప్రయాణీకులు ఉమ్మడి జిల్లాల పరిధిలోనే రాకపోకలు సాగిస్తున్నట్టు తేలింది. 12శాతం బస్సులు మాత్రమేపొరు గున ఉన్న జిల్లాలకు తిరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాల్లో ఈ లెక్కలు పరిశీలించిన తర్వాత ఉమ్మడి జిల్లా పరిధి ప్రాతిపదికగా ఈపథకం అమలు చేయాలనే నిర్ణయానికి కూటమి సర్కారు వచ్చినట్టు సమాచారం. ఆర్టీసీలో ప్రస్తుతం11,449 బస్సులున్నాయి. ఇందులో పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీఆర్డినరీ బస్‌లు కలిపి 6,561ఉన్నాయి. ఇవన్నీ ఎక్కువ ఉమ్మడి జిల్లాల్లోనే రాకపోకలు సాగిస్తున్నాయి. 1,897 ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులున్నాయి. ఈ లెక్కన పొరుగు జిల్లాలకు 8.5శాతం మంది మాత్రమే ప్రయాణిస్తున్నారు. కాగా 91.5శాతం ఉమ్మడి జిల్లాలోనే ప్రయాణిస్తున్నట్టు తేలడంతో ఉమ్మడి జిల్లాల పరిధిలోనే ఈపథకం అమలు కానుంది. అలాగే ఈ పథకం అమలు గ్రామీణ, సిటీ ఎక్స్‌ప్రెస్ బస్సులకు పరిమితం చేయనున్నారు. ఈ బస్సుల్లో రోజుకు 16.11లక్షల మంది మహిళలు ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈపథకం అమలు చేస్తే వారి సంఖ్య 26.95 లక్షలకు చేరుతుందని అంచనా. అంటే నిత్యం సగటున 10.84 లక్షల మంది ప్రయాణీకులు పెరుగుతారని భావిస్తున్నారు. విజయవాడ, విశాఖపట్నం తిరిగే సిటి బస్సుల్లో మాత్రం వారానికి 4 సార్లు రాకపోకలు సాగిస్తారని అంచనా వేస్తున్నారు. మొత్తంగా ఉమ్మడి జిల్లా పరిధిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు ద్వారా ఆర్టీసీకి నెలకు రూ.242 కోట్లు భారం పడుతుందంటున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల నష్టపోయిన ఆదాయాన్ని ప్రభుత్వం ఆర్టీసీకి భర్తీచేయాల్సి ఉంటుంది. కార్పొరేషన్ నిర్వహణ ఖర్చులలో ఇంధనం, నిర్వహణ సిబ్బంది జీతాలు, ఇతర ఓవర్ హెడ్ ఖర్చులుంటాయి. ప్రయాణీకులు బస్సు ఛార్జీలు చెల్లించకపోయినా వీటిని భరించాలి. ఇప్పటికే ఆర్టీసీ ఆదాయ నష్టాలను కూడబెట్టుకుందనేది నిర్వివా దాంశం. రాష్ట్రంలోని అన్ని ప్రయాణికుల ప్రాంగణాల్లో కొత్త రూపులు దిద్దుకుంటున్నాయి. ఉచిత ప్రయాణంలో ప్రయాణికులు ఇబ్బందిపడకుండా ముందస్తు సన్నహాలు చేస్తున్నారు. ఆర్టీసీ బస్ ప్రాంగణాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించారు. రద్దీ తరుణంలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల అవసరాలు, లైటింగ్, గాలిపంకాలు అదనంగా ఏర్పాటు, తాగునీటిసౌకర్యంపై దృష్టి పెట్టారు. వీటన్నింటిని ఆగస్టు 15కంటే ముందుగా అందుబాటులోకి తేనున్నారు. అదనపు సర్వీసులు తిప్పనున్న నేపథ్యంలో ఆ మేరకు డ్రైవర్లను, కండక్టర్లను సర్దుబాటు చేయడానికి కసరత్తు చేస్తున్నారు. ప్రయాణించే మహిళలకు ఉచిత టికెట్ జారీచేస్తారు. వారిలో చైతన్యాన్ని పెంచుతుంది. ఆంధ్రప్రదేశ్ మహిళా లోకంలో కొత్త వెలుగు కనిపించబోతోంది. ●

(రచయిత: కార్మిక శాఖ మంత్రి)

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)



## పెన్షన్ విధానంలో దేశానికే ఆదర్శం ఆంధ్రప్రదేశ్

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**శ్రీకాకుళం, ఆగస్టు 1, (ప్రభాతవార్త ప్రతినిధి) :** రాష్ట్రం దేశంలోనే అత్యుత్తమ పెన్షన్ విధానం అమలు చేస్తోందని జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకాకుళం రూరల్ మండలం పాత్రునివలస గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి కుటుంబం సుఖంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నెల నెలా పింఛన్లు అందిస్తూ ఎన్డీఏ ప్రభుత్వం గొప్ప సేవలందిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారమే ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో నెలకు సుమారు రూ. 2,700 కోట్లు, సంవత్సరానికి రూ.33,000 కోట్లు ఖర్చు చేస్తోందని వివరించారు.

## పరిశుభ్రమైన భారతావనే రైల్వే లక్ష్యం

### - రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఎం గుప్తా



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 1,ప్రభాతవార్త** పరిశుభ్రమైన భారతావని సాధించడమే రైల్వే ప్రధాన లక్ష్యమని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం 11వ వార్షికోత్సవం సందర్బంగా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రైల్వే డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వచ్ఛరైలు-స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం రాయలసీమ జిల్లాలతో పాటు గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ప్రారంభించామన్నారు. ముందుగా డిఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా రైల్వే సిబ్బందిచే స్వచ్ఛత అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఇఎన్‌హెచ్ఎం జితేంద్ర కుమార్, సీనియర్ డిఎంఇ(సిఅండ్ డబ్ల్యు) మణికుమార్ వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### కోయిలకుంట్ల, ప్రొద్దుటూరులలో నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌కు స్టాపింగ్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 1,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా నాందేడ్-ధర్మవరం-నాందేడ్ మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు శుక్రవారం నుంచి కోయిలకుంట్ల, ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్లలో స్టాపింగ్/ హాల్టింగ్‌ను కల్పిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# పోలీస్ కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల

### - ఫలితాలు ప్రకటించిన హోం మంత్రి అనిత

### - విశాఖపట్టణానికి చెందిన గండి నానాజీ 168 మార్కులతో ప్రథమ స్థానం



పోలీస్ కానిస్టేబుళ్ల ఫలితాలు ప్రకటిస్తున్న హోంమంత్రి అనిత

**విజయవాడ,ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో 6100 కానిస్టేబుళ్ల భర్తీకి సంబంధించిన తుది ఫలితాలను రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ ప్రధాన కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఛైర్మన్ ఆర్.కె. మీనా, అడిషనల్ డీజీపీ ఎన్. మధుసూదన రెడ్డి పలువురు పోలీసు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 3580 సివిల్ పోలీస్ కానిస్టేబుల్స్ (స్త్రీ, పురుషులు), 2520 ఏపీఎస్పీ కానిస్టేబుల్స్ (పురుషులు) నియామ కాలకై నిర్వహించిన పరీక్షల్లో విశాఖపట్టణానికి చెందిన గండి నానాజీ 168 మార్కులతో ప్రథమ స్థానంలో, విజయనగరానికి చెందిన జి. రమ్య మాధురి 159 మార్కులతో ద్వితీయ స్థానంలో, రాజమండ్రికి చెందిన మెరుగు అచ్చుతారావు 144.5 మార్కులతో తృతీయ స్థానం సాధించారని హోం మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ మొత్తం 5,03,486 మంది అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగా 4,59,182 మంది ప్రిలిమినరీ రాత పరీక్షకు హాజరయ్యారన్నారు. వీరిలో 95,208 మంది అభ్యర్థులు శారీరక సామర్థ్య పరీక్షలకు అర్హత సాధించారన్నారు. 13 కేంద్రాల్లో నిర్వహించిన శారీరక సామర్థ్య పరీక్షల్లో 95,208 గాను 38,914 మంది అభ్యర్థులు తుది రాత పరీక్షకు క్వాలిఫై అయ్యారన్నారు. 10.07.2025న విడుదలైన తుది రాత పరీక్షా ఫలితాల్లో 33,921 మంది అభ్యర్థులు అర్హత సాధించారన్నారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరతను అధిగమించడానికి ఈ నియమాక ప్రక్రియ ఎంతగానో దోహదం చేస్తుందని హోం మంత్రి అన్నారు. సెలక్ట్ అయిన 6100 మంది అభ్యర్థులకు సెప్టెంబర్ మొదటివారం నుండి ట్రైనింగ్ మొదలవుతుందని హోం మంత్రి తెలిపారు, పోలీస్ శాఖలో మిగిలిన ఖాళీలను భర్తీ చేయడానికి త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు హెం మంత్రి శ్రీమతి అనిత వెల్లడించారు. 3580 సివిల్ పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు జరిగిన నియామక ప్రక్రియలో 1,063 మంది మహిళలు కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను వెబ్ సైట్ అందుబాటులో ఉంటుందని, వివిధ క్యాటగిరీలకు సంబంధించిన కటాఫ్ మార్కులు కూడా వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయన్నారు.

# గత ప్రభుత్వం తొలగించిన 1.20 లక్షల పింఛన్ల పునరుద్ధరణ

### వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కారణంగా అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, ఐదేళ్ల పాటు రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మండలం తులసిపేట గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ఇంటి ఇంటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. రూ.35 నుంచి ప్రారంభమైన పింఛను నేడు రూ.4 వేలు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని, ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. 64 లక్షల మందికి రూ.34 వేల కోట్ల రూపాయలను పింఛన్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 1.20 లక్షల మందికి వితంతు పంఛన్లను తొలగించిందని, వాటిని నేడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పునరుద్ధరించామని తెలిపారు. వివిధ కారణాల రీత్యా కొన్ని తిరస్కరణ అయ్యాయని, వాటిని పరిశీలించి అర్హత ఉన్న వారికి మంజూరు చేయడం జరుగుతందని హామీ ఇచ్చారు. ఒక్కరోజే 1.09 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, సంక్షేమ పథకాలతో దుసుకుపోతున్న కూటమి ప్రభుత్వం మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరేలా రూ.3,156 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5వేలు, కేంద్ర ప్రభుత్వం 2,000, మొత్తం 7,000 నేరుగా రైతుల ఖాతాలోకి వేస్తున్నట్లు తెలిపారు.

## ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్‌లలో స్థలాల వేలం

### - ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,ఆగస్టు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** అసంపూర్తిగా నిలిచిపోయిన ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్(ఎంఐజీ లేఔట్) ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పలుచోట్ల ప్రారంభించిన లేఔట్లలో ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులపై యథావిధిగా లాటరీ తీసి స్థలాలు(ప్లాట్లు)కేటాయించనున్నారు. మిగిలిన స్థలాలు వాణిజ్య విధానంలో వేలం ద్వారా ప్రజలకు విక్రయించాలని నిర్ణయించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తూ పురపాలక పూట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో మొత్తం 74 ప్రాజెక్టులు ప్రతిపాదించగా వీటిలో 36 ప్రారంభమయ్యాయి. మిగిలిన 38 ప్రాజెక్టుల్లో పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ప్రారంభమైన ప్రాజెక్టుల్లోనూ 29% స్థలాలే లాటరీలో కేటాయించారు. ప్లాట్లు దక్కించుకున్న వారి నుంచి 23% మొత్తమే వసూలైంది. వార్షికాదాయ పరిమితి రూ.18 లక్షలుగా నిర్ణయించడం, లాటరీ విధానంలో స్థలాల కేటాయింపు, ఒక వ్యక్తికి ఒకే స్థలం లాంటి కారణాలు ప్రాజెక్టు అమలుకు ప్రతిబంధకాలుగా మారినట్లు గుర్తించారు.

# జగన్ తప్పు తెలుసుకోకపోతే ప్రజలు రోడ్లమీద తిరగనివ్వరు

### - ఘాటుగా విమర్శించిన తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి



**తిరుపతి,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రజలు గత ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి పాలనను చీత్కరించుకుని 11సీట్లకు పరిమితం చేసినా ఇప్పటికీ ఆయనకు బుద్ధిరాలేదని ,తన వ్యవహారశైలిని మార్చుకోపోతే ప్రజలు రోడ్లపైకూడా తిరిగనివ్వరని తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి విమర్శించారు. గత ఐదేళ్ళపాలనలో చేసిన పాపాలు ఊరికేపోవని అన్నారు. అవినీతి పరులను, దొంగలను, సంస్కారం లేని వ్యక్తులను వెనుకేసుకొచ్చే జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ,కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. గురువారం జగన్ నెల్లూరు పర్యటన,తదనంతరం పరిణామాలతో సంస్కారం లేకుండా పూనకం వచ్చినట్లు విసిగిచెంది వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. సిఎం చంద్రబాబు పాలనదక్షత, పారదర్శకపాలన గురించి వైసిపికి ఏం తెలుసని వ్యంగ్యంగా విమర్శించారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో మీడియాప్రతినిధులతో తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి మాట్లాడారు. ఒక మహిళ ఎమ్మెల్యేని అసభ్యకరంగా మాట్లాడి వ్యక్తిగతంగా దూషించిన ప్రసన్నకుమార్‌రెడ్డిని ,ఒక తల్లిని అనరాని మాటలు అనిన వల్లభనేని వంశీని పరామర్శించడానికి జగన్ వెళ్ళడం విడ్డూరంగా ఉందన్నారు. వాళ్ళేమన్నా గాంధీ నెహ్రూలా అని ప్రశ్నించారు. తన కారుక్రిందపడి మృతిచెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించలేని జగన్ ,అరెస్టయిన గంజాయి ముఠాలనాయకులను, రౌడీషీటర్‌లను ,మదమెక్కి స్త్రీలను అవమానపరిచేలా మాట్లాడే సంస్కారం లేని నాయకులను పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. టీ దుకాణం నుండి మల్టీనేషనల్ కంపెనీల వరకు గత ఐదేళ్ళలో వైసిపి నాయకులు కలెక్షన్‌లు వసూలుచేశారని ఆరోపించారు. 2019 నుండి 2024వరకు ప్యాలస్‌లో కూర్చుని తెరల వెనుక పరిపాలన సాగించిన జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రాన్ని దోచుకోని దాచుకోవడం తప్ప ప్రజల కష్టాలు తెలియవన్నారు. వేలకోట్లరూపాయలు మద్యంస్కామ్‌లో కుంభకోణంలో వాటాలు వేసుకుని వైసిపి నాయకులు పంచుకున్నారన్నారు.

# సప్తగిరుల్లో పచ్చదనం పెంపుపై దృష్టి!

### - రూ.4కోట్లు దశలవారీగా నిధులు విడుదల



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పర్యావరణాన్ని పరిరక్షించుకు నేందుకు.. .పెరిగిపోతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు సప్తగిరులను మరింత పచ్చదనం పెంపొందిం చేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు దృష్టి సారించారు. ఇప్పటికే శేషాచలం కొండల్లో తిరుమల,తిరుపతిప్రాంతంలో విస్తరించిన అటవీప్రాంతం పూర్తిగా రకరకాల ఔషదమొక్కలు, పండ్లు,వివిధ మొక్కలను టిటిడి సంరక్షిస్తోంది. ఇంకా ఈ పచ్చదనం మరింతగా పెంపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు తిరుమలకొండలు మరింత పచ్చగా కనిపించేలా అవసరమైన వివిధ రకాల మొక్కలు నాటుతున్నారు. తిరుమలకొండలు వేసవికాలంలోనూ చల్లటి వాతావరణం ఉండేది. అయితే గత దశాబ్ధంకాలంగా మార్చి,ఏప్రిల్, మే,జూన్ నెలల్లోనూ తిరుమలకొండపై పర్యావరణం కాలుష్యం పెరిగి విపరీతమైన వేడి ఉంటుంది. కొండపై కూడా 40డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. భక్తులు ఈ వేడికి ఇబ్బందులు పడుతారు. అలాంటిది పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలు, చెట్లు ఉండాలని సిఎం ఆలోచన. టిటిడి,ప్రభుత్వ అటవీశాఖలు సంయుక్తంగా తిరుమల,తిరుపతిలో విస్తరించిన అటవీప్రాంతాన్ని పచ్చగా ఉంచేందుకు బాధ్యతలు చేపట్టాయి. ఇప్పటికే తిరుమలకొండల్లోని అడవులు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంతో పచ్చదనంగా ఉన్నాయి. ప్రస్తుతం 68.14శాతం ఉన్న పచ్చదనాన్ని 80శాతానికి పెంచాలని ఐదునెలల క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల పర్యటనలో టిటిడి అధికారులకు నిర్ధేశం చేశారు. సిఎం ఆశయాలకనుగుణంగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తిరుమల అడవులను పచ్చదనం పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నారు. దశలవారీగా పచ్చదనం పెంపొందించడానికి 2025-26 వార్షిక సంవత్సరానికి 1.74కోట్లు రూపాయలు నిధులు విడుదలయ్యాయి. ఇంకా రానున్న మూడేళ్ళలో 2026-27 సంవత్సరానికి 1.13కోట్లు, 2027-28 సంవత్సరానికి మరో 1.13కోట్ల

# పేదరిక నిర్మూలనలో స్వచ్ఛంద సంఘాలు భాగస్వాములు కావాలి

### జీరో పావర్టీ, పీ4లో మేము సైతమంటూ ముందుకొచ్చిన రోజ్ సొసైటీ..

**విజయవాడ.ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ పేదరిక నిర్మూలన మహాయజ్ఞమైన పీ4లో మేమూ భాగస్వాములమవుతామని.. తమ బాధ్యతగా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని, ఆ కుటుంబాలకు అండగా ఉంటామంటూ రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు ముందుకొచ్చారు. శుక్రవారం సొసైటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి పీ4 విధానం విశిష్టతను వివరించారు. స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని, 2029 నాటికి శూన్య పేదరికం లక్ష్యంగా ఈ విధానాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో పైనున్న పది శాతం మంది సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్నివిధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ4 విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమాజం అండతో ఎదిగిన వారు సామాజిక బాధ్యతగా తిరిగి సమాజానికి ఏదో ఒకటి చేయాలనే గొప్ప ఆలోచనతో బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా ముందుకొస్తున్నారన్నారు. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని, ఇప్పటికే 4,279 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చి 33,505 కుటుంబాలను దత్తత తీసుకున్నారని వివరించారు.

# రూ.7కోట్లతో గిరిప్రదక్షిణ రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ నిధులతో అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తున్నామని శ్రీకాళహస్తి ఆలయాన్నితిరుమల తరహాలో తీర్చి దిద్దుటకు ప్రణాళికా బద్దంగా ముందుకు వెళుతున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రెండు కీలకమైన రోడ్ల నిర్మానానికి భూమి పూజలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధియే అజెండాగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని గతంలో ఐదేళ్ళు పరిపాలించిన నాయకుడు రూ.20కోట్లు చేయని పనులకు రూ.49కోట్లతో దిగమింగటానికి ప్రణాళికలు రచించుకున్నారని అయితే ముక్కంటీశుడు ఆయనను ఓడించి తన నిధులను కాపాడుకున్నారని సుధీర్‌రెడ్డి విమర్శించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ నిధులతో రెండు రోడ్ల నిర్మానానికి శుక్రవారం భూమి పూజా కార్యక్రమాలను ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా జాతీయ రహదారి నుంచి స్వర్ణముఖీ తీరాన సుమారు 2.45 కిలో మీటర్లు రోడ్డును శివం టు శివం రోడ్డుగా నిర్మించనున్నట్లు వివరించారు. ఈ రోడ్డు పనులకు రూ.19 టెండర్ అంచనాలతో చేపట్టుటకు శాసనసభ్యుడు సుధీర్‌ంరెడ్డి శంకు స్థాపన చేసారు. అలాగే గతంలో గిరిప్రదక్షిణ రోడ్డులో 11 కిలో మీటర్లు సిమెంటు రడ్డును నిర్మించారు. ఈ రోడ్డు మొత్తం 20కిలో మీటర్లు కాగా ఏడు కిలో మీటర్ల సిమెంటు రోడ్డు పనులకు శుక్రవారం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి భూమి పూజలు జరిపారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలో ఆలయ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దామన్నారు.

# తిరుమల సమాచారం

## గౌహతిలో శ్రీవారి ఆలయం నిర్మాణం

### - ఐదెకరాల స్థలం కేటాయింపునకు సిఎం హిమంత్‌బిస్వశర్మ అంగీకారం



**తిరుమల.ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** అస్సాం రాష్ట్రం గౌహతిలో టిటిడి శ్రీవారి ఆలయం నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయింపుకు ఆ రాష్ట్ర సిఎం హిమంత్ బిస్వా శర్మ అంగీకరించారు. శుక్రవారం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, గౌహతిలో ఆరాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఐదెకరాల స్థలం కేటాయించడంతోబాటు ఆలయ నిర్మాణానికి అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తామని సిఎం హామీ ఇచ్చారని తెలిపారు. తమ రాష్ట్రరాజధానిలో అద్భుతమైన ఆలయాన్ని నిర్మించేందుకు స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబునాయుడుకు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు పాలకమండలికి అస్సాం సిఎం కృతజ్ఞతలు తెలిపారు. కామాఖ్యఅమ్మవారి ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందూ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆచార్య డాక్టర్ జివిఆర్ శాస్త్రి పాల్గొన్నారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.25లక్షలు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాత 25లక్షలు రూపాయలు విరాళం ఇచ్చాడు. హైదరాబాద్‌కు చెందిన పి.శ్రీకాంత్ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 25లక్షలు రూపాయలు విరాళాల డిడిని శుక్రవారం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరికి తిరుమలలో అందజేశారు.

## 16న కృష్ణాష్టమి వేడుకలు - ఆలయ మాడవీధుల్లో ఉట్లోత్సవం



**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది. ప్రతి ఏడాది శ్రావణమాసంలో అష్టమితిధిన ఈ పర్వదినం జరుగుతుంది. సాక్షాత్తు ద్వాపరయుగంలో శ్రీకృష్ణపరమ్మాతుడే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించారని పురాణాల కథనం. ఈ నేపథ్యంలో కృష్ణాష్టమిని అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఈనెల 16వతేదీ శనివారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్ ఉద్యానవనంలో కాళీయమర్ధనుడికి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, పూజలు చేస్తారు. ప్రసాద నివేదిన జరుగుతుంది. స్థానిక యువకులు ఉట్టి కొట్టడం పరిపాటి. తిరుమల స్థానికులు అన్నదానం చేస్తారు. ఆ తరువాత శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్పస్వామి ఆలయం ముందుకు వచ్చి అక్కడ ఏర్పాటుచేసిన ఉట్లోత్సవంలో పాల్గొంటారు. అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఉట్లనుయువత ఉత్సాహంగా కొట్టడాన్ని స్వామివారు స్వయంగా పర్యవేక్షిస్తారు. ఈ సందర్భంగా 16వతేదీ ఆలయంలో జరిగే పలు సేవలు రద్దయ్యాయి.

## తిరుపతిలో అధిక శబ్దాలిచ్చే పరికరాలు ధ్వంసం



**తిరుపతి,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ప్రశాంతవాతావరణం కల్పించేందుకు పోలీసుశాఖ అన్ని చర్యలు తీసుకుందని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ఇటీవల తిరుపతిలో ద్విచక్రవాహనాలు,బుల్లెట్‌లు, కార్లు,జీపులకు అధిక శబ్ధాలిచ్చే సైలెన్సర్లు, హారన్లు అమర్చుకుని ఇబ్బందిపెడుతున్న వాటిని పట్టుకుని శుక్రవారం ధ్వంసం చేశారు. మోటారువాహనాల చట్టానికి విరుద్ధంగా అధిక శబ్ధాన్ని సృష్టించే సైలెన్సర్లు, హారన్లు అమర్చుకున్న వాహనాలను గుర్తించి వాటిని తిరుపతి ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణమాచారి, సిఐలు సంజీవకుమార్, భాస్కర్‌నాయక్,సుబ్బరామిరెడ్డి సిబ్బంది చర్యలు తీసుకున్నారు. చాలామంది వాహనదారులు తమ పొరబాటును గుర్తించి స్వచ్ఛందంగా ఇలాంటి వాటిని తొలగించుకున్నారని ఎస్పీ తెలిపారు. పట్టుబడిన వాహనాలకు చెందిన పరికరాలను ఏఆర్ పోలీసు గ్రౌండ్‌లో నిర్వీర్యం చేశారు.

## జూలైలో పెరిగిన హుండీ ఆదాయం - రూ.130కోట్లు

**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** వడీకాసుల శ్రీవేంకటేశ్వరస్వామికి వరుసగా జూలై నెలలోనూ కానుకల రూపంలో హుండీ ఆదాయం వందకోట్లరూపాయలుపైగానే రికార్డు చేకూరింది. సుమారు 130 కోట్ల రూపాయల ఆదాయం నమోదైంది. జూలైనెలకు సంబంధించి గత 31రోజుల హుండీ ఆదాయం 129.48కోట్లు దాటడం విశేషం. గత ఏడునెలల్లో జూలైలోనే అధికంగా చేకూరింది. గత ఏడాది జులైలో 125కోట్ల రూపాయలు హుండీ ద్వారా ఆదాయం రాగా,2023 జూలైలో 139.45కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శ నానికి తిరుమలకు భారీగా తరలి వస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. భక్తుల రద్దీతో బాటు మొక్కుబడుల రూపంలో కానుకలు హుండీకి భారీగానే చేరాయి. ప్రతిరోజూ సరాసరి 3.50-4కోట్లురూపాయలు వరకు హుండీ ఆదాయం లభించింది. జులైలో వరుసగా 28న 5.44 కోట్లు రూపాయలు, 14న 4.72కోట్లు,10, 4.54కోట్లు,31 4.66కోట్లు 8న 4.33కోట్లు, 7న 4.43కోట్లు, 6న 4.39కోట్లు, 29న 4.89కోట్లు రూపాయలు,

23న 4.55కోట్లు, 22వతేదీ 4.42కోట్ల రూపాయలు ఇలా వరుసగా సరాసరి రోజుకు 4కోట్లరూపాయలు దాటిన రోజులే ఎక్కువ.గతనెలలో 16న ఆణివార ఆస్థానం ప్రత్యేక పర్వదినం.

సహజంగా వేసవిసెలవులు ఏప్రిల్, మే నెలలో, ఆ తరువాత సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో హుండీ ఆదాయం 130కోట్లు రూపాయలవరకు నమోదవుతుంది.

ఇక భక్తుల విషయానికి వస్తే గత నెలలో సరాసరి 23.63లక్షల మంది భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు.


# సీమలో మరో రెండు కీలక సెక్షన్‌లలో ఆటోమెటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 1,ప్రభాతవార్త** రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన ఆటోమెటిక్ సిగ్నల్(ఎబిఎస్) వ్యవస్థ రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో మరో రెండు కీలక సెక్షన్‌లలో అందుబాటులో వచ్చింది. సుమారు రూ.750కోట్ల అంచనా వ్యయంతో 536.57కి.మీల రైలుమార్గాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. భారతీయ రైల్వేలోనే అత్యధిక కిలోమీటర్లను ఆటోమెటిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. ఈ రైళ్ల నిర్వహణలో ఎలాంటి అవరోధం,ఆలస్యం కలుగకుండా ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నల్ వ్యవస్థను డబ్లింగ్ రైలు(అప్ అండ్ డౌన్)రైలు మార్గాలను ఏకకాలంలో పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. గుంతకల్లు డివిజన్‌లో రేణిగుంట-గుంతకల్లు-వాడి మార్గంలో పనులను ప్రారంభించిన విషయం పాఠకులకు విధితమే. తాజాగా ఆదోని-వాడి సెక్షన్ మర్రిచెట్టాల్- మట్మారి- మంత్రాలయం సెక్షన్‌లో 19.50కి.మీలో ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను అందుబాటులో తెచ్చింది. ఈ సెక్షన్‌లో రెండు బ్లాక్ సెక్షన్‌లతో పాటు, 23ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నళ్లను, 3మ్యాన్డ్ లెవెల్ క్రాసింగ్ గేట్లలో ఈ ఆధునిక సాంకేతిక సిగ్నల్,టెలికాం వ్యవస్థను ఏర్పాటు

# బాలకృష్ణకు సిఎం సహా పలువురు అభినందన

విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి: అనిల్ రావిపూడి దర్శకత్వంలో నట సింహం నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికైంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర హీరో నందమూరి బాలకృష్ణకు పలువురి ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చిత్రం 2023, అక్టోబర్ 19వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. హీరో బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, అర్జున్ రాంపాల్, శ్రీలీల ప్రధాన తారాగణంగా నటించారు. ఈ చిత్రానికి తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. తెలుగు సినీ హీరో, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి సినిమాకు 2023 సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. నాడు ప్రేక్షకాదరణ పొందిన ఈ చిత్రానికి ఇప్పుడు అవార్డులు కూడా రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ గారెకి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడం చాలా సంతోషం.లోకేష్ ఏపీ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ. 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బాలా మామయ్య హీరోగా నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడం చాలా సంతోషం. బాలా మామయ్య నటన, సందేశాత్మక చిత్రంగా ప్రేక్షకుల మన్ననలు అందుకున్న భగవంత్ కేసరికి నేషనల్ అవార్డు వచ్చిన సందర్భంగా బాలా మామయ్యకు, డైరెక్టర్ అనిల్ రావిపూడి గారికి, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. భగవంత్ కేసరి చిత్రం ఉత్తమ చిత్రంగా ఎంపిక కావడంపై ఆ చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ.. భగవంత్ కేసరి చిత్రం అటు ప్రేక్షకాదరణ.. ఇటు అవార్డులు రెండు అందుకుందని తెలిపారు. హీరో బాలయ్య బాబు మమల్ని ఎంతో సపోర్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు. కథను నమ్మి మేము చేసిన ఈ ప్రయత్నానికి గుర్తింపు లభించటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి సినిమాను బాధ్యతగా చేస్తామని.. కానీ ఇప్పుడు అది మరింత పెరిగిందన్నారు. ఈ అవార్డు మా ఉత్సాహాన్ని పెంచిందని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ఓ బ్లాక్ బస్టర్ హిట్.

# తండ్రి పోలీస్ - ముగ్గురు కుమారులు పోలీసులుగా ఎంపిక



పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన సోదరులు (ఫైల్‌ఫోటో)

గుత్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో ఒక అరుదైన సంఘటన చోటుచేసుకుంది. తండ్రి ఆశయాలను నెరవేర్చే రీతిన, కుమారులు సైతం ఆయన దారిలోనే వెళ్లి తన తండ్రి ఆశయాలను సాధించిన గొప్ప ఘనత ఆ కుమారులకు దక్కింది. వివరాల్లోకి వెళితే...గుత్తి పట్టణంలోని జెండా వీధిలో నివాసముంటున్న మహబూబ్ దౌలా తొలుత ఏఆర్ పోలీస్ విభాగంలో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరి, ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ముగ్గురు కుమారులు మహమ్మద్‌అలీ, మహమ్మద్‌గౌస్, మహమ్మద్‌సమీర్‌లు పట్టుదలతో తాము సైతం పోలీస్ శాఖలో చేరి ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నారు. తండ్రి ఆశయ సాధనకు అనుగుణంగానే వారు శ్రమించారు. చివరకు శుక్రవారం విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఎంపిక ఫలితాల్లో ఆ ముగ్గురు సోదరులు ఉత్తీర్ణత సాధించి పోలీస్ శాఖలో ఉద్యోగాలకై ఎంపికయ్యారు. ఒకే కుటుంబంలో ముగ్గురు సోదరులు పోలీస్ శాఖలో ఏకంగా ఎంపిక కావడం గుత్తి పట్టణంలో సంచలనం సృష్టించింది.

పలువురు నిరుద్యోగులు నిరాశతో తమకు ప్రభుత్వ కొలువులు రావన్న ఆవేదనతో తమ జీవితాలను వెళ్లబుచ్చుతున్న వారు ఈ ముగ్గురు సోదరులను చూసి స్ఫూర్తిదాయకంతో పట్టుదలతో తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలంటూ పలువురు పట్టణ ప్రముఖులు సూచిస్తున్నారు. వారి ఎంపిక పట్ల పలువురు అభినందిస్తున్నారు. ప్రస్తుతం ఆ కుటుంబం ఉద్యోగరీత్యా జిల్లా కేంద్రంలో స్థిరపడింది. భవిష్యత్తులో ఆ ముగ్గురు సోదరులు పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి పదవులను చేపడతారన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# బిజెపి అడుగులకు మడుగులొత్తుతున్న డబుల్ ఇంజన్ కూటమి సర్కార్ : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ



జగ్గయ్యపేటలో జరిగిన జిల్లా సిపిఐ ద్వితీయ మహాసభలో ప్రసంగిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ.

జగ్గయ్యపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త : రాష్ట్రంలోని డబుల్ ఇంజన్ కూటమి సర్కార్ కేంద్రంలోని బిజెపి అడుగులకు మడుగులొత్తుతూ ప్రజావ్యతిరేక పరిపాలన చేస్తున్నారని భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం జరిగిన జిల్లా సిపిఐ ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత వందలాది మంది పార్టీ కార్యకర్తలు, మహిళలతో ఎర్రజెండాలు చేతపట్టి పట్టణ ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభకు జిల్లా పార్టీ కార్యదర్శి దోనెపూడి శంకర్ అధ్యక్షత వహించారు. సభలో జాతీయ నాయకులు అక్కినేని వనజ, మాజీ ఎమ్మెల్సీ జెన్ని విల్సన్, ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి పరుచూరి రాజేంద్ర, స్థానిక నేతలు అంభోజి శివాజీ, జూనెబోయిన శ్రీనివాసరావు, పోతుపాక వెంకటేశ్వర్లు, నీలకంఠ శివప్రసాద్, మెటికల శ్రీనివాసులు, మాశెట్టి రమేష్ బాబు, భోగ్యం నాగులు, మహ్మద్ అసదుల్లా, కరీం సిపిఐ కార్మిక సంఘాల నాయకులు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. ప్రజలకు ఏమాత్రం మేలు చేయలేని పార్టీ ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధిచెప్పాలన్నారు. కేంద్రం ప్రజల నడ్డివిరిచి అంబాని, ఆదానిలకు సంపదను దోచిపెడుతుందన్నారు. చిల్లర వర్తక వ్యాపారాలు, చిన్న మధ్య తరహా కుటీర పరిశ్రమలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని నిందించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆదాని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అదే బాటలో నడుతుందని ఇది సిగ్గుచేటని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంతాన్ని పారిశ్రామిక క్యారిడార్‌గా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. కొందరు మాత్రం ఆదానీ కారిడార్‌గా ప్రకటిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారంటూ విమర్శించారు.

# విద్యారంగంలో నూతన సంస్కరణలకు నారాయణ శ్రీకారం

## సాంకేతిక సహకారానికై గూగుల్ క్లౌడ్ ఇండియాతో అవగాహన ఒప్పందం



హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :విద్యారంగంలో నవ శకానికి నాంది పలికే విధంగా ఆసియాలో అతి పెద్ద విద్యాసంస్థలలో ఒకటైన నారాయణ విద్యాసంస్థ, గూగుల్ క్లౌడ్ ఇండియాతో సాంకేతిక సహకారం కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. తాజా జనరేటివ్ ఏఐ, క్లౌడ్ పరిజ్ఞానంతో విద్యారంగంలో నూతన సంస్కరణలు చేపట్టేందుకు, విద్యారంగాన్ని మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నారాయణ విద్యాసంస్థ గూగుల్ క్లౌడ్‌తో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ, అద్భుతమైన ఫలితాలు సాధించేలా విద్యను అందించడంలో ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ఒప్పందం ప్రకారం, నారాయణ సంస్థ తమ మొత్తం డిజిటల్ మౌలికసదుపాయాలను గూగుల్ క్లౌడ్ ప్లాట్‌ఫ్లామ్ (జిసిపి)తో అనుసంధానం చేయనుంది. దీనివల్ల విద్య మరింత మెరుగు పడుతుంది. ముఖ్యంగా భారత్‌లోని చిన్న పట్టణాలు, గ్రామాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా విద్య రంగంలో కొత్త ఆవిష్కరణలకు దోహదపడేలా గూగుల్ క్లౌడ్‌కి అవసరమైన సాంకేతిక సహాయాన్ని అందించనుంది. నారాయణ సంస్థ గూగుల్ క్లౌడ్ అస్టేటెడ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ జెమినీ 2.5 ప్రొ, జెమినీ ఫ్లాష్ లను వెర్టెక్స్ ఏఐ ద్వారా వినియోగించబోతున్నారు. దీని ద్వారా ప్రతి విద్యార్థి అవసరాలకు అనుగుణమైన సౌకర్యవంతమైన లెర్నింగ్ సిస్టమ్స్ అభివృద్ధి చేయబడతాయి. ప్రతి విద్యార్థి ప్రతిభ, నేర్చుకునే వేగం, విద్యాశైలి ఆధారంగా ఏఐ ఆధారిత విద్యా ప్రయాణాలు రూపొందించబడతాయి. నారాయణ సంస్థ గూగుల్ భాగస్వామ్యం, భారత విద్యా రంగాన్ని ప్రస్తుతానికి తగ్గట్టుగా కొత్త మార్గాల్లో ముందుకు తీసుకెళ్లబోతోంది. నారాయణ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ గూగుల్ క్లౌడ్ ఇండియాతో కలిసి విద్యను కొత్త దిశగా తీసుకెళ్తుంది. కొత్త ఒప్పందం ద్వారా విద్యార్థులకు వ్యక్తిగత అవసరాలపై దృష్టి పెట్టే, అందరికీ ఉపయోగపడే విధంగా ఫలితాలను ఆవిష్కరించే విద్యావిధానాలను అభివృద్ధి చేయనుంది. నారాయణ గ్రూప్ తమ డిజిటల్ వ్యవస్థను పూర్తిగా గూగుల్ క్లౌడ్ ప్లాట్‌ఫ్లామ్‌తో అనుసంధానించనుంది. దీని వల్ల నారాయణ విద్యను మరింత మెరుగుపరిచేందుకు, ప్రత్యేకించి చిన్న పట్టణాలు, గ్రామాల్లోని విద్యార్థులకు మంచి విద్య అందించేందుకు మార్గం సుగమమవుతుంది. గూగుల్ క్లౌడ్ ఆధునిక ఏఐ టెక్నాలజీతో విద్యా రంగంలో కొత్త సాధనాలు అభివృద్ధి చేయటానికి అవసరమైన సాంకేతిక మద్దతును అందిస్తుంది. నారాయణ, గూగుల్ క్లౌడ్ రూపొందించిన పెద్ద లాంగ్వేజ్ మోడల్స్ (జెమిని 2.5 ప్రో, జెమిని ఫ్లాష్) ఆధారంగా స్టూడెంట్లకు అనుగుణంగా పనిచేసే స్మార్ట్ లెర్నింగ్ టూల్స్ తయారు చేయనుంది. నారాయణ విద్యాసంస్థల అధ్యక్షుడు పునీత్ కొత్తవ మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి ప్రత్యేకం. అందుకే అతని చదువూ ప్రత్యేకంగా ఉండాలి. ఈ భాగస్వామ్యం ద్వారా నారాయణ డిజిటల్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, విద్యార్థులకి అవసరమైన విధంగా ఏఐ ద్వారా సహాయం అందించబోతున్నామన్నారు. ఈ టెక్నాలజీ అంతా నారాయణ గ్రూప్‌కి చెందిన ఎన్ లెర్న్, ఎన్ కాన్సెప్ట్ అనే డిజిటల్ ప్లాట్ ఫామ్స్ ద్వారా అందించబడతాయన్నారు.

## నీటి పన్ను బకాయిలపై వడ్డీని మాఫీ చేసిన ప్రభుత్వం

విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో నీటి పన్ను బకాయిలపై వడ్డీ రూ.85.81 కోట్లను ఒకేసారి మాఫీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భూ పరిపాలనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఎఫ్‌ఎసి) జి.జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 సంవత్సరం వరకూ సాగునీటి పన్నులకు సంబంధించిన బకాయిలపై వడ్డీని రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.గత ఏడాది రెండు తరుణాల్లో ఎదుర్కొన్న నష్టాల రీత్యా సాగునీటి పన్ను మినహాయింపును ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.ఈ క్రమంలో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆ దిశలో చర్యలు తీసుకుంటామని ఏపీ రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వాగ్దానం చేసారు.ఆ మేరకు సాగునీటి పన్నును రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## కోనలో వైభవంగా నృసింహుని స్వర్ణ గరుడోత్సవ సేవ

పెంచలకోన(రాపూరు, నెల్లూరు), ఆగస్ట్ 1, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి శుక్రవారం స్వర్ణ గరుడోత్సవ సేవ నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రంతో పాటు ఈ వారం శ్రావణ మాసం కావడంతో ఉదయం ఆదిలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు, పూలంగీ సేవ, ప్రాకారోత్సవం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఆలయం ముందు కుంకుమ పూజ నిర్వహించారు. తెల్లవారుజామున నృసింహ స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, చందనాలంకారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికింతి హోమం నిర్వహించిన అనంతరం స్వామి వారి నిత్యకళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడవాహనంపై వుంచి స్వామివారికి క్షేత్రోత్సవం నిర్వహించారు. మంగళవాయిద్యాలు, గిరిజన వాయిద్యాల మధ్య నిర్వహించిన స్వామివారి స్వర్ణ గరుడవాహన క్షేత్రోత్సవంలోపెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావల్సిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులున్నారు..స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

# టిడిపి హయాంలోనే అసలైన మద్యం అవినీతి

## - వైయస్ఆర్‌సిపి స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తరపతినిధి: సీఎం చంద్రబాబు చంద్రబాబు తన అవినీతిపై ప్రజల దృష్టిని మళ్లించేందుకే లేని లిక్కర్ స్కాంను సృష్టించారని వైయస్ఆర్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.నేరాలు,దుర్మార్గాలు చేయడం అవి ఎదుట పక్షంపై వాటిని నెట్టడం చంద్రబాబుకు అలవాటైందన్నారు.ఆయన భజన సంస్థలు వైకాంగ్రెస్ పార్టీపై విష్పచారం చేస్తున్నారని, ప్రజలు వారికి తగిన మూల్యమే చెల్లిస్తారన్నారు.విజయవాడలోని ఏసీబీ కోర్ట్ బయట మీడియాతో మాట్లాడుతూ కట్టుకథలు, పిట్టకథలతో లిక్కర్ స్కాం దర్యాప్తును రోజుకో మలుపు తిప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడో దొరికన నోట్ల కట్టలకు, లిక్కర్ స్కాంలో అక్రమ కేసులు బనాయించిన వారికి అంటగట్టి కుట్రపూరితంగా బురదచల్లే కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వంలో 2014- 19 మధ్య చేసిన అవినీతి నుంచి తప్పించుకునేందుకు, ప్రజల దృష్టిని మళ్లించేందుకు లిక్కర్ స్కాంను సృష్టించారు. ఈ స్కాంతో దుబాయ్, హైదరాబాద్‌లకు సంబంధం ఉందని, ఎన్నికల్లో ఈ డబ్బును ఖర్చు చేశారని, బంగారం కొన్నారని ఇలా నోటికి ఏది వస్తే దానిని మాట్లాడుతున్నారు. మొదట్లో మొత్తం రూ.50 వేల కోట్లు అన్నారు, తరువాత దానిని తగ్గించుకుంటూ వచ్చి ఇప్పుడు రూ.3500 కోట్లు అంటున్నారు. కనీసం ఎక్కడ స్కాం జరిగిందో, ఎలా చేశారో కూడా సిట్ అధికారులకే ఒక స్పష్టత లేదు. వైయస్ఆర్‌సీపీ హయాంలో లిక్కర్ స్కాంలో ఎక్కడ పాలసీని ఉల్లంఘించారు.

## వైభవంగా ముగిసిన అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు..

విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడ, పున్నమ్మతోటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా ముగిసాయి. ఈ మేరకు ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున శుక్రవారం తెలిపారు. చివరి రోజు 5,000 మందికి పైగా అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో పున్నమ్మతోటలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జూలై 26వ తేదీ నుంచి అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవాలను ఆగమ శాస్త్ర ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహించామని.. చివరి రోజు గురువారం మహాపూర్ణాహుతి, ఆలయప్రవేశం, మహాసంప్రోక్షణ, అక్షతారోహణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. బ్రహ్మఘోషతో కార్యక్రమం ముగిసినట్లు వివరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు విశేష హోమాలు కార్యక్రమంలో పాల్గొని.. స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించారని మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతానికి కృషిచేసిన దాతలు, టీటీడీ అర్చక స్వాములు, వేద పండితులు, సేవకులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# అపోలో యూనివర్సిటీకి అంతర్జాతీయ గుర్తింపు



చిత్తూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త: చిత్తూరు అపోలో యూనివర్సిటీకి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. అపోలో యూనివర్సిటీకి అంతర్జాతీయ స్థాయిలో ఐఎస్‌ఓ 21001:2018 సర్టిఫికేట్ జారీ అయ్యింది. చిత్తూరు అపోలో యూనివర్సిటీతో పాటు తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని అపోలో నర్సింగ్ కళాశాలకు సైతం ఈ సర్టిఫికేట్ లభించింది. ఈ సర్టిఫికేట్ విద్యాసంస్థల నిర్వహణ నాణ్యతకు సంబంధించిన అత్యంత ప్రతిష్టాత్మక గుర్తింపు. చిత్తూరు అపోలో యూనివర్సిటీ లోని డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం సర్టిఫికేట్ హ్యాండోవర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. బిఎస్ఐ ఇండియా డైరెక్టర్ ఎం.మహేష్ మల్పథక్ ఐఎస్‌ఓ 21001:2018 సర్టిఫికేట్లను యూనివర్సిటీ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ డాక్టర్ ఎం.పోతురాజు, చిత్తూరు అపోలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయంతి, చెన్నై అపోలో కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ సత్యశక్తిలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్‌భట్ మాట్లాడుతూ అపోలో యూనిర్సిటీ ఆధునిక విద్యా ప్రమాణాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించడంలో విశ్వసనీయతను చాటుకుందని, ఐఎస్‌ఓ సర్టిఫికేట్ పొందడం ద్వారా తమ విద్యా, పరిపాలన విధానాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వున్నాయని నిరూపించుకున్నామన్నారు. ప్రస్తుతం నాక్ అక్రిడిటేషన్ ప్రక్రియలో వున్నామని, వచ్చే ఏడాది జూన్ నాటికి నాక్ గుర్తింపు పొందే దిశగా కృషి చేస్తున్నామన్నారు. అపోలో నాలెడ్జ్ సిఇఒ శివరామకృష్ణన్ వర్చువల్‌గా మాట్లాడుతూ ఈ సర్టిఫికేట్ అపోలో యూనివర్సిటీకి గౌరవం మాత్రమే కాక బాధ్యతను కూడా పెంచిందన్నారు.

## టిడిపి పార్టీ వ్యక్తిగత స్వార్థాలకు వేదిక కాదు: పల్లా

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 1, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాలకొండ నియోజకవర్గ నాయకుల నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం విశాఖపట్నం పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించిన పార్టీనేతల పనితీరుపై సమీక్షా సమావేశంలో, పార్టీ కీలక కార్యక్రమాలపై నేతల ప్రవర్తనను ఆయన తీవ్రంగా విమర్శించారు. టీడీపీ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు "సుపరిపాలనతొలి అడుగు" వంటి కార్యక్రమాల్లో పాలకొండ నేతల నిర్లక్ష్యం వ్యవహరించారని పల్లా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత స్వార్థం కోసం గ్రూప్ రాజకీయాలు చేస్తే, అధినాయకత్వం కఠిన చర్యలు తీసుకొంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ వ్యక్తిగత స్వార్థాలకు వేదిక కాదని, ఇది కార్యకర్తల పార్టీ.. ప్రతి ఒక్కరు పార్టీ విధానాల్ని గౌరవిస్తూ, సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ఇన్చార్జి పాలకొండ ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతాన్నికి కృషి చేయాలని ఆదేశించారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా అన్నదాతా సుఖీభవ

## - పిఎం కిసాన్ పథకం అమలు - కలెక్టర్ ఆనంద్



నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 1, ప్రభాతవార్త మన జిల్లాలో అన్నదాత సుఖీభవ మొదటి విడతలో మొత్తం 1,95,866 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం 97.933 కోట్లు రూపాయలు ఆర్థిక సహాయం లభించనుందని తెలిపారు. అదే విధంగా పి యం కిసాన్ 20వ విడత కింద జిల్లా వ్యాప్తంగా 1,68,350 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున 33.67 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం లభించనుందన్నారు. ఈ పథకం రాష్ట్ర స్థాయి ప్రారంభ కార్యక్రమం ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని దర్శి నియోజకవర్గం పరిధిలోని ఈస్ట్ వీరయ్యపాలెం గ్రామంలో ఆగస్టు 2న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగనుందని, అలాగే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు మరియు అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఈ కార్యక్రమం జరగనుందని వివరించారు. అలాగే జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ఆగస్టు 2న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు వారణాసిలో ఉదయం 11 నుండి 12 గంటల మధ్య ప్రారంభించనున్నారని తెలిపారు. దీనిద్వారా సాగుదారుల కుటుంబాలు అనగా స్వంతంగా సాగు భూమిని కలిగిన రైతు కుటుంబాలు మరియు ఆర్ఓఎఫ్ఆర్ భూములు సాగుచేసే కుటుంబాలకు రూ.20,000 వార్షికంగా ప్రయోజనం లభిస్తుంది.

ఇందులో రూ.6,000 కేంద్ర ప్రభుత్వం నుండి పీఎం కిసాన్ పథకం ద్వారా, రూ 14000 రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లభిస్తుందని తెలిపారు. ఈ విడతలో ప్రతి రైతుకు ఏడిఎస్‌బి కింద 5 వేలు, పీఎం కిసాన్ కింద 2 వేలు కలిపి మొత్తం 7 వేల ఆర్థిక సహాయం లభిస్తుందని తెలిపారు. ఒకవేళ ఈ విడత లో అర్హత కల్గిన రైతులు ఆర్థిక సహాయం పొందనట్లయితే మీ సమీపంలో ఉన్న రైతు సేవకేంద్రము ను సంప్రదించి అవసరం అయిన పత్రాలు సమర్పిస్తే మలివిడత లో మొత్తం పొందవచ్చునని వివరించారు. అలాగే 2025 - 26 సంవత్సరానికి సంబంధించిన నియోజకవర్గాల వారీగా, అన్నదాత సుఖీభవ -మొదటి విడత మరియు పీఎం కిసాన్ 20వ విడత లబ్ధిదారుల వివరాలను పట్టిక ద్వారా అందజేయడమైనది.

## సచివాలయంలో ఆగస్టు 10 నుంచి ప్లాస్టిక్‌బాటిళ్ల నిషేధం

విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ సచివాలయంలో ఆగస్టు 10 నుంచి ప్లాస్టిక్ బాటిళ్ల నిషేధాన్ని విధించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఒక్కో స్టీల్ వాటర్ బాటిల్ సచివాలయంలోని ఉద్యోగులందరికి ఇస్తామని ప్రకటించింది. అన్ని శాఖలకు రీ యూజబుల్ బాటిళ్లు అందిస్తామని తెలిపింది. సచివాలయానికి ఎవరు కూడా బయట నుంచి వాటర్ బాటిళ్లు తేకూడదని స్పష్టం చేసింది.గతంలో సీఎం చంద్రబాబు సే నో..టు ప్లాస్టిక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ఉద్దేశం ఏపీలోని ముఖ్య నగరాలను ప్లాస్టిక్ రహితంగా మార్చాలన్నది. అయితే ఈ కార్యక్రమం పూర్తిగా కార్యరూపం దాల్చకపోవడంతో సే నో..టు ప్లాస్టిక్ అనేది కేవలం నినాదంగానే మిగిలిపోయింది.ప్లాస్టిక్ నిషేధంపై ఏపీ ప్రభుత్వం తనదైన రీతిలో కొత్త కార్యచరణ మొదలుపెట్టింది. ఇంట గెలిచి రచ్చ గెలవాలి అన్న తీరులో ప్లాస్టిక్ నిషేధాన్ని ఏపీ సచివాలయం నుంచి మొదలుపెట్టనుంది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిర్మూలించాలన్న ఆదేశాలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. ఏపీ సచివాలయంలో ప్లాస్టిక్ బాటిళ్లను నిషేధిస్తూ.. తీసుకున్న నిర్ణయం చూస్తుంటే మరోసారి ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధానికి శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం.

## వైకాంగ్రెస్ నేత జగన్ పట్ల సిఎం చంద్రబాబు సంయమనం పాటిస్తున్నారు

### - బిజెపి ఎంపి సిఎం రమేష్

విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:సీఎం చంద్రబాబును,ఎన్డీఏ ప్రభుత్వాన్నివిమర్శించే నైతిక హక్కు వైకాంగ్రెస్ పార్టీ నేత జగన్‌కు లేదని భారతీయ జనతాపార్టీ ఎంపీ సిఎం రమేష్‌చంద్రబాబు జగన్ లాంటి కక్ష సాధింపు వ్యక్తిత్వం కాదన్నారు. ఏపీలో కక్ష సాధింపు సంస్కృతి తెచ్చిందే జగన్ అని విమర్శించారు. వైకాంగ్రెస్‌పార్టీ కక్ష సాధింపు జాబితా పంపుతానని,జగన్ చదువుకోవాలని ఎద్దేవా చేశారు. 'చంద్రబాబు సంయమనం వల్లే జగన్ ఇంకా రోడ్లపై తిరుగుతున్నారు. పెద్దిరెడ్డిపై సిఎంకు కక్షసాధింపు ఉంటే ఎప్పుడో చర్యలుండేవి. ఆయన కేవలం రాష్ట్రం మంచి కోసమే ఆలోచిస్తున్నారు. జగన్ రాకముందు రాష్ట్రంలో కక్షసాధింపులు లేవు.వైకాపా పాలనలో కూటమి నాయకులు,కార్యకర్తలను ఇబ్బంది పెట్టారు. చంద్రబాబు,పవన్‌ను బయటకు రాకుండా అడ్డుకున్నారు. వైకాపా నాయకులు స్వేచ్ఛగా తిరుగుతున్నారంటే సిఎం పిలుపే కారణం.వైకాపా హయాంలో జరిగిన ప్రతి అవినీతిపై సిఎం చంద్రబాబు విచారణ జరిపించాలి. రాష్ట్రంలో పోలీసు సిబ్బంది సరిపోకపోతే సిబీఐ,ఈడీ సహకారం కోరతాం.

## మెట్టప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం : మంత్రి ఆనం

ఆత్మకూరు (నెల్లూరు), ఆగస్ట్ 1, ప్రభాతవార్త : మెట్టప్రాంత నిరుద్యోగ యువతకు మంచి భవిషనయత్‌ను అందించి ఈప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు వేయడమే లక్ష్యంగా మెగా జాబ్‌మేళాను నిర్వహించామని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి ఆనం సారధ్యంలో మెగా జాబ్‌మేళాను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి , జిల్లా కలెక్టర్ ఆనంద్ జ్యోతి ప్రజ్వలనతో జాబ్‌మేళాను ప్రారంభించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ కెంపెనీల చుట్టూ తిరగకుండా కంపెనీలే మనముందుకొచ్చి ఉద్యోగాలి చ్చేలా మెగా జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టామని, ఇంతటి గొప్ప సువర్ణ అవకాశాన్ని నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకోవాల న్నారు. జిల్లాలో ఇంత పెద్ద జాబ్‌మేళా గతంలో ఎప్పుడూ జరగలేదని, ఆత్మకూరు చరిత్రలో నిలిచేలా మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేశామన్నారు. రెండు రోజులపాటు ఈ జాబ్‌మేళా ను నిర్వహిస్తామన్నా రు. సుమారు 90 కిపైగా రాష్ట్ర, జాతీయ స్థాయి కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నాయని, సుమారు 3వేలకు పైగా యువతీ యువకులు రిజిస్ట్రేషన్లు చేసుకొని జాబ్‌మేళాలో పాల్గొంటున్నార న్నారు. నిర్దిష్ట ప్రక్రియల మేరకు ఎంపికలు నిర్వహి స్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్, స్పాట్ రిజిస్ట్రేషన్‌లు, విద్యార్హతల పరిశీలన, కంపెనీల ఎంపిక, ఇంటర్వ్యూలు, స్పాట్ అపాయింట్‌మెం ట్‌లు వంటి దశల వారీగా ఎంపిక పూర్తిచేస్తున్నార న్నారు. మెట్ట ప్రాత నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తు కోసం గుండ్రా సతీష్‌రెడ్డి సంపూర్ణ సహకారంతో జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. జాబ్‌మేళాకఉ వచ్చిన ప్రతి ఒక్కరికి ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గొప్ప సంకల్పంతో ఈ జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టారన్నారు. పదేపదే జాబ్‌మేళాపై తనతో మాట్లాడుతూ ఎక్కువ కంపెనీలు వచ్చేలా కృషి చేశారని, అధికారులు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహించి అందరిని సమన్వయం చేసుకుంటూ అన్నీ తానై ముందఉకు నడిపించారన్నారు. నిరుద్యోగ యువత అందరూ మన ఇంటి ముందుకు వచ్చిన ఉద్యోగాలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్ పొందాలని పిలుపునిచ్చారు. సుమారు 30కిపైగా కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొంటున్నాయని ప్రతి ఒక్కరూ ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## తప్పుచేస్తే ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందే:మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

కొలిమిగుండ్ల, ఆగస్టు 1, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండల కేంద్రంలో గత బుధవారం శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయ పునఃప్రతిష్ఠోత్సవాల సందర్భంగా విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కాన్సిస్టేబుల్‌పై మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సమీప బంధువు బీసీ మదనభూపాల్‌రెడ్డి చేయిచేసుకున్న విషయం విధితమే. విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై చేయిచేసుకోవడం తన బంధువైనా తమ్ముడైనా ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు జరగడానికి ఏమాత్రం తావు లేదన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి తమ తమ్ముడైనా మరేవరైనా తప్పుచేసిన వ్యక్తిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**బాపట్ల, ఆగస్టు1,ప్రభాతవార్త:** అర్హులైన లబ్ధిదారులందరికీ ఎన్టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయటం జరిగిందని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ



అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు నూతన పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అధికారులు నిబ్బతతో పనిచేసి అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, యలమంద, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్‌యులో మహిళల హక్కులపై అవగాహన సదస్సు

**తాడేపల్లి, ఆగస్టు 1,ప్రభాతవార్త :** భారత దేశంలో మహిళల హక్కులను బలోపేతం చేయడం దేశ పురోగతి సాధించవచ్చుని కెఎల్‌యు న్యాయ కళాశాల అధ్యాపకురాలు



డాక్టర్ మెగా ఊజా అన్నారు. మహిళా సాధికారతకు ఎదురవుతున్న సవాళ్ళను అధిగమించి ముందుకు సాగే మార్గాన్ని అన్వేషించడానికి అందరూ ముందుకు రావాలని ఆమె కోరారు. కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని రోజ్ హాల్లో శుక్రవారం జరిగిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో మహిళల హక్కులు విధాన సంస్కరణలు, అట్టడుగు స్థాయి క్రియాశీలత, న్యాయపరమైన జోక్యం వంటి పలు అంశాల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య, పూర్వ విద్యార్థుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని, కెఎల్ న్యాయకళాశాల విభాగాధిపతి డాక్టర్ పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### ఎస్సీ, ఎస్టి,బీసీ గురుకుల హాస్టల్లో

## కనీస వసతులు కల్పించాలి

**బాపట్ల, ఆగస్టు1,ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టి బీసీ గురుకుల హాస్టల్లో కనీస వసతులు లేవని విద్యార్థులు అవస్థలు పడుతున్నారని బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం అధ్యక్షుడు యాల్లావల సోహిత్ యాదవ్ అన్నారు. శుక్రవారం బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టి బీసీ గురుకుల హాస్టల్లను సందర్శించి హాస్టల్స్లో ఉన్న సమస్యలను పిల్లల పడుతున్న ఇబ్బందులను అన్ని సేకరించి జిల్లా విద్యార్థి విభాగం తరపున జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల పట్టణంలోని ఎస్సీ ఎస్టీ వివేకానంద కాలనీలో ఉన్న హాస్టల్లో కనీసం బాత్రూమ్స్ కూడా లేని పరిస్థితి 30 మంది పిల్లలకు ఒక కేజీ బంగాళదుంప కూర వండి పెడుతున్నారని వాళ్ల అక్కడ ఉండే ఆహారం తినలేక వాళ్లే సొంతగా రూముల్లో అన్నం వండుకొని కూరలు కొనుక్కుని తింటున్నారన్నారు. పాతబడ్డ బిల్డింగ్, కనీసం ఉన్న పిల్లల్ని పట్టించుకోని వార్డెన్ బాత్రూం లేక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే స్టువర్టుపురం ఉన్న ఎస్టీ గురుకుల పాఠశాలలో కూడా కుళ్ళిపోయిన కూరగాయలతో వంట వండుతున్నారన్నారు. నిజాంపట్నం లో ఉన్న కస్తూరిబాయ్ గురుకుల పాఠశాలలో వంద మంది పిల్లలు ఉంటే 200 మంది పిల్లల కింద లెక్క చెబుతున్నారు తాగునీరు లేక ట్యాపుల్లో వాటర్ పట్టుకుని తాగుతున్నారు బిల్డింగ్ హెచ్చి ఊడిపోతుందని వైఎస్ఆర్సిపి గవర్నమెంట్ లో శాంక్షన్ అయిన బిల్డింగ్ అయిపోయిన పిల్లలు అక్కడ ఉండలేక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. పర్చూరు లో ఉన్న ఎస్టీ హాస్టల్లో కూడా ఇదే పరిస్థితి బిల్డింగ్ పాత పడి శిథిలావస్థలో ఉందని ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళటం జరిగిందన్నారు. బాపట్ల జిల్లాలో ఉన్న అన్ని హాస్టల్లో పరిస్థితులను వెంటనే పరిష్కరించి పిల్లలకు ఇబ్బంది లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ షేక్ పెర్వెజ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మార్చువారిపు రవికుమార్ రేపల్లె నియోజకవర్గం అధ్యక్షులు వైసీం పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు కాకి లక్ష్మణ్. జిల్లా విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ఆటో మ్యూటేషన్ ద్వారా ప్రజలకు సమయం, ఖర్చులు ఆదా

**గుంటూరు తూర్పు, ఆగస్టు 1 (ప్రభాతవార్త) :** రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్తులకు ఆటో మ్యూటేషన్ అమలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమయం, ఖర్చులు ఆదా చేస్తుందని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం జిల్లా రిజిస్ట్రార్ డి.శైలజ, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ చల్లా ఓబులేసులతో కలిసి నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తులకు ఆటో మ్యూటేషన్ అమలు ప్రక్రియని నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 1నుండి రాష్ట్రంలోని 17కార్పొరేషన్లలో ఆస్తులకు ఆటో మ్యూటేషన్‌ని



అమలు చేస్తుందన్నారు. ఆస్తులకు ఆటోమ్యుటేషన్ విధానంలో మునిసిపల్ ఈఆర్పీలోని వివరాలు, రిజిస్ట్రేషన్ శాఖలోని వివరాలతో సరిపోయినవారికి వేగంగా మ్యూటేషన్ జరుగుతుందని, ఆస్తులు అమ్మే వారి డాక్యుమెంట్‌లో నూతన డోర్ నెంబర్ ఉన్న ఎడల టెక్నికల్ ఎర్రర్ వస్తుందన్నారు. సదరు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలన్నారు. తొలి దశలో ఈ ప్రక్రియ చేపట్టడానికి కొంత సమయం పట్టినప్పటికీ వారం రోజుల్లో వేగం పుంజుకుంటుందన్నారు. రిజిస్ట్రేషన్ ఆస్తులు మ్యుటేషన్ కోసం జిఎంసికి వచ్చే అవసరం ఉండదని, సమయం ఖర్చులు కూడా ఆదా అవుతుందన్నారు. పన్ను విధింపు నుండి తప్పించుకునే అవకాశం లేకపోవడం వలన జిఎంసిసి కూడా ఉపయోగంగా ఉంటుందని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ గోపాల్ పాల్గొన్నారు.

## అభాగ్యులకు ఆర్థిక అండ సామాజిక పింఛన్లు


**గుంటూరు తూర్పు, ఆగస్టు 1,(ప్రభాతవార్త) :** వృద్ధాప్యంలో ఎవరిపైనా ఆధారపడకుండా మీ ఆర్థిక అవసరాలకు అండగా నిలిచేందుకు పింఛన్ల అందిస్తోన్న ఘనత సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వానికే దక్కుతుందని తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. తూర్పు నియోజకవర్గంలో నూతనంగా మంజూరైన స్పౌజ్ పింఛన్లను శుక్రవారం ఎనిమిదో వార్డుల్లో కాపు కళ్యాణ మండపంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షమ్రం, అభివృద్ధికి కట్టుబడి ఉందని చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్ళలో



రూ.1000పెన్షన్ పెంచితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.1000ఒకేసారి పెంచినట్లు తెలిపారు. గతంలో పించన్ తీసుకునే వారు మరణిస్తే ఇక కుటుంబానికి ఆసరా ఉండేది కాదని, తమ ప్రభుత్వంలో పింఛన్ తీసుకుంటూ ఎవరైనా మరణిస్తే వారి భాగస్వామినికి పింఛన్ ఇచ్చే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. వృద్ధులు, వితంతువులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు, పూర్తిగా వికలాంగులకు రూ.10వేలు చొప్పున అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్స్ ఇద్రి ధనలక్ష్మీ, ఎల్లావుల అశోక్, జాగలమూడి శ్రీనివాసరావు, జ్యోతుల జస్వంత్, జాడ సురేష్, అంకమ్మరావు, రబ్బాని, బట్ట రాజా, పెనుగొండ భాస్కర్, అల్లం బాజీ, సలీం, మాదాసు శేఖర్, ఐల శ్రీనివాసరావు, కొలగాని సుబ్బారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే ఆస్తి పన్ను లో యజమాని పేరు మార్పు : కమిషనర్ అలీం బాషా

**మంగళగిరి, ఆగస్టు 01, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వారు రిజిస్ట్రేషన్ విధానాలలో మార్పు సులభతరం చేస్తూ నూతనంగా ప్రవేశపెట్టిన ఆటో



మ్యూటేషన్ ద్వారా తక్కువ సమయంలో సులువుగా ఆస్తి పన్ను లో యజమాని పేరు మార్పులు చేయించుకోవచ్చని కమీషనర్ అలీం బాషా తెలిపారు. మంగళగిరి పట్టణంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన ఆటో మ్యూటేషన్ ప్రక్రియ విధానాన్ని శుక్రవారం కమీషనర్ అలీం బాషా, జాయింట్ సబ్ రిజిస్టర్ కె. బాల గురవయ్య పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కమీషనర్ అలీం బాషా మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పురపాలక, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలు సమన్వ యంతో ఏర్పాటు చేసిన ఆటో మ్యూటేషన్ సేవలు ఆగస్టు ఒకటి నుండి నుండి అమలులోకి వచ్చాయన్నారు. మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి లో లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఈ సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. గతంలో అమ్మిన , కొన్న వారి పేర్లు మార్చుకునేందుకు నగర పాలక సంస్థ కార్యాలయానికి, రిజిస్ట్రేషన్ ఆఫీసులకు తిరగవలసిన పరిస్థితి ఉండేదని, కాని ఈ ఆటో మ్యూటషన్ ద్వారా రిజిస్ట్రేషన్ తరువాత ఆస్తి వివరాలు, పన్నుల నమోదు, ప్రాపర్టీ టాక్స్ ల రికార్డులో నిమిషాల వ్యవధి లో మార్పులు చేసుకోవచ్చన్నారు. ఈ నూతన విధానాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగ పరచుకొనవలసినదిగా కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమం లో సబ్ రిజిస్ట్రార్ కె బాల గురవయ్య ,రెవెన్యూ అధికారి మురళీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## స్టేట్ లెవల్ బాడ్మింటన్ విన్నర్ ఎస్ఆర్ఎం మోహిత్

**మంగళగిరి, ఆగస్టు 1, ప్రభాతవార్త :** తిరుపతిలో శుక్రవారంతో ముగిసిన రాష్ట్రస్థాయి సీనియర్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థి కె. మోహిత్ విన్నర్ గానిలిచారు. వర్సిటీలో బీబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న మోహిత్ ఇప్పటికే నాలుగైదు సార్లు రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలకు హాజరయ్యారు. తిరుపతిలో జరిగిన యోనిక్స్ సన్రైజ్ స్టేట్ లెవల్ ఛాంపియన్ షిప్ పోటీల్లోనూ మెన్ సింగిల్స్ విన్నర్ గా నిలిచాడు. చిత్తూరు జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల




నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు హాజరయ్యారు. గురువారం సాయంత్రం జరిగిన మెన్స్ ఫైనల్ పోరులో అనిష్ డానీపై మోహిత్ ఘన విజయం సాధించి విన్నర్స్ కప్ ను చేజిక్కించుకున్నాడు. రాష్ట్రస్థాయి బాడ్మింటన్ విన్నర్గా నిలిచిన మోహిత్ను యూనివర్సిటీ యాజమాన్యం అభినందించింది.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

సత్తెనపల్లి టౌన్, ఆగస్టు 1,ప్రభాతవార్త : ఇంటి ఇంటికి వెళ్లి వృద్ధులకు దివ్యాంగులకు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన సత్తెనపల్లి శాసనసభ్యులుకన్నా లక్ష్మీనారాయణ సత్తెనపల్లి నియోజకవర్గంలో శుక్రవారం ప్రారంభమైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం



కట్టుబడి ఉందని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందిరాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ముప్పాళ్ళమండలం రామకృష్ణా పురం గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన నియోజకవర్గ శాసన సభ్యులుకన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు పంపిణీ

**మంగళగిరి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో లోకేష్ బాబు స్పూర్తితో 30వ వార్డు 146బూతు పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్‌తో పాటు కొత్తగా విడుదలైన వితంతువు పెన్షన్ లు సచివాలయం సిబ్బంది తో కలిసి పెన్షన్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అధికారుల సమన్వయంతో ఒకటో తేదీనే పూర్తిగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. పెన్షన్ల పంపిణీకి సహకరించిన సచివాలయం ఉద్యోగులకు ఈ సందర్భంగా అభినందనలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ టిడిపి కార్యదర్శి భైరబోయిన శ్రీనివాస్, 30 వ వార్డు టిడిపి అధ్యక్షులు భైరబోయిన శివశంకర్, 30 వ వార్డు ప్రధాన కార్యదర్శి కాకర్ల సుబ్బారావు పాల్గొన్నారు.

## ఆశ్లీల వోటీటీలను కేంద్రం నియంత్రించాలి : దర్శకుడు దిలీప్ రాజా

**తెనాలి టౌన్ ఆగస్టు1,(ప్రభాతవార్త):** దేశ వ్యాప్తంగా ఆశ్లీల కంటెంటుకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన వోటీటీ లన్నిటిని కేంద్రం నిషేదించాల్సి ఉందేనని కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డ్ మాజీ సభ్యులు, సినీదర్శకుడు దిలీప్ రాజా డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిషేధించిన 24 వోటీటీ లు మాత్రమే కాదని విచ్చలవిడిగా మరెన్నో ఉన్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ఖిమా ఏపిఖి సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ మోబైల్లో ఖిఏఐఖి అమ్మాయిల రెచ్చగొట్టే సెక్స్ వ్యాఖ్యలు దూమారం రేపుతున్న నేపథ్యంలో వీటిపై దృష్టి పెట్టాల్సిందిగా కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ కు ఖిమా ఏపిఖి తరపున లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసెందుకు తీర్మానాన్ని సమావేశంలో ఆమోద్నించి న్నట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్రం నిషేదించిన ఆశ్లీల కంటెంట్ వోటీటీ ల్లో " హాట్ ఎక్స్ విఐపి, ఉల్లు, అడ్డా టీవీ, షో ఎక్స్, వావ్ ఎంటర్‌టైన్‌మ్నెట్, బ్లూమెక్స్, బిగ్ షాట్స్, ప్రధ్నానగా వున్నాయని ఆయన వివరించారు. మైనారిటీ నిండని బాల్యం పై ఆశ్లీల వోటీటీ ల ప్రభావం మిస్సైల్ కన్నా తీవ్రంగా పడిందని దిలీప్ రాజా వాపోయారు. ఇప్పటికే సెల్‌ఫోన్‌లో వస్తున్న పోర్న్ చిత్రాలను చూస్తున్న పిల్లల భవిష్యత్తు ప్రమాదకరంగా మారే సూచనలున్నాయని ఆయన ఆందోళన వ్యక్త చేశారు . ఈ నేపథ్యంలో కేంద్రం తల్లితండ్రుల మనసుతో ఆలోచించి ఒక భాధ్యతగా తగిన కఠిన నిర్ణయాలను అమలు చేయవలసిందిగా కేంద్ర సమాచార ప్రసార శాఖను కోరినట్లుగా ఆయన చెప్పారు. మరో దర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ముంబై కేంద్రంగా ఆశ్లీల చిత్రాలను



ప్రసారం చేస్తున్న గులాబ్ యాప్, కంగన్ యాప్, బుల్ యాప్, జాల్వా యాప్, హల్చల్ యాప్ లన్నిటినీ కేంద్రం నిషేదించాల్సి న అవస్సర ఉందని ఆయన అభిప్రాయం వ్యక్త చేశారు .ఇలాంటి యాప్ లను డౌన్ లోడ్ చేసుకుని అరచేతిలో ఆశ్లీలం చూస్తున్న 15 సంవత్సరాలలోపు పిల్లలు దేశలో కోట్లలో ఉండటం బాధాకరమని ఆయనతెలిపారు. ఈ సమావేశంలో ప్రొడక్షన్ మేనేజర్ మంచాల విజయ్ కిషోర్ బాబు తదితర మా ఏపి సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ముప్పాళ్ళ ఆగస్టు1,ప్రభాతవార్త :** ముప్పాళ్ళ మండలంలోని దమ్మాలపాడు గ్రామం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ యాప్‌లో స్వయంగా నమోదు చేసిన ,వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించిన శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణరానున్న నాలుగు సంవత్సరాల్లో



పాల్గొన్నారు. దమ్మాలపాడు గ్రామంలో 26 లక్షల 50 వేల రూపాయలతో నూతనంగా నిర్వహించిన అంతర్గత డ్రైనేజీలను ప్రారంభించారు. ప్రజలకు సుపరిపాలన అందించటమే మా లక్ష్యం. గ్రామాలను అభివృద్ధి చేయటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం మొదటి ఏడాదిలోనే దమ్మాలపాడు గ్రామంలో 94 లక్షల రూపాయల అభివృద్ధి చేసుకున్నాంఇంటి ఇంటికి వెళ్లి ప్రజలతో నేరుగా చర్చించి పథకాల గురించి తెలుసుకున్న కన్నాప్రజలకు పథకాలు అందుతున్నాయా లేదా అనే దానిపై అధికారులు దృష్టి పెట్టాలి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏ కష్టం రాకుండా ముఖ్యమంత్రి వర్యులునారా చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారుసంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ప్రజలకు స్వయంగా వివరించిన శాసన సభ్యులు కన్నా ప్రతి ఇంటిలో సమస్యలు తెలుసుకొని, వాటిని మైతెలుగుదేశం మరింత నిధులు తీసుకువచ్చి సత్తెనపల్లి అభివృద్ధి పథంలో నిలపడమే లక్ష్యంగా పని చేస్తామన్న శాసన సభ్యులు కన్నా గత ప్రభుత్వంలో అమ్మ ఒడి అందరికీ ఇస్తామని చెప్పి మోసం చేసి ఒకరికే పరిమితం చేశారు. కూటమి ప్రభుత్వం లో సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదికూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం, దీపం పథకం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ యువతకు ఉద్యోగాలు హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వంరానున్న రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలోనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండలగ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సమూహిక వరలక్ష్మీ వ్రతం

**సత్తెనపల్లి టౌన్ (ఆగస్ట్ 1ప్రభాతవార్త)** సత్తెనపల్లిపట్టణంలోని శ్రావణ



శుక్రవారం సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ వ్రతములో పాఠశాలలోని మహిళా ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లులు ఉన్నారు. ఈ కార్యక్ర మములో పాఠశాల అధ్యక్షులు దేవరశెట్టి రవికుమార్, కార్యదర్శి చలువాది చిన్న సత్య నారాయణ, రాష్ట్ర సంస్కృతీ బోధ ప్రముఖ్అబ్బూరి సత్య నారాయణ, తొమ్మండ్రు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. మన సంస్కృతీ, సంప్రదాయములు, ఆచార వ్యవహారములు, ఆధ్యాత్మిక భావనలను నేటితరానికి అంద జేయుటకుఈ కార్యక్రమము దోహదపడుతుందని పాఠశాల ప్రధానాచార్యులు ధనలక్ష్మి తెలిపారు. తదితరులు పాల్గొన్నారు

## మేడ్‌లో ఘనంగా వర్ల రామయ్య జన్మదిన వేడుకలు

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 1,ప్రభాతవార్త :** మేడ్ సారధ్యంలో తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ కార్యదర్శి వర్లరామయ్య 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్ రాష్ట్ర నాయకత్వం గజమాల, దుశ్శాలువాలతో సన్మానం చేసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ దళిత ఆత్మగౌరవ సూచిక, గౌరవ సలహాదారులుగా మేడ్‌కు కొండంత అండగా, తాను నమ్మిన తెలుగుదేశం కొరకు నిరంతరం శ్రమించే నిత్య కృషివలుడు తనను నమ్మినవారి పక్షాన నిలిచే వ్యక్తి వర్ల రామయ్య అని అన్నారు. దళిత ఉద్యోగుల సమస్యలు అనేక సమయాల్లో పరిష్కారం చేసిన నేను ఉన్న మీకు అని భరోసా ఇచ్చిన గొప్ప మానవతావాది అని మేడ్‌కు అన్ని సందర్భాల్లో చేదోడు వాదోడుగా ఉన్న వర్ల రామయ్య నిండూ నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఇంకా ఉన్నతస్థాయిలో ఆయన ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మేడ్ వ్యవస్థాపకులు శృంగారపాటి శ్యామ్‌సుందర్, కోశాధికారి కుక్కమళ్ళ సంజీవ్, రావెల నల్లయ్య, ఏకుల సుబ్రహ్మణ్యం, గొడుగునూరి బాబు, పినపాటి ఆనంద్, మన్మథరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ శుక్రవారం విశిష్ట పూజా

సత్తెనపల్లి టౌన్ (ఆగస్టు 1ప్రభాతవార్త) సత్తెనపల్లిపట్టణంలోని రెండు వాశ్రావణ శుక్రవారం సందర్భంగాశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం అలంకరణ మహారాష్ట్ర



వీధిలోని శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవస్థానంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారు ఆలయ అర్చక స్వామి వేదాంతం .విజయ నర సింహాచార్యులు ఆధ్వర్యంలో గజవల్లి. బాజీ నాయనా దంపతుల సహకారంతో ఆలయ అభివృద్ధి కమిటీ వారుకార్యక్రమాలు నిర్వహించడం జరిగింది భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు .

## కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్‌లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతుంది

### దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి

**కొల్లిపర, ఆగష్టు 1 ప్రభాతవార్త:** పేద ప్రజలను ఆదుకోవాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో సూపర్‌సిక్స్ లో ఇచ్చిన హామీలన్నీ



నెరవేర్చుతుందని దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వల్లభాపురంలో స్పౌజ్ కేటగిరీ పెన్షన్లను ఆయన టీడీపీ నాయకులతో కలసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ పెన్షన్లు తీసుకుంటూ భర్త చనిపోతే వారి భార్యలకు ప్రభుత్వం పింఛన్ మంజూరు చేయటం జరిగిందని చెబుతూ ప్రతి నెలా వారికి రూ.4 వేలు పెన్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్, సర్పంచ్ వల్లభాపురం నిర్మల, ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి, నీటి సంఘం అద్యక్షుడు బొట్టా శ్రీరాములరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పద్మావతి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్వమిత్ర సర్వేకు ప్రజలు సహకరించాలి

### డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్

**కొల్లివర, అగష్టు 1 ప్రభాతవార్త:** స్వమిత్ర సర్వేకు ప్రజలు సహకరించాలని డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పిడపర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గ్రామ సర్పంచ్ రత్నబాబు అధ్యక్షతన జరిగిన సభలో భార్గవ్ మాట్లాడుతూ స్వమిత్ర సర్వేతో



పంచాయతీలకు సంభందించిన ఆస్తుల విషయంలో స్పష్టత రానున్నట్లు చెప్పారు. ప్రజలకు కూడా స్థలాలపై యాజమాన్య హక్కులు కల్పించేందుకు గ్రామాల్లో సర్వే నిర్వహించ నున్నట్లు చెప్పారు. స్వమిత్ర సర్వే గ్రామాల్లో ఇప్పటికే ప్రారంభించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖాధికారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్‌లో ఘనంగా వర్ల రామయ్య జన్మదిన వేడుకలు

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 1,ప్రభాతవార్త :** మేడ్ సారధ్యంలో తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ కార్యదర్శి వర్లరామయ్య 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్ రాష్ట్ర నాయకత్వం గజమాల, దుశ్శాలువాలతో సన్మానం చేసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ దళిత ఆత్మగౌరవ సూచిక, గౌరవ సలహాదారులుగా మేడ్‌కు కొండంత అండగా, తాను నమ్మిన తెలుగుదేశం కొరకు నిరంతరం శ్రమించే నిత్య కృషివలుడు తనను నమ్మినవారి పక్షాన నిలిచే వ్యక్తి వర్ల రామయ్య అని అన్నారు. దళిత ఉద్యోగుల సమస్యలు అనేక సమయాల్లో పరిష్కారం చేసిన నేను ఉన్న మీకు అని భరోసా ఇచ్చిన గొప్ప మానవతావాది అని మేడ్‌కు అన్ని సందర్భాల్లో చేదోడు వాదోడుగా ఉన్న వర్ల రామయ్య నిండూ నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఇంకా ఉన్నతస్థాయిలో ఆయన ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మేడ్ వ్యవస్థాపకులు శృంగారపాటి శ్యామ్‌సుందర్, కోశాధికారి కుక్కమళ్ళ సంజీవ్, రావెల నల్లయ్య, ఏకుల సుబ్రహ్మణ్యం, గొడుగునూరి బాబు, పినపాటి ఆనంద్, మన్మథరావు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో ఇబ్బందులుంటే నేరుగా తెలపండి : మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, ఆగస్టు 1,ప్రభాతవార్త:** నగరంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులునన తనకు నేరుగా తెలుపమని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సిబ్బందితో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఎంజిరోడ్, ఎన్టీఆర్ సర్కిల్, పటమట, బెంజి సర్కిల్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. ప్రతి రోజు వ్యర్థాలు సేకరించే సమయంలో ఏమన్నా ఇబ్బందులు కలుగుతున్నాయా, పనిముట్లు, తోపుడుబండ్లు సరైనవి ఉన్నాయా అనే విషయాలపై పారిశుద్ధ్య కార్మికులను అడిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థ సేకరణలో తడి చెత్త, హానికారక వ్యర్థాలను విడివిడిగా సేకరించాలని, ఇంటి వద్దనే వ్యర్థాలను విభజించిపెట్టాలని నగర ప్రజలకు తెలియపర్చాలన్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఎటువంటి సౌకర్యాలు కావాలన్నా తాము వెనకాడబోమని వాటిని కలుగచేస్తామని స్పష్టం చేశారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

## శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారికి విశేష కుంకుమార్చనలు



**గుంటూరు కల్చరల్,ఆగష్టు1,ప్రభాతవార్త :** స్థానిక సిద్దార్థ నగర్ 11వ లైనులోని శ్రీకనకమహాలక్ష్మీ మందిరం వ్యవస్థాపకులు ఘంటసాల విజయస్వామి ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం విశేష కుంకుమార్చనలు పండితుల వేదమంత్రాల నడుమ అమ్మవారికి ప్రత్యేకాలంకరణ, సువాసినులచే కుంకుమార్చనలు విశేషంగా నిర్వహించి, ప్రత్యేక హారతి,మంత్రపుష్పం అనంతరం విశేషంగా పాల్గొన్న భక్తులు మహిళలకు తీర్థప్రసాదాలను అందించారు.

గుంటూరు వార్త



## పించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండలంలో అర్హులైన పెన్షన్‌లబ్దిదారులకు శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు పెన్షన్ అందజేశారు. పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును ఈ సందర్భంగా ఆయన వివరించారు. ముప్పాళ్ళ మండలం రామకృష్ణాపురం నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేయడం పట్ల లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల కోసం ఎంతో కష్టపడుతున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# మానస సరోవరంను అభివృద్ధి చేస్తాం

## కేంద్ర మంత్రి పెమ్మసాని

**గుంటూరు తూర్పు, ఆగస్టు 1 (ప్రభాతవార్త) :** నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటి వరకు రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేశామని, ప్రస్తుతం పార్ ్కలు పచ్చదనం పెంపుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమీషనర్ పులి శ్రీనివాసులు, తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్, అధికారులతో కలిసి స్థానిక ఎన్టీఆర్ మానససరోవడం పార్క్‌ని పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ



నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికే నగరంలో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేశామని, 2 ప్రాంతాల్లో ఆర్‌ఓబి పనులు ప్రారంభం అవుతున్నాయన్నారు. ప్రస్తుతం నగరనాఇ్న ఆహ్లాదకరమైన వాతావరణం అందేలా పచ్చని మొక్కలు, పార్క్‌లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఎంతో అభివృద్ధి చేసిన 53ఎకరాల ఎన్టీఆర్ మానస సరోవరం పార్క్ తదుపరి ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం వలన శిధిలావస్థకు చేరిందన్నారు. త్వరలో మానస సరోవరం పార్క్‌ను పిపిపి విధానంలో అంతర్జాతీయ ప్రమాణాలు, వసతులతో ప్రభుత్వాలు మారినా ఇబ్బందులు రాకుండా పటిష్ట ప్రణాళికలతో అభివృద్ధి చేయడానికి పూనుకున్నామన్నారు. ఇప్పటికే నల్లపాడులో చెరువు బొంగరాల బీడులోని కార్మిక శాఖ స్థలాలను జిఎంసికి కేటాయిస్తే పార్క్‌లు , పచ్చదనం పెంపు చేస్తామని ప్రభుత్వానికి నివేదిక పంపామని, త్వరలో ఉత్తర్వులు వస్తాయన్నారు. మేయర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ మానస సరోవరం పార్క్‌కి గతంలో విజయవాడ, ఇతర ప్రాంతాల నుండి కూడా ప్రజలు సందర్శకులు వచ్చేవారని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం పిచ్చి మొక్కలు పెరిగి ఉందన్నారు. త్వరలో కేంద్ర మంత్రి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి త్వరలో అభివృద్ధి చేయానికి కృషి చేస్తామన్నారు. కమీషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రధానమైన 9ప్రాజెక్ట్‌లను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి నివేదిక పంపామని, అనుమతులు వచ్చిన అనంతరం దశల వారీగా అభివృద్ధి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్దం చేసుకున్నామన్నారు. ఇప్పటికే పివికే నాయుడు మార్కెట్ నిర్మాణం దృష్టి సారించాని, ఎమానససరోవరం పార్క్‌కు అతి



ప్రాధాన్యత ప్రాజెక్ట్‌గా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. తూర్పు ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు నగరానికి ఆహ్లాదకరమైన పార్క్ లేక పోవడం బాధాకరమని, మానస సరోవరం పార్క్ అభివృద్ధి ద్వారా ఆ లోటు తీరుతుందని పేర్కొన్నారు. సువిశాల స్థలంలో గతంలో ఒక వెలుగు వెలిగిన పార్క్‌ని తదుపరి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. ప్రస్తుతం పార్క్‌ని అభివృదిద చేసి నిర్వహించడానికి సమస్యలు ఉండే అవకాశం ఉన్నందున పిపిపి విధానంలో నిర్ధేశిత కండిషన్స్ పెట్టి ఇస్తే బాగుంటుందని అన్నారు. ఆయన వెంట ఏపిఐడిసి ఛైర్మన్ డేగల ప్రభాకర్, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, డిప్యూటీ కమీషనర్ జి.వెంకటకృష్ణయ్య, సిటీ ప్లానర్ రాంబాబు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంహెచ్ఓ రామారావు, వివిధ డివిజన్ల కార్పరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## సాగునీటి రంగంలో సరికొత్త చరిత్రకు నాంది

# వెల్లటూరు ఆక్విడెక్ట్

## మంత్రి అనగాని


**బాపట్ల,ఆగస్టు01,ప్రభాతవార్త:** సాగునీటి రంగంలో సరికొత్త చరిత్రకు వెల్లటూరు ఆక్విడెక్ట్ నాంది పలికిందని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం, భట్టిప్రోలు మండలం, వెల్లటూరు గ్రామంలో కృష్ణ పశ్చిమ డెల్టా పరిధిలోని వెల్లటూరు



ఛానల్ వద్ద తొలుత రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, వేమురు శాసనసభ్యులు నక్క ఆనందబాబు కలసి కృష్ణానది నీటి ప్రవాహానికి శాస్త్రోక్త రీతిలో పూజలు జరిపి, కృష్ణమ్మకు పట్టుచీర సమర్పించారు. ఛానల్ వద్ద గల 5 లాకులను తిప్పి భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ కు నీటిని విడుదల చేశారు. అనంతరం భట్టిప్రోలు మెయిన్ డ్రైన్‌పై రూ. 10.75 కోట్లతో నిర్మించిన నూతన ఆక్విడెక్ట్‌ను రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు,అధికారులు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ వెల్లటూరు ఛానల్ నుంచి నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం రేపల్లెలోని కొంత ప్రాంతం, వేమూరు నియోజకవర్గం జీవాధారమైన భట్టిప్రోలు మెయిన్ డ్రైన్‌పై పురాతన కాలం నాటి ఆక్విడెక్ట్ కూలిపోవడంతో సాగునీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు క్రాప్ హాలీడే ప్రకటిం చాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. ఈ నేపథ్యంలో అడిగిన వెంటనే వెల్లటూరు ఆక్విడెక్ట్ నిర్మాణానికి రూ.10.75 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. రైతులకు పంట నష్టపోకుండా నూతన ఆక్విడెక్ట్ నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన 75 రోజుల్లోనే అక్విడెక్ట్ ను నిర్మించడం ఓ రికార్డ్ గా ఆయన పేర్కొన్నారు. శరవేగంగా నిర్మాణ పనులు పూర్తి చేయించి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.ఈ అక్విడెక్ట్ తో తీర ప్రాంతలైన రేపల్లె, వేమూరు నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసి, చివరి ఎకరా వరకు సాగునీరు అందించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా వేమూరి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ పై నిర్మించిన పురాతన అక్విడెక్ట్ నవంబర్ 2024 మాసంలో కూలిపోయిందని, ఈ అక్విడెక్ట్ వలన వేమురు నియోజక వర్గం, రేపల్లె నియోజకవర్గ రైతులు నీరు అందక పొలాలు ఎండిపోయే పరిస్థితి అని ఆయన అన్నారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి వారి చొరవ వలన ఈ ఆక్విడెక్ట్ నిర్మాణానికి 10.75 కోట్ల రూపాయలను త్వరితగతిన మంజూరు అయిందని, ఇందుకు గాను వారికి కృతజ్ఞతలు అని ఆయన అన్నారు. ఈ ఆక్టిడెక్టు ద్వారా వేమూరు నియోజకవర్గంలోని కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో మొత్తం 11,388 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని ఆయన తెలిపారు. రేపల్లె నియోజకవర్గం లోని చెరుకుపల్లి, రేపల్లె,నగరం మరియు నిజాంపట్నం మండలాల్లో మొత్తం 20,287 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని ఆయన తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధర్ రావు, ఇరిగేషన్ శాఖ ఎస్సీ వెంకటరత్నం, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, ఇరిగేషన్ శాఖ ఈఈ లు, డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## పించన్లు పంపిణీ చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్

**రొంపిచర్ల, ఆగస్టు 1 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. కాకాని గ్రామంలో స్వయంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్‌లను లబ్దిదారులకు అందజేశారు. పింఛన్‌దారులతో మాట్లాడారు. వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి వద్దకే



వచ్చి పెన్షన్లు అందజేయడం పట్ల లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా వివిధ గ్రామాలలో జరుగుతున్న పెన్షన్ల పంపిణీ వివరాలను ఆయన తెలుసుకొని అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రభుత్వం అందించే చేయూతతో ఆర్థికంగా కుటుంబాలను ముందుకు తీసుకెళ్ళాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. అదే విధంగా ఆయా గ్రామాలలో పేదల ఆర్థిక పరిస్థితులను, కుటుంబ అవసరాలను, సంక్షేమ పథకాలు అందుతున్న తీరును ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు తెలుసుకున్నారు. వారి వెంట ఆర్డీవో మధులత, ఎంపిడివో టి.వి.కృష్ణకుమారి, అధికారులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యులో 8 కోర్సులు తొలగిస్తు ఉత్తర్వులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్1 ప్రభాతవార్త: వర్సిటీలో గత ఐదేళ్ళలో ప్రారంభించిన, ప్రారంభం కాని కోర్సులలో 8 కోర్సులను ఈ విద్యాసంవత్సరం (2025-26) నుంచి నిలిపివేస్తున్నట్లు తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కోర్సులపై అధ్యయనం చేసిన కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా స్టాడింగ్ కౌన్సిల్ టు అకడమిక్ సెనేట్‌లో చర్చించిన అనంతరం తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు నిర్ణయం తీసుకున్నారు. ఆయన ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆయా కోర్సులను నిలిపివేస్తు సర్క్యూలర్ జారీ చేశారు. 1.యంఏ ఫిల్మ్ అండ్ టివి, 2. యంఏ ఫోటోగ్రఫీ, 3. కూచిపూడి డాన్స్ 3ఏళ్ళ సర్టిఫికెట్ కోర్సు, 4. కూచిపూడి డాన్స్ 2ఏళ్ళ డిప్లమా కోర్సు, 5.భరతనాట్యం డాన్స్ 3ఏళ్ళ సర్టిఫికెట్ కోర్సు, 6.భరతనాట్యం డాన్స్ 2ఏళ్ళ డిప్లమో కోర్సులు ఉన్నాయి. వీటితో పాటు ప్రారంభిం చాలని నిర్ణయం తీసుకున్నా వాటిని ప్రారంభించక




పోవడంతో 1. స్టోరీ అండ్ స్క్రిప్ట్ రైటింగ్, సినిమాటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్, ప్రొడక్షన్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ అప్రిసియేషన్ లలో సర్టిఫికెట్ కోర్సులు, 2. ఫిల్మ్ మేకింగ్, ఫోటోగ్రఫీ, ఫిల్మ్ డైరెక్షన్ అండ్ యాక్టింగ్ డిప్లమో కోర్సులు నిలిపివేశారు.

**ఏఎన్‌యు రేడియో కోఆర్డినేటర్‌గా జ్యోతిర్మయి**

వర్సిటీలోని ఏఎన్‌యు రేడియో, రేడియో ప్రాజెక్ట్-2 లకు కోఆర్డినేటర్‌గా జర్నలిజం కోఆర్డినేటర్ డాక్టర్ కె.జ్యోతిర్మయి నియమితులయ్యారు. ఈమేరకు తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఆమె కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు.

**బి.టెక్ విద్యార్థులకు క్వాంటం టెక్నాలజీ కోర్సు**

వర్సిటీలో ఈ విద్యా సంవత్సరం నుంచి క్వాంటం టెక్నాలజీపై మైనర్ కోర్సును ప్రారంభిస్తున్నట్లు తాత్కాలిక రిజిస్ట్రార్ సింహాచలం ఉత్తర్వులు జారీ చేశారు. బి.టెక్, యం.టెక్, ఎంసిఏ విద్యార్థులకు ఈ కోర్సును ఉపయోగపడనుంది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో క్వాంటం టెక్నాలజీ ల్యాబ్ ఏర్పాటుకు న్యూఢిల్లీలోని డిఎస్‌టి-ఎన్‌క్యూఎమ్ ప్రాజెక్ట్ మంజూరు చేసింది. ఈ ప్రోగ్రాంకు కోఆర్డినేటర్‌గా వీసి ఆచార్య కె.గంగాధరరావు వ్యవహరించనున్నారు.

# అభివృద్ధి పునులపై సమీక్షా సమావేశం

**గుంటూరు తూర్పు, ఆగస్టు 1,(ప్రభాతవార్త) :** నగర సమగ్రాభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ధేశిత కాల పరిమితితో అన్నిశాఖల సమన్వయంతో వేగంగా జరగాలని కేంద్ర



గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమీషనర్ పులి శ్రీనివాసులు, తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే డిప్యూటీ మేయర్ షేక్ సజిలా అధికారులతో కలిసి నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగరంలో జరుగుతున్న చేపట్టనున్న అభివృద్ధి పునులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్‌ఓబి నిర్మాణ పనుల్లో భాగంగా ప్రస్తుతం 2 పిల్లర్స్, కాంక్రీట్ పూర్తి అయ్యాయని, ఈనెల 9నుండి బ్రిడ్జిపై రాకపోకలు పూర్తిగా నిలిపివేసి, కూల్చివేత పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 135స్ట్రక్చర్లు ఉండగా వాటిలో 74మంది అంగీకారం తెలిపారని, వారికి నష్టపరిహారం ఇచ్చి, నిర్మాణాలు తొలగించామన్నారు. కొందరు కోర్ట్‌కి వెళ్ళారని, అందరినీ ఒప్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. విద్యుత్ స్థంబాల షిఫ్టింగ్‌పై శాఖ ఆర్ అండ్ బి అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. అదే విధంగా నందివెలుగు రోడ్‌లోని ఆర్‌ఓబి పనులు 10రోజుల క్రితమే ప్రారంభమైనాయని, 8నెలల గడువులో పూర్తి చేసేలా కాంట్రాక్టర్ లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నారని తెలిపారు. మణి హోటల్ సెంటర్‌లో కల్వర్ట్ నిర్మాణం చేయాల్సి ఉన్నందున ఆర్ అండ్ బి అధికారులు రెండు రోజుల్లో అంచనాలు సిద్దం చేసి, కల్వర్ట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 పనులకు ఈనెల 7టెండర్లు ఓపెన్ అవుతాయని, అనంతరం పనులు వేగంగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శారదాకాలనీ రోడ్, బ్రాడీపేట, నెహ్రూనగర్‌రోడ్‌ల విస్తరణకు ఎల్సీనం 3గేటు దగ్గర ఆర్‌ఓబి పనులు ప్రారంభిస్తే ట్రాఫిక్ సమస్యలు రాకుండా ఆటో నగర్, అగతవరప్పాడులను కనెక్ట్ చేసేలా రోడ్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిధిలావస్థకు చేరిన బిఆర్ స్టేడియం రిజర్వాయర్ స్థానంలో రూ.2కోట్లతో నూతర రిజర్వాయర్ నిర్మాణంకు త్వరలో పనులు ప్రారంభం కానున్నాయన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలనలి కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. నగరంలో పారిశుద్ధ్య పనుల్లో మెరుగుదల వచ్చిందని, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు తెలిపారని, అందుకు మేయర్ కమీషనర్ అధికారులు ప్రణాళికా బద్దంగా కార్మికుల రేషనలైజేషన్, అదనపు కార్మికులు, ప్రతి వార్డ్‌కి ఒక ఇన్‌స్పెక్టర్ ట్రాక్టర్‌ని కేటాయించడం కార్పోరేటర్లను భాగస్వాములను చేయడం వల్లనే సాధ్యమయిందన్నారు. రాష్ట్ర జాతీయ సర్వేల్లో జిఎంసి ఉత్తమ స్థానాల్లో నిలుస్తుందని, ఈ స్పూర్తితో మరింత ముందుకు తీసుకెళ్ళాలన్నారు. నూతనంగా తెచ్చిన పాట్ హోల్స్ మిషిన్, స్వీపింగ్ యంత్రాల ఆపరేటింగ్ కోసం జిఎంసి డ్రైవర్లకు శిక్షణ ఇప్పించాలన్నారు. మూడు వంతెనల వద్ద వర్షం కురిసినప్పుడు నీరు నలుస్తున్నందున శాశ్వత పరిష్కారం కోసం షుమారు 2వందల ఆక్రమణలు తొలగించి వారికి పునరావాసం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్పష్టమైన ప్రణాళిక, సమన్వయంతో నగర అభివృద్దే ధ్యేయంగా సమిష్టి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మైనార్టీ ఛైర్మన్‌గా నియమతులైన గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహ్మద్ నసీర్‌కి కేంద్ర మంత్రి, ఎమ్మెల్యేలు అభినందించారు. శారదా కాలనీ రోడ్ విస్తరణలో ప్రభావిత 22మంది భవన యజమానులకు రూ.50.22లక్షల నష్టపరిహార చెక్‌లను అందజేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు, విభాగాధిపతులు పబ్లిక్ హెల్త్, సిఆర్డీఏ, రైల్వే, ఆర్ అండ్ బి అధికారులు, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు అధికారులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో ఏపి విధ్వంసానికి గురైంది

## కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

పొన్నూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త: వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో విధ్వంస పాలన జరిగింది కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో రూ.45లక్షలతో నూతనంగా నిర్మించే బీసీ సంక్షేమ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని




మాట్లాడుతూ గత ఐదేళ్ళ పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబాటుకు గురైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌ను గాడిలో పెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమాన్ని అమలు చేస్తూ, మరో వైపు అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తు తరాలను కూడా దృష్టిలో పెట్టుకొని పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను నిర్విరామంగా కొనసాగేవిధంగా చూస్తున్నారన్నారు. ఎన్నో ఆర్థిక వనరులున్న తెలంగాణాలో పెన్షన్ కేవలం రూ.2వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో టిడిపి వాగ్దానం మేరకు రూ.4వేలు ఇస్తున్నామన్నారు. దేశంలోని పెద్ద ఎత్తున పెన్షన్లు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయత్వంలోని టిడిపి ప్రభుత్వానిదేన న్నారు. తల్లికి వందనం పేరుతో ఒకేరోజు పదివేల కోట్లు తల్లుల ఖాతాల్లో వేసిన ఘనత టిడిపి దేనన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణికి రూ.35వేల కోట్లు ఖర్చవుతుందన్నారు. జగన్ హయాంలో రహదారులన్నీ భారీగా దెబ్బతిన్నాయన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక రోడ్లన్నింటిని తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. తనను అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజల కోసం మంచి చేయాలనే తపనతో ప్రవాసాంధ్రుడైన తన పరిచయస్తుడు డాక్టర్ సూదనగుంట రాఘవేంద్ర ప్రసాద్, కళ్యాణి దంపతులను సంప్రదిస్తే వారు సహృదయంతో రూ.4కోట్లు మాతృభూమి అభివృద్ధికి అందజేసినట్లు చెప్పారు. పొన్నూరు ప్రాంతానికి సంబంధం లేకపోయినా ప్రవాసాంధ్రులు పెద్ద ఎత్తున నిధులు సమకూర్చడం అభినందనీయమన్నారు. ఈ నిధులతో మామిళ్ళపల్లి, వడ్లమూడి, నంబూరు గ్రామాల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రవాసాంధ్రులు డాక్టర్ సూదనగుంట రాఘవేంద్రప్రసాద్ దంపతులు ఈ ప్రాంతాభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. వారికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.



టిడిపి ఆవిర్భావం నుంచి బీసీలకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. నాటి అన్న ఎన్టీఆర్ నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరకు బీసీలకు ఎంతో మేలు చేసేవిధంగా అడుగులు వేస్తున్నారన్నారు. కులం కన్నా గుణం మంచిదని, ఎవరు గొప్పవారో తెలుసుకొని మంచివారిని ఎన్ను కుంటే మంచి పనులు జరుగుత ాయన్నారు. కానీ కులాల మధ్య చిచ్చు పెట్టడం, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం చేసే వాళ్ళ వల్ల అభివృద్ధి కుంటుపడు తుందన్నారు. ఆగస్టు రెండో తేదీన నూతనంగా 705పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌కు 64 అర్జీలు

**వినుకొండ, ఆగస్టు1,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజ నేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపేట నందు చీఫ్‌విప్ కాం ్యాలయం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జీ.వీ పాల్గొన్నారు. వివిధ సమస్యలపై పట్టణంత ోపాటు నియోజకవ ర్గంలోని గ్రామాలకు చెందిన ప్రజలు 64 అర్జీలు వరకు జీ.వీకి అందజేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో ప్రజలు సమస్యలతో సతమతమయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం పూర్తిగా ప్రజల పక్షపాతి అని ప్రజాదర్బార్‌కు వచ్చే ప్రతి అర్జీని అధికారులు త్వరితగతిన పరిష్కారించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలోనే ఈ తరహ పింఛన్లు పంపిణీ : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు1, ప్రభాతవార్త:** ప్రస్తుత భారత దేశంలో రూ 4వేలు, రూ 6వేలు, రూ 10వేలు, రూ 15వేలు ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఈ తరహ ఫించన్లు పంపిణీ జరుగుతుందని మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సంవత్సరానికి రూ 34వేల



కోట్లు ఫించన్ల కోసం పంచుతున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని వివరించారు. భర్త చనిపోయిన మహిళలకు 1,09వేల మందికి స్పౌజ్ ఫించన్లు ఇస్తున్నామని, గతంలో 18నుంచి 24 సంవత్సరాల మద్య భర్త చనిపోయిన వారిని ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం వల్లనే తమకు ఫించన్లు అందుతున్నాయని, తమ జీవితాలలో కష్టాలు పోయి సంతోషంగా ఉన్నామని ప్రజలు చెపుతున్నారని ప్రత్తిపాటి వివరించారు. ఈ ఫించన్ల వల్ల వృద్దులు, వికలాంగులు, బెడ్‌రిడెన్ అయినవారికి గౌరవం పెరిగిందని, ఎవరిమీద ఆధారపడకుండా జీవనం సాగించే అవకాశం కలిగిందని తెలిపారు. చిలకలూరిపేట పట్టణంలో షుమారు రూ 4.79 కోట్ల విలువైన ఫించన్లు పంపిణీ చేశామని, 3 మండలాలు కలుపుకుంటే నియోజకవర్గానికి షుమారు 10 కోట్లకు పైగా ఫించన్ నిధులు వచ్చాయని ప్రత్తిపాటి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలను సమర్దవంతంగా అమలు చేస్తుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**జగన్ ఆలోచనలు ప్రజాభిప్రాయానికి విరుద్దంగా ఉన్నాయి : ప్రత్తిపాటి**

ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఉన్నతాశయాలు, ఆలోచనలకు తగినట్లుగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమే అధికారంలోకి ఉంటుందని, అప్పుడే పేదల ఆర్దికఉన్నతితోపాటు, రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి తెలిపారు. పేదల సేవలో బాగంగా శుక్రవారం పట్టణంలోని 6,13 వార్డులలో, మండలంలోని గోవిందపురం, కమ్మవారిపాలెం గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి పేదలతో మాట్లాడి వారికి ఫించన్లు పంపిణీ చేశారు. 64లక్షల మందికి రూ 34వేల కోట్లు ఫించన్లు అందిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు అని వివరించారు.

**విద్వేషం, విధ్వంసం, విచ్చలవిడి దోపిడితో జగన్ అరాచక పాలనను ప్రజలు మరలా ఎప్పటికి కోరుకోరు..**

ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలకు విరుద్దంగా జగన్ వ్యవహరిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. పరామర్శల ముసుగులో జగన్ కావాలనే శవరాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు సంక్షేమ పధంతో వైసిపికి దిక్కు తోచకే రాష్ట్రంలో కుట్రలు, కుతంత్రాలకు ప్రణాళికలు రచిస్తుందన్నారు. జగన్ ఆలోచనలు, ప్రవర్తనను భరించన ప్రజలు విసిగివేసాగిపోయారని ప్రత్తిపాటి తెలిపారు. వారి ఆలోచనలకు భిన్నంగా వ్యవహరిస్తున్న ఆయన వైఖరిని వారు అంగీకరించడంలేదని అన్నారు. విద్వేషం, విధ్వంసం, విచ్చలవిడి దోపిడియే లక్ష్యంగా సాగించిన జగన్ అరాచకపాలనను మరలా అంగీకరించటానికి ప్రజలు సిద్దంగా లేరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్‌యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టిడిపి నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్‌మోహన్, కందుల రమణ, మున్సిపల్ కమీషనర్ పతి శ్రీహరిబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, క్లస్టర్, యూనిట్, గ్రామ, వార్డు ప్రెసిడెంట్లు, కార్యదర్శులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 4వ తేదిన రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**-భాజపా రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు**

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు1, ప్రభాతవార్త:** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పదవీబాధ్యతలు స్వీకరించిన తరువాత మొట్టమొదటిసారిగా పల్నాడు జిల్లా



నరసరావుపేటకు ఈ నెల 4వ తేదిన వస్తున్నారు. ఆరోజున జరిగే భారీ బహిరంగసభకు చిలకలూరిపేట నియోజకవర్గంనుంచి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు కోరారు. ఎంపిక కాబడిన కమిటికి నియామక పత్రాలు అందచేయడంతో పాటు కార్యాచరణ నిర్ధేశిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డి పుల్లయ్య, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, అన్నపరెడ్డి లక్ష్మణ్, షేక్ సుభాని, కుప్పం కళ్యాణ దుర్గారావు, గుమ్మా బాలకృష్ణ, జె రాయుడు, సుబ్బారావు, ఆంజనేయులు, శ్రీనివాసరావు, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నెస్పీ కాలనీలోని జెడ్పి స్కూల్‌కు బీరువా బహుకరణ

**వినుకొండ, ఆగస్టు1, ప్రభాతవార్త:** స్థానిక ఎన్నెస్పీ కాలనీలోని జెడ్పి హై స్కూల్‌కు బుర్రిపాలెంకు చెందిన కన్నెబోయిన శ్రీనివాసరావు దంపతులు రూ.10వేలు విలువ చేసే బీరువాను శుక్రవారం బహుకరించారు. స్కూల్ హెచ్‌ఎం సిహెచ్ వీరప్పయ్య మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటైన పాఠశాలకు మౌలిక వసతుల అవసరం ఉందని దాతలు ముందుకు వచ్చి సహాయ, సహకారాలు అందించడం అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాతలు శ్రీనివాసరావు ఆయన సతీమణి



రామకృష్ణమ్మ దంపతులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి, సన్మానించారు. కార్యక్రమంలో పీడీ రాధాకృష్ణమూర్తి, రాంబాబు, గాయత్రి, జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు చంద్రజిత్ యాదవ్, నూజెండ్ల ఎస్టీయూ సెక్రటరీ బాలకృష్ణ, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం పద్మజ, ఎలీషా, శాంతకుమారి, గోవిందు, చంద్రశేఖర్, మల్లయ్య, ఎలిజిబెత్‌రాణి, రామాంజినేయులు, కోటిరత్నం, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

## నూరుశాతం పింఛన్లను పంపిణీ చేయాల్సిందే

**-మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు**


పొన్నూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త: పట్టణంలోని అన్ని సచివాలయాల పరిధిలో నూరుశాతం పించన్లను పంపిణి చేసేవిధంగా సిబ్బంది చర్యలు చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు ఆదేశించారు. పురపాలక సంఘ పరిధిలో 16వ వార్డులో పంపిణీ జరుగుతున్న పించన్ల తీరును ఆయన తనిఖీ చేశారు. ఫించన్‌దారులు ఎక్కడెక్క దున్నారో తెలుసుకొని వారికి ఫించన్ అందించాలని



ఆదేశించారు. నూరుశాతం పింఛన్లను బద్వాడా చేసే విధంగా సిబ్బంది చురుగ్గా పనిచేయాలన్నారు. పించన్ దారులు కూడా ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దే ఉన్నట్లయితే పించన్ల పంపిణీ సులభతరం అవడంతోపాటు నూరుశాతం పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు తదితరులున్నారు.

## ఎన్టీఆర్ భరోసా కుటుంబానికి ఆర్థిక భరోసా

పెదకూరపాడు, ఆగస్టు 1 ప్రభాతవార్త : పింఛన్ పొందుతూ భర్త చనిపోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వితంతు



మహిళలకు ఎన్టీఆర్ భరోసా పెంచి ఎంతగానో భరోసానిస్తుందని జిల్లా టిడిపి కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య పింఛన్లను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్ష పింఛన్లు నూతనంగా అందిస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, గల్లా బాబురావు, కంచర్ల సుధాకర్ పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టం

**వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్‌ఖాన్**

**పొన్నూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని, ప్రతి ఒక్కరూ తమ బిడ్డలకు పాలు



ఇచ్చేవిధంగా ఆలోచన చేయాలని నిడుబ్రోలు ప్రభుత్వాసపత్రి వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్‌ఖాన్ సూచించారు. స్థానిక నిడుబ్రోలు వైద్యశాలలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్బంగా వైద్యాధికారి ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ బిడ్డపుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం వల్ల పుట్టిన బిడ్డల్లో రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చన్నారు. సిడిపిఓ ఉమా మహేశ్వరి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తద్వారా రక్తహీనతను తొలగించుకోవచ్చన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఇరువురూ క్షేమంగా ఉండవచ్చన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## శ్రావణ శుక్రవారం పూజలు

**సత్తెనపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శుక్రవారం శ్రావణ మాస పూజలను భక్తులు నిర్వహించారు. రెండవ శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారికి అర్చకులు విశేష అలంకరణ చేశారు. అదే విధంగా సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల అధ్యక్షులు దేవరశెట్టి రవి కుమార్, చిన్న సత్యనారాయణ, అబ్బూరి సత్యనారాయణ, టి.సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. విద్యార్థులకు పూజల అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని వారు సూచించారు.



## మునిసిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేత

**వినుకొండ, ఆగస్టు1, ప్రభాతవార్త:** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమైన చర్య అని పట్టణానికి చెందిన వైకాపా నాయకులు ధ్వజమెత్తారు. విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్‌ను కలిసి వినతిపత్రం శుక్రవారం అందజేశారు.



## గీతామందిరం అభివృద్ధికి విరాళం అందజేసిన బొర్రా వెంకట అప్పారావు

**సత్తెనపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పట్టణంలోని గీతామందిరంలో టైల్స్ వేయించేందుకు జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు విరాళం అందజేశారు. గీతామందిరం కమిటీ సభ్యులు కూరపాటి శంకర్, దివ్వెల శ్రీనివాసరావు, జవ్వాజి రామ్మోహన్‌రావు, పోతుగంటి రామకోటేశ్వరరావు, దేవరశెట్టి రవి, రమణ, లక్ష్మయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బొర్రా వెంకట అప్పారావును ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అభినందించి ఘనంగా సత్కరించారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కళ్ళజోళ్లు పంపిణీ

**తెనాలి టౌన్ ఆగస్ట1(ప్రభాతవార్త):** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. రూరల్ గ్రామమైన పెదరావూరు లోని జిల్లా పరిషత్ హైస్కూల్ మరియు పట్టణంలోని మారీస్ పేట లోగల చెంచురామానాయుడు మున్సిపల్



హైస్కూల్ లోని విద్యార్థిని విద్యార్థులకు రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం ఆధ్వర్యంలో ఈదర రామారావు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఈదర వెంకట పూర్ణచంద్ కెన్యాలో స్థిరపడిన పెదరావూరు వాసి కొత్తపల్లి కృష్ణమోహన్ ఆర్థిక సహాయముతో 175 మంది విద్యార్థులకు ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, రోటరీ ఇమిడియెట్ ఫాస్ట్ ప్రెసిడెంట్ ఈదర శ్రీనివాసరావు, మల్లాది అర్జున్, గ్రామ ప్రముఖులు పాలడుగు సురేంద్ర, రోటరీ సభ్యులు కనిగంటి మురళీకృష్ణ, ఆలపాటి కిరణ్ చౌదరి, వీరవల్లి శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ

**తెనాలి రూరల్ ఆగస్ట1(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలోభాగంగావితంతు పెన్షన్ అనగా కుటుంబపెద్ద మరణించినచో ఆవ్యక్తి యొక్క పెన్షన్ను వారిభార్యకి ఇప్పించడం జరుగింది. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో



భాగంగా శుక్రవారం రూరల్ మండలం అంగలకుదురు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంనందు గ్రామ సర్పంచ్ వూసరపు రాజలక్ష్మి, ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కటారి వాసుదేవ నాయుడు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనగాల శ్రీనివాసరావు, రూరల్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కడియాల నంద కిషోర్, ఊరిటి శ్రీనివాస్, నలుకుర్తి అశోక్, ఎం వీరయ్య పంచాయతీ సెక్రటరీ అనిల్, తదితరులు పాల్గొని మొత్తం 24 మందికి సభ్యులకు నూతనంగా పెన్షన్లు అందించడం జరిగినది. ఈ కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేసి మా జీవితాల్లో వెలుగులు నింపినందుకు కూటమి ప్రభుత్వానికి ఇటు గ్రామ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీ శివలింగ భక్తబృంద సేవాసమితి ఆధ్వర్యంలో ఉద్యమకారుడు పమిడిపాటి కోటయ్యకు నివాళి

**తెనాలి టౌన్ ఆగస్టు1(ప్రభాత వార్త):** బడుగుల హక్కుల కోసం, వారికి న్యాయం చేకూర్చేందుకు పోరాడిన ఉద్యమకారుడు దివంగత పమిడిపాటి కోటయ్య చేసిన సేవలు నిరుపమానవయివని, తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు



అన్నారు. కోటయ్య మాదిగ 53వ జయంతి సందర్భంగా, రైల్వే స్టేషన్ వద్ద శ్రీ శివలింగ భక్త బృందం సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కోటయ్య మాదిగ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు సాంబశివుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఉద్యమించిన పమిడిపాటి కోటయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమంనిర్వహించుకోవడం అభినందనీయమని, శ్రీ శివలింగ భక్త బృందం సేవాసమితి ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమితి అధ్యక్షుడు కుర్రా శ్రీను అభినందనీయులని అన్నారు. ఆయన ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తెనాలి మండల ఉపాధ్యక్షులు మల్లవరపు ఆనంద్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు దూరు వీరయ్య, పూలే కాలనీవాసులు శీలం ముసలయ్య, ఎస్.ప్రసాద్, శ్రీను, జి.ప్రకాష్ రావు, ఆరిగ వెంకటేష్, తుల్లి మిల్లి అనిల్, పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా జగ్గడిగుంట పాలెం,మల్లెపాడు రోడ్డు

**తెనాలి రూరల్ ఆగస్టు1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని జగ్గడిగుంటపాలెం, మల్లెపాడు రోడ్డు అధ్వానంగా తయారైంది. అసలే వర్షాకాలం వల్ల వాహనాలకు ప్రమాదాలతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు



ఎదురవుతున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పరిసర ప్రాంత రైతులు కూడా తమపొలాలకు వెళ్లాలంటే ఈ రహదారినే ఉపయోగిస్తారని దయచేసి ప్రభుత్వం వారు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని, ప్రజానీకం కోరుతున్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**పెదకూరపాడు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పెద్ద హిమాంబి అన్నారు. శుక్రవారం 8వ అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లి పాల వారోత్సవాల అవగాహన ర్యాలీ నిర్వహించారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపించడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. మండల వ్యాప్తంగా వారం రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్రవంతి, సామ్రాజ్యం, అరుణకుమారి, గౌస్య, కుమారి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల ధీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

**యడ్లపాడు, అగస్టు 1, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అగష్టు 2న జిల్లి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యా సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) ప్రకటించింది. ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ యడ్లపాడు మండలం లింగారావుపాలెంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫ్యాప్టో సభ్యులు సన్నాహక



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఫ్యాప్టో ప్రధాన కార్యదర్శి బి సంపత్ బాబు వివరిస్తూ బదిలీల ప్రక్రియ పూర్తయి రెండు నెలలు గడుస్తున్నా నేటికి ప్రభుత్వం ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోవడం దారుణమని, అవేదన వ్యక్తం చేశారు. బోధనేతర విధుల నుంచి ఉపాధ్యాయులను పూర్తిగా మినహాయించాలని, అయన డిమాండ్ చేశారు. ఏకీకత సర్వీసులు అమలు చేయాలని, 12వ పీఆర్‌సీ మధ్యంతర భృతి, కారుణ్య నిమామకాలు సీపీఎస్ రద్దు, మెమో 57అమలు, పెండింగ్ బకాయిలు చెల్లింపు వంటి 18కీలక డిమాండ్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ అదేశాల మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఈ ధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫ్యాప్టో సభ్యులు కెవి రామిరెడ్డి, బి సుభాకరరావు, పి విజయ్‌సమ్యేల్, ఎస్ వరప్రసాదరెడ్డి మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోర్జరీ విక్రయ అగ్రిమెంట్ సృష్టిపై కేసు నమోదు

**యడ్లపాడు, అగస్టు 1, ప్రభాతవార్త :** పోర్జరీ విక్రయ అగ్రిమెంట్ సృష్టించిన నిందితులపై కేసు నమోదైంది. పోలీసుల కధనం మేరకు మండలంలోని సొలసకు చెందిన మల్లా పోలమ్మ డిసెంబర్ 2014లో చనిపోయింది. మార్చి 2015లో 0.76సెంట్లు పొలం అమె అమ్మినట్లు అదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు మల్లా పోలయ్య, కోటయ్య, కృష్ణ, ఏడుకొండలు, శ్రీను, రమేష్, నాంచారయ్యలు పోర్జరీ వేలిముద్రల ద్వారా డాక్యుమెంట్లు తయారు చేశారు. గతంలో వాటితో చిలకలూరిపేట న్యాయస్దానంలో దావా వేసి ఇంజక్షన్ అర్డర్ తీసుకున్నారు. పోలమ్మ కుమారుడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితులు చిలకలూరిపేట న్యాయస్దానంలో హాజరుపరచగా 15రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై టి శివరామకృష్ణ శుక్రవారం తెలిపారు.

## తెదేపా సీనియర్ నాయకుడు చంద్ర కొండయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు1, ప్రభాతవార్త:** మండలంలోని కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్ర కొండయ్య అనారోగ్యంతో బాదపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కమ్మవారిపాలెంలోని వారి నివాసానికి వెళ్లి చంద్ర కొండయ్యను పరామర్శించి, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్తిపాటితో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పార్టీ నాయకులు కొండయ్యను పరామర్శించారు.



## ఎన్టీఆర్ సామాజిక ఫించన్లు పంపిణీ చేస్తున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు

**చిలకలూరిపేట, ఆగస్టు1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల 1వ తేదిన పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు. శుక్రవారం ఈ ఫించన్ల కార్యక్రమంలో పాల్గొని సచివాలయ సిబ్బంది మాధవితో కలసి ఉమామహేశ్వరరావు ఇంటింటికి తిరిగి ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాదెండ్ల మండలంలో పింఛన్ల పంపిణీ

**నాదెండ్ల, ఆగస్టు1, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం ఎన్టీఆర్ సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. నాదెండ్ల పంచాయితీ కార్యక్రమంలో ఫించన్లు తీసుకునే మహిళల భర్త



చనిపోతే వారి భార్యలకు ఇచ్చే స్పౌజ్ ఫించన్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ స్వరూపరాణి, డిప్యూటి యంపిడిఓ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మొగిలి నాగలక్ష్మీ, పంచాయితీ కార్యదర్శి మక్కెన సుబ్బారావు,



నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడు నల్లమోతు హరిబాబు, టిడిపి నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు, నెల్లూరి పూర్ణచంద్రరావు, వేములపల్లి వెంకటేశ్వర్లు, భుజంగరావు, నారాయణ స్వామి, సూర్య నారాయణ, రాముడు, రామారావు, సతీష్, శరత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని అమీన్‌సాహెబ్ పాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీని రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, పంచాయితీ కార్యదర్శి ఇందిర, పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ఫించన్లు పంపిణీ చేశారు.

## పట్టణంలో పలు వార్డులలో పింఛన్లు పంపిణీ చేసిన తెదేపా నాయకులు

**చిలకలూరిపేట, ఆగస్టు1, ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి ఆదేశాల మేరకు పట్టణంలో అన్ని వార్డులలో పార్టీ నాయకులు



శుక్రవారం ఎన్టీఆర్ సామాజిక ఫించన్లు పంపిణీ చేశారు. 11వ వార్డులో యూనిట్ ఇన్‌చార్జి షేక్ అబ్దుల్ మజీద్, వార్డు అధ్యక్షులు బెజ్జం రవి, కార్యదర్శి సుభాని, పార్టీ నాయకులు మహ్మద్ ఆలీ, మౌలా, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు ఫించన్లు పంపిణీ చేశారు. అదేవిధంగా 8వ వార్డులో ఫించన్ల పంపిణీని వార్డు కౌన్సిలర్ కొత్త కుమారి, వార్డు ఇన్‌చార్జి మురకొండ మల్లిబాబు, వార్డు అధ్యక్షులు గోపిదేశి గంగాధర్, టిడిపి నాయకులు కొత్త కోటేశ్వరరావు, వెంకటేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పించన్లు పంపిణీ చేశారు. 25వ వార్డులో యూనిట్ ఇన్‌చార్జి ఎ మాదవ్‌సింగ్, టిడిపి నాయకులు తోట లక్ష్మీ, తోట సురేష్, వార్డు అధ్యక్షులు పూర్ణసింగ్, టిడిపి నాయకులు బాలాజీ సింగ్ పొన్నం దుర్గ తదితరులు పంపిణీ చేశారు. 19 వార్డులో యూనిట్ ఇన్‌చార్జి పిల్లి లెనిన్, టిడిపి నాయకులు తూపాకులు అప్పారావు, ఆంటోని మాష్టర్, గేరా రాము తదితరులు ఫించన్లు పంపిణీ చేశారు. 21వ వార్డులో కౌన్సిలర్లు కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కంచర్ల కరుణ, వార్డు నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఫించన్లు పంపిణీ చేశారు. 10వ వార్డులో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, వార్డు అధ్యక్షుడు షేక్ అజారుద్దిన్, టిడిపి నాయకులు ఎస్‌యం కమాల్‌భాష, షేక్ మహ్మోద్ రఫీ, షేక్ కరిముల్లా, అబ్దుల్లా తదితరులు ఫించన్లు పంపిణీ చేశారు.

## నేడు ఉపాధ్యాయుల సమస్యలపై ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో ధర్నా

**- ఎస్‌టియు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు**

**చిలకలూరిపేట, ఆగస్టు1, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలపై శనివారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎస్‌టియు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు తెలిపారు. ముఖ్యంగా పి4 కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు నిర్బంధం చేయరాదని, నూతనంగా అప్‌గ్రేడ్ అయిన స్దానాలను కోరుకున్న ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని, పంచాయితీ రాజ్ యాజమాన్యంతో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలని, కలెక్టర్ పూల్ ద్వారా వెంటనే పోస్టింగ్‌లు ఇవ్వాలని, 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటుచేయాలని, 30శాతం మద్యంతర భృతి ఐఆర్ ప్రకటించాలని, రిటైర్ అయినవారికి గ్రాట్యూటీ, కమ్యూటేషన్, లీవ్‌ఎన్‌క్యాష్‌మెంట్, ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 3 పెండింగ్ డిఎలను ప్రకటించాలని, డిఎ బకాయిలను, సరెండర్ లీవ్ బకాయాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దర్నా కార్యక్రమాన్ని శనివారం పల్నాడుజిల్లా నరసరావుపేటలోని గాంధిపార్క్ వద్ద నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల ఉపాధ్యాయులు, ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఎస్‌టియు డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు.

## వేపకంపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికకు రెండు నామినేషన్లు

**కారంపూడి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** కారంపూడి మండల పరిధిలోని వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల్లో భాగంగా శుక్రవారం



రెండు నామినేషన్లు దాఖలైనట్లు సంబంధిత అధికారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ డైరెక్టర్ సిద్ధలింగమూర్తి తెలిపారు. గతంలో వైసీపీ మద్ధతుదారులు కోక అక్కమ్మ ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. ఆమె అనారోగ్యంతో మృతి చెందడంతో వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇందులో భాగంగా శుక్రవారం టీడీపీ మద్ధతుదారు బొల్లినేడి కనకదుర్గ (శ్రీనివాసరావు), బొల్నేడి హైమావతి నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం సిద్ధలింగమూర్తి మాట్లాడుతూ కారంపూడి మండలంలో ఎంపిటసీ ఎన్నికకు ఇద్దరు మాత్రమే నామినేషన్ వేశారు. వారి వద్ద నుంచి నామినేషన్ పత్రాలు స్వీకరించినట్లు తెలిపారు.

## ఎంపీపీ పదవి ఇస్తామని టీడీపీ మోసం చేసింది

### రాజీనామా యోచనలో పేటసన్నెగండ్ల ఎంపీటీసీ

**కారంపూడి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు కారంపూడి మండల వైస్ ఎంపీపీ పేటసన్నెగండ్ల ఎంపీటీసీ గాడిపత్రి రమాదేవి పూర్ణయ్య శుక్రవారం ఫోన్ ద్వారా మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ భర్త గాడిపత్రి పూర్ణయ్య మీడియాతో మాట్లాడుతూ గతంలో తను వైసీపీలో పనిచేశానని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు టీడీపీలో చేరుతున్న సమయంలో తను కూడా వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరామన్నారు. ఇటీవల జరిగిన ఉప ఎంపీపీ ఎ న్నికల్లో ఉప ఎంపీపీగా గెలుపొందామన్నారు. తమకు ఎంపీపీ ఇస్తామని తెలుగుదేశం పార్టీ మోసం చేసిందని, ఈ నేపథ్యంలోనే టీడీపీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మీడియా టీడీపీ పార్టీకేనా లేదా ఎంపీటీసీ, ఉప ఎంపీపీ పదవికి రాజీనామా చేస్తారా అని అడగగా టీడీపీ పార్టీకే రాజీనామా చేస్తానని ఇదే విషయాన్ని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలుతో చర్చించి రాజీనామా తేదీని ప్రకటిస్తామని ఆయన తెలిపారు.



## పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కారంపూడి వైసీపీ నేతలు

**కారంపూడి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** వైసీపీ పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, ఎస్టీ



సెల్ రాష్ట్ర నాయకులు జాన్‌పాల్ నాయక్, కారంపూడి పట్టణ వైసీపీ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్యల ఆధ్వర్యంలో శుక్రవారం కారంపూడి మండలానికి చెందిన వైసీపీ నాయకులు మాచర్ల మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కారంపూడి మండలానికి చెందిన వైసీపీ నాయకులు కొమెర అంకారావు, చిన్ని, తదితర వైసీపీ నాయకులకు పార్టీ అనుబంధ విభాగాల్లో స్థానం కల్పించినందుకుగాను రామకృష్ణారెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించడమే పార్టీ ధ్యేయమన్నారు. కారంపూడి మండలం పోతురాజు గుట్టకు చెందిన వైసీపీ ఎస్సీ నాయకులు శ్యాంసన్ తనకు పార్టీకి సంబంధించిన అనుబంధ విభాగాల్లో స్థానం కల్పించాలనాలని పిన్నెల్లికి విన్నవించారు. త్వరలో మంచి పదవిని ఇస్తామని హామీ ఇచ్చారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన జాన్‌పాల్‌నాయక్ కూడా వైసీపీ ఎస్టీ విభాగంలో రాష్ట్ర స్థాయి పదవిలో త్వరలోనే నియామకం చేయనున్నట్లు పిన్నెల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చోటా కరీం, జాన్‌పాల్‌నాయక్, శ్యాంసన్, చిన్ని, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొమెర అంకారావు తదితరులు పాల్గొన్నారు.

## గీత దాటితే వేటు తప్పదు!

### మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్‌యాదవ్

**కారంపూడి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎంపీపీ పదవి ఇస్తామని గాడిపత్రి రమాదేవి పూర్ణయ్యలకు ఎమ్మెల్యే ఎలాంటి హామీ ఇవ్వలేదని కారంపూడి మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్‌యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదవుల నియామకం పార్టీ అంతర్గత విషయమని, ఏమైనా సమస్యలు ఉంటే పార్టీ సమావేశాల్లో చర్చించుకోవాలే కానీ పార్టీ పరువును బజారుపాలు చేస్తే సహించేది లేదన్నారు. పేటసన్నెగండ్ల ఎంపీటీసీ గాడిపత్రి రమాదేవి పూర్ణయ్య పార్టీ తనను మోసం చేసిందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, గతంలో ఎంపీటీసీగా ఉన్న గాడిపత్రి రమాదేవి పూర్ణయ్యను వైస్ ఎంపీపీ చేసిందన్నారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలుగుదేశం పార్టీ కాదా అని ఆయన పూర్ణయ్యను ప్రశ్నించారు. పార్టీపై, నాయకులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కారంపూడి మండలంలో అన్నదాత సుఖీభవ పథకానికి రూ.4.53 కోట్లు విడుదల

### వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు

కారంపూడి, ఆగస్టు 1, ప్రభాతవార్త: కారంపూడి మండలంలోని అన్ని



గ్రామాల రైతులకు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద ప్రభుత్వం రూ.4.53 కోట్ల నిధులు 6465 మంది రైతులకు విడుదలైనట్లు మండల వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు తెలిపారు. ఒక్కో రైతుకు మొత్తం రూ.7 వేలు ప్రభుత్వం నుంచి డైరెక్టుగా రైతు బ్యాంకు ఖాతాలో జమ చేస్తారన్నారు. ఈ మొత్తాన్ని రైతులు పండించే పంటల సాగు అవసరాల కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మాచర్ల ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు అవకాశం

**మాచర్ల, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం సందర్భంగా ఎక్కువ బస్సులు తిరగాల్సి ఉంటుందని మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజరు శుక్రవారం తెలిపారు. బస్సులు నడపడానికి డ్రైవర్లు ఎక్కువమంది కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు మాచర్ల, పరిసర గ్రామాల్లో ఉండి హెవీ లైసెన్సు కలిగిన డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 18 నెలల హెవీ లైసెన్సు అనుభవమున్న డ్రైవర్లు లైసెన్సు, ఆధార్ కార్డు, ఆర్టీవో కార్యాలయం జారీ చేసి ట్రాక్ రికార్డుతో శనివారం ఉదయం 11 గంటలకు మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజరు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలి

**మాచర్ల, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రెండు దశాబ్దాల నుంచి హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబాలకు హెచ్‌ఆర్ పాలసీతోపాటు, టీఏ, డీఏ ఇప్పించి ఆదుకోవాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం విన్నవించింది. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, రాష్ట్ర హౌసింగ్ చీఫ్ ఇంజినీర్లను, పామర్రు ఎమ్మెల్యే, ఎస్సీ వెల్ఫేర్ చైర్మన్ వర్ల కుమార్‌రాజాను కలిసి ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాతులూరి మరియదాసు, జిల్లా సెక్రటరీ ఆలీ, మహేంద్ర, ప్రభుదాసు, ఇతర ఉద్యోగ సంఘనాయకులు ఉన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి

### -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, ఆగస్టు 1, ప్రభాతవార్త: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద



రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన స్పౌజ్ పింఛన్లను లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు, ప్రభుత్వం పనిచేస్తుందని, సూపర్ సిక్స్ పథకాలన్నీ ఎక్కడా ఆగకుండా అమలవుతున్నాయని ఆయన వెల్లడించారు. దార్శనికులు, ఏపీ సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, అందరికీ తాగునీరు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పేదలకు కొండంత భరోసా

### మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు

మాచర్ల, ఆగస్టు 1, ప్రభాతవార్త: సీఎం చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను వృద్ధులకు, వితంతువులకు,



వికలాంగులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు పింఛన్ల పంపిణీ అనంతరం మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రూ.3 వేల నుంచి ఒక్కసారిగా రూ.4 వేలకు పెంచి ఇవ్వడమే కాకుండా ప్రతి నెలా ఒకటో తేదీకే అందిస్తున్నారని అన్నారు. వికలాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలు ఇస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని సీఎం కృషిని కొనియాడారు. దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పండుటాకులకు, వితంతువులకు, వికలాంగులకు కొండంత భరోసానిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు వార్డు అధ్యక్షులు బండ్ల బ్రహ్మం, చందుగౌడ్, పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు పిన్నంశెట్టి కృష్ణ, సచివాలయ అడ్మిన్ శ్రీలక్ష్మి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**విజయపురిసౌత్, ఆగస్టు1, ప్రభాతవార్త:** నూతనంగా మంజూరైన సామాజిక భద్రత వితంతు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయపురిసౌత్ డౌన్ మార్కెట్, దేశవరపు క్యాంపు తండాలో నిర్వహించారు. కొత్తగా మంజూరైన పింఛన్లను తెలుగుదేశం పార్టీ నాయకులు బొల్లా చౌదరి, పోలురౌతు, సత్తిబాబులు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భర్త చనిపోయిన భార్యకు ఏళ్ల గడుసఉన్నా వితంతు పెన్షన్ ఇవ్వకుండా గత వైసీపీ ప్రభుత్వం ఆయా కుటుంబాలకు అన్యాయం చేసిందని, కూటమి పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అలాంటి వారందరినీ గుర్తించి వెంటనే వితంతు పెన్షన్లు ఇప్పించి ఆదుకున్నారన్నారు. కార్యక్రమంలో మత్స్యకారుల వైస్ ప్రెసిడెంట్ నరసింహులు, కోటయ్య, రాంచంద్, నూకరాజు, బాలస్వామి, పవన్, రాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఉచిత వైద్య శిబిరం

**ఫిరంగిపురం, ఆగస్టు1 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలంలోని భీరవల్లిపాయ గ్రామంలో సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, సింగరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం




నిర్వహించారు. వివరాలను హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ తెలియజేశారు. వైద్య శిబిరంలో వంద మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. తనతో పాటు డాక్టర్ సింగరాజు విద్య వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేయడం జరిగిందన్నారు. బిపి, షుగర్, థైరాయిడ్ వంటి ఇబ్బందులకు పరీక్షలు చేసి వైద్య సలహాలను అందించామన్నారు. వైద్య శిబిరానికి సహకారం అందించిన గ్రామ పెద్దలకు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఎస్ఎన్ కళాశాలలో నూతన తరగతిగదులు ప్రారంభం

**నకరికల్లు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాలలో నూతన తరగతిగదులను శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు కపల వాయి విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ తమ తండ్రి కపలవాయి కాశీ రామారావు జయంతి సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ తన వ్యక్తిగత ఆస్థిని తనఖా పెట్టి కళాశాలలో అన్ని తరగతి గదులకు టైల్స్, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, భవనాల ఆధునీకరణ చేయడం సంతోషమన్నారు. పల్నాడు జిల్లాలో విద్యాభివృద్ధికి కపలవాయి విజయ్‌కుమార్ కుటుంబం అందిస్తున్న సేవలను అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## బంగారు పతకం సాధించిన నాగరవీంద్రకు సత్కారం

**నకరికల్లు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** భారతదేశానికి గర్వకారణంగా నాగ రవీంద్ర నిలిచారని ఆంధ్ర ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి అన్నారు. శుక్రవారం రవీంద్రను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాల్వ రవి మాట్లాడుతూ 200 మీటర్ల అంతర్జాతీయ రన్నింగ్ రేస్‌లో ఇండియా తరపున మొదటి విజేతగా బంగారు పతకాన్ని జొన్నలగడ్డ నాగ రవీంద్ర సాధించారన్నారు. ఇండో ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్-2025 నేపాల్‌లో జరిగిన ఈవెంట్‌లో యూత్ అండ్ స్పోర్ట్స్ ప్రమోషన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన రన్నింగ్ రేస్‌లో ఇండియా తరపున ఇటువంటి ఘనత సాధించడం అందరికి గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో వారు మరింత ఉన్నతంగా ఎదగాలని కాల్వ రవి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గూండాల రాకేష్, అనీల్, శివ, అప్పయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినెలా 1వ తేదీనే పింఛన్

### ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ పంపిణీ చేస్తున్నట్లు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.



శుక్రవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో స్పౌజ్, ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. ఎమ్మెల్యే యరపతినేని స్వయంగా ఈ పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వా తాతల మొముల్లో చిరునవ్వులు చూసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకటో తేదీకి పింఛన్ అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, చైర్మన్ చిన సుబ్బారావు, వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ తురకా వీరాస్వామి, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**గురజాల, ఆగస్టు 1 ప్రభాతవార్త:** గురజాల పట్టణ, మండల పరిధిలో శుక్రవారం



ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కూటమి నేతలు, అధికారులు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. నేతలు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ అందించేందుకు చర్యలు తీసుకుంటుం దన్నారు. ఒక్క రోజులోనే 100 శాతం పూర్తి చేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గురజాల నగర పంచాయతీ కమిషనర్ శివన్నారాయణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, శరమాల హనుమంతురావు, దుర్గారావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

**నకరికల్లు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఛైర్మన్ షేక్.మీరావలి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య సేవలు అందించిన ఎస్.ఎం.డెంటల్ కేర్ ఇంప్లాంట్ సెంటర్ వైద్యులు డాక్టర్ రెహమాన్ షరీఫ్, సమీరాలను సత్కరించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా పంటి సమస్యలతో యువత బాధ పడుతున్నారని తెలిపారు. చిరు తిండ్లు తినడం వలన అనేక ఇబ్బందులు వస్తున్నాయని తెలియజేశారు. 862 మందికి పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు చేశారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ

**నకరికల్లు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీ పార్టీకి చెందిన పలు కుటుంబాలను శుక్రవారం జిల్లా



వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పచ్చవ రవీంద్ర బావ దావులూరి కోటేశ్వరరావు మృతిచెందడంతో సమాచారం తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కోటేశ్వర రావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఇస్సపాలెం గ్రామంలోని మహంకాళి దేవస్థానం మాజీ ఛైర్మన్ జెల్లి శ్రీనివాసరావు కుమారుడు హరి కనుమూయడంతో సమాచారం తెలుసుకొని వారి కుటుంబాన్ని ఓదార్చారు. హరి చనిపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. హరి ఆత్మకు శాంతి కలగాలని,భగవంతుడు కుటుంబ సభ్యులకు ధైర్యం ఇవ్వాలని ఈ సందర్భంగా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు.

## ఉద్యోగ విరమణ చేసిన డిఎస్పీ నాగేశ్వరరావుకు ఎస్పీ సత్కారం

**రొంపిచర్ల, ఆగసు 1 ప్రభాతవార్త :** ఉద్యోగ విరమణ చేసిన డిఎస్పీ నాగేశ్వరరావును జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు శుక్రవారం ఘనంగా సత్కరించారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అడ్మిన్ ఎస్పీ జె.వి.సంతోష్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సత్తిరాజు, డిఎస్పీ మహాత్మాగాంధీరెడ్డి, మహిళా డిఎస్పీ వెంకటరమణ, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాలరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొని డిఎస్పీ కె.నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ గతంలో నక్సలిజం అధికంగా ఉండేదన్నారు. పల్నాడులో రవాణా సౌకర్యాలు కూడా అంతగా ఉండేవి కాదన్నారు. ఎన్నో సవాళ్ళ మధ్య నిబద్ధతతో డిఎస్పీ నాగేశ్వరరావు సేవలందించారని గుర్తు చేశారు. భావితరాలకు వారు అందించిన సేవలు ఆదర్శం అన్నారు. తనకు సహకరించిన అధికారులకు ఈ సందర్భంగా విశ్రాంత డిఎస్పీ నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.



## 3న అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల, ఆగస్టు 1,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా ఆరోగ్యసభలను నిర్వహిస్తుంది. ఈ క్రమంలో ఈ ఆదివారం హోమియోపతి వైద్య విధానంపై సమగ్ర అవగాహనకై ఒక సభను ఏర్పాటుచేసింది. ఆగష్టు 3వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభకు ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ కోటపాటి నాగేశ్వరరావు ప్రదాన వక్తగా పాల్గొంటారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.

## జెఎన్‌టియు కళాశాలను సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**నరసరావుపేట, ఆగస్టు1 ప్రభాతవార్త :** మండలంలోని కాకాని గ్రామం వద్ద ఉన్న జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు, మౌలిక



వసతుల ఏర్పాటుకు సంబంధించిన అంశాలను యూనివర్శిటీ అధికారులు, ప్రతినిధులతో మాట్లాడారు. మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి నిధులను కోరడం జరిగిందన్నారు. తక్షణమే సిఎం చంద్రబాబునాయుడు రూ.10 కోట్లను మౌలిక సదుపాయాల కల్పనకు మంజూరు చేశారని తెలియజేశారు. ఈ నిధులకు సంబంధించి తాము కళాశాలను సందర్శించడం జరిగిందన్నారు. భవనాల నిర్మాణ పురోగతి వేగంగా ఉండాలని వారు ఆదేశాలిచ్చారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. హాస్టల్ భవనాల నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు. 85.94 ఎకరాల విస్తీర్ణంలో క్యాంపస్ ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. కళాశాలలో అకడమిక్ బ్లాక్ నిర్మాణం 90 శాతం పూర్తైందన్నారు. బాయ్స్ హాస్టల్ నిర్మాణం సైతం 90 శాతం పూర్తి కావడం జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ క్వార్టర్స్, గరల్స్ హాస్టల్ నిర్మాణం, రీడింగ్ రూమ్‌లు వంటివి వేగంగా నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటున్నట్లు తెలియజేశారు. విశాలమైన రోడ్లు, బ్లాక్‌లు, హాస్టల్స్ వంటివి త్వరలోనే అందుబాటులోకి వస్తాయని తెలియజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, ఆర్డీవో మధులత, యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో సామాజిక పెన్షన్ల పంపిణీ

**రొంపిచర్ల, ఆగస్టు1 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పార్టీ సీనియర్ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్ తదితరులు



ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని గోనెపూడి, చింతలపాలెం, యల్లమంద గ్రామాలతో పాటు పట్టణంలోని 3వ వార్డులో నిర్వహించిన సామాజిక పెన్షన్ల లబ్దిదారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ నియోజకవర్గంలోని వివిధ వర్గాలకు ఎంతో మేలు చేస్తుందన్నారు.లీ పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు లబ్ది పొందుతున్నారని, వారికి జీవితంపై భరోసాను అందిస్తున్నట్లు తెలియజేశారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పెన్షన్ మొత్తాన్ని ఒకేసారి పెంచి సకాలంలో పంపిణీ చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మాత్రమే సాధ్యమైందన్నారు. పేదవారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఖచ్చితంగా సంక్షేమ పథకాలను అందించే కార్యక్రమం చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు.

## విద్యార్థులకు ఫ్యాన్లు, లైట్లు అందజేసిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నకరికల్లు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ వసతి గృహాలలోని



విద్యార్థులకు శుక్రవారం ఫ్యాన్లు, లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వసతి గృహాలను పరిశీలించేందుకు వచ్చిన సందర్భంలో కనీసం గదుల్లో లైట్లు కూడా లేకపోవడం కనిపించిందన్నారు. ఫ్యాన్లు లేకపోవడంతో విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశారు. బూత్ రూమ్‌లలో లైట్లను పెట్టలేదన్నారు. తమ పార్టీ నాయకుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కోట్ల రూపాయలు అప్పులు తెస్తున్న ప్రభుత్వానికి పేద విద్యార్థులు ఉండే హాస్టల్స్‌పై కనీస శ్రద్ధ, చిత్తశుద్ధి లేదన్నారు. పురుగులు ఉన్న బియ్యంతో అన్నం వండిపెట్టడం దారుణంగా ఉందన్నారు. పనికిరాని కూరగాయలు తెచ్చి కూరలు వండుతున్నారన్నారు. మంచినీరు కూడా అందుబాటులో లేవని, విద్యార్థులకు బయటకు వెళ్ళి మంచినీరు కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందన్నారు. పెద్దచెరువు హాస్టల్‌లో ఉన్న పరి స్థితులను కలెక్టర్, ఎస్పీ దృష్టికి తెచ్చి సమస్యలను పరిష్కరించామని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సుజాతపాల్, పౌలు, అచ్చి శివకోటి, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ

**కాకుమాను ఆగస్టు 1, (ప్రభాతవార్త):** మండల పరిధి కొమ్మూరు, పెద్దివారిపాల్నే మరియు అప్పాపురం గ్రామాల్లో, నియోజకవర్గ ఇన్చార్జి బలసాని. కిరణ్ కుమార్ ఆదేశాలు మేరకు



బాబు షూరిటీ మోసం గ్యారంటీ గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించిన, కాకుమాను మండల కన్వీనర్ కొమ్మలపాటి రవి కుమార్ .ఈ కార్యక్ర మంలో కాకుమాన మండల మరియుకొమ్మూరు, అప్పాపురం గ్రామాల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు

**కాకుమాను ఆగస్టు 1,(ప్రభాతవార్త):** మండలంలోని పలు గ్రామాల్లో అంతర్జాతీయ తల్లి పాల వారోత్సవాలు నిర్వహించినట్లు మండల సూపర్వైజర్ లు ప్రేమలత, వెంకాయమ్మలు శుక్రవారం తెలిపారు. కాకుమాను సెక్టార్ అప్పాపురం గ్రామంలో,పాన్ద్ర పాడు సెక్టారు లో లింగంగుంట పాలెం సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు మొదటి రోజు సూపర్వైజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ గర్భవతి తీసుకోవాల్సిన జాగ్రతలు ,వ్యాక్సిన్,డెలివరీ అయిన గంట లోపు ముర్రుపాలు ,ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టాలి అని,బాలింత తీసుకోవాల్సిన జాగ్రతలు గురించి వివరించారు.అనంతరం తల్లిపాలు వారోత్సవాలు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎ ఎన్ ఎమ్ రత్నా ,ఆశా వర్కరు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు,తల్లులు పాల్గొన్నారు.

## బాల బాలికలకు ఉచిత వైకల్య నిర్ధారణ శిబిరం

**కాకుమాను ఆగస్టు 1 (ప్రభాతవార్త):** బాల బాలికలకు ఉచిత వైకల్య నిర్ధారణ శిబిరం నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి కె.ఎఫ్ కెన్నెడీ శుక్రవారం తెలిపారు. కె.ఎఫ్ కెన్నెడీ మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ఐదు సంవత్సరాలు పూర్తి ఐన సందర్భంగా సమగ్ర శిక్ష ,గుంటూరు వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఉచిత వైకల్య నిర్ధారణ శిబిరం నియోజక వర్గ స్థాయిలో జరిగిందన్నారు. ఈ శిబిరం లో ప్రత్తిపాడు,వట్టిచెరుకూరు,పెదనందిపాడు, కాకుమాను మండలాల నుండి 130 బాల బాలికలు ,జిల్లా స్థాయి,మండల స్థాయి అధికారులు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్దిదారులందరికి పింఛన్లు పంపిణీ

**బాపట్ల, ఆగస్టు1,(ప్రభాతవార్త):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఆగస్టు మాసంలో జిల్లాలో అర్హులైన లబ్దిదారులందరికి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతోందని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో భాగంగా రేపల్లె మండలంలోని పెనుమూడి గ్రామంలో తొలుత పెనుమూడి పుష్కర స్నాన ఘట్టం వద్ద కృష్ణా నది జలాలకు రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖామంత్రి మరియు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పూజ చేసి హారతి సమర్పించారు. అనంతరం ఆళ్ల మంగమ్మ, గొట్టిముక్కల బ్రాహ్మణేశ్వరరావు, అంకెమ వెంకటేశ్వరరావు లకు వృద్ధాప్య పింఛన్లు, ఆళ్ల లక్ష్మీ తిరుపతమ్మ, చెవులూరి మహాలక్ష్మి లకు వికలాంగుల పింఛను, కొక్కిలిగడ్డ పాములమ్మ, సజ్జ లక్ష్మీ, మోపిదేవి కుమారిలకు వితంతు పింఛన్లును లబ్దిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్,



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పెన్షన్ లను లబ్దిదారులకు పంపిణీ చేస్తూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రజల సేవలో అనే ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి నెల ఒకటో తారీఖున పింఛన్లను ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నారని వారు తెలిపారు. ఒక నెల, రెండు నెలలు పింఛన్ తీసుకోకపోయినా,మూడో నెల మూడు పింఛను తీసుకునే అవకాశం కల్పించడమైనదని వారు తెలిపారు.ఆగస్టు మాసంలో పింఛన్ల పంపిణీలో భాగంగా 2019 నుండి 2023 వరకు భర్త పెన్షన్ తీసుకుంటూ మరణించిన వారి భార్యలకు ఈ మాసము నుండి స్పౌజ్ పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో 1,08,206 మందికి స్పౌజ్ పెన్షన్ల కింద 43 కోట్ల 28 లక్షల 24 వేల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బాపట్ల జిల్లాలోని 6 నియోజకవర్గాల్లోని 25 మండలాల్లోని 4 మున్సిపాలిటీలో మొత్తం 4233 స్పౌజ్ పెన్షన్లను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీని కింద మొత్తం ఒక కోటి 69 లక్షల 32 వేల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రేపల్లె నియోజకవర్గంలో 756 స్పౌజ్ పెన్షన్లు 30 లక్షల 24 వేల రూపాయలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారులు రామలక్ష్మి, రేపల్లె మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో చంద్రబాబు దేశానికే మార్గదర్శి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఆగస్టు1,ప్రభాతవార్త:** రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం హామీల అమలుతో కూటమి ప్రభుత్వ ప్రజారంజక పాలనలో నూతన శకం మొదలైందని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా నెరవేర్చడంలో చంద్రబాబు దేశానికే ఆదర్శంగా నిలిచారని ప్రత్తిపాటి తెలిపారు. వైసిపి ప్రభుత్వంలాగా అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మోసగించలేదని అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 33,34 వార్డులలో గురువారం రాత్రి ప్రత్తిపాటి పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వార్డులలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. చంద్రబాబు నాయకత్వంలో మంత్రుల బృందం చేపట్టిన సింగపూర్ పర్యటన



విజయవంతమైందని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు. అక్కడ ప్రభుత్వం, ప్రముఖ కంపెనీలు, బడా పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి సుముఖత వ్యక్తం చేశారని అన్నారు. చంద్రబాబు కృషి ఫలించి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి, యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించడాన్ని జగన్ భరించలేకపోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. తన హయంలో జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నిర్వహణ అని చెప్పి జగన్ యువతను మోసగించాడని అన్నారు. చివరకు తన పార్టీ వారిని తన దోపిడీ రాజకీయాలకు వాడుకొని వదిలేశాడని అన్నారు. వాలంటీర్ వ్యవస్థకు చట్టబద్దత లేకుండా చేసిన జగన్ వర్కతో రెండు లక్షలకు పైగా దిలుకు వైసిపి కార్యకర్తలు తీవ్రంగా నష్టపోయారని ప్రత్తిపాటి తెలిపారు. పట్టణంలోని వార్డులలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ప్రత్తిపాటి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్‌బాబు, పార్టీ నాయకులు పఠాన్ సమద్‌ఖాన్,మద్దుమాల రవి, వెంగళరాయుడు, పావులూరి మహేష్, మున్సిపల్ డిఈ షేక్ అబ్దుల్ రహీం, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, కౌన్సిలర్లు, వార్డు నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**అమరావతి, ఆగస్టు 1 (ప్రభాతవార్త) :** అమరావతి మండల కేంద్రంలోని పట్నం మాలపల్లి, అంబేద్కర్ కాలని నందు శుక్రవారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పింఛన్‌దారుల ఇంటికి స్వయంగా వెళ్లి పింఛన్ అందించారు. అలాగే వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని స్వయంగా అడిగి తెలుసు



కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ పెన్షన్ కేవలం నగదు సహాయం మాత్రమే కాదని ప్రజల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు వంటి వారి జీవనాధారానికి పెన్షన్ చేయూతనిచ్చే భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే ప్రవీణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల నాయకులు, గ్రామ నాయకులు, అధికారులు ఉన్నారు.

# నూరు శాతం పింఛన్ల పంపిణీ

## మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్

**మంగళగిరి, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నారని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చందు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం 4 వేలు,6 వేలు,10 వేలు, 15 వేలు పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్



అన్నారు. పెదవడ్లపూడి గ్రామంలో శుక్రవారం నూతనంగా మంజూరైన 23 మందికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య అతిథిగా హాజరై పెన్షన్లను పంపిణీ చేసిన కిరణ్ చంద్ మాట్లాడుతూ, పేదలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ లు అనేక నాయకత్వంలోనే ఈ తరహా పెన్షన్ పంపిణీ జరుగుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల కుటుంబాలకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, ఇంటికి ఒకటో తేదీనే అందించడంతో లబ్ధిదారుల కళ్ళలో ఆనందం కనిపిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి నారా లోకేష్ కృషి తమ జీవితాల్లో కష్టాలు పోయి సంతోషంగా ఉన్నామని ప్రజలు చెబుతున్నారని కిరణ్ చంద్ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పంచామృతాభిషేకం

**పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకొని పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ఆశీస్సులు అందుకొన్నారు. 108కిలోల పసుపుతో అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించారు. లలితా సహస్రనామ పారాయణ నిర్వహించారు. సౌందర్య లహరి, శివానంద లహరి మహిళలు పారాయణ నిర్వహించారు. మధ్యాహ్నం నీరాజన మంత్రపుష్ప కార్యక్రమం



జరిగింది. భక్తులు జై వాసవి, జైజై వాసవి...అనే నినాదాలు చేశారు. భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ ఆధ్వర్యంలో కమిటి సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

# మంత్రి పెమ్మసానికి ఘన స్వాగతం

**పొన్నూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే బీసి సాంఘిక సంక్షేమ భవన నిర్మాణ శంఖుస్థాపనకు వస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసానికి స్థానిక అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు ఇతర శాఖల అధికారులు హాజరై మంత్రి



పెమ్మసానికి పూల కుండీలను, మొక్కలను ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.

# కాలానుగుణ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

## -కెఎల్‌యు డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్

**తాడేపల్లి,ఆగస్టు1,ప్రభాతవార్త :** ప్రస్తుతం వర్షాలు అధికంగా పడుతుండడంతో ఇంటి పరిసరాలు చెత్త, బురద,నీటి నిల్వలతో అపరిశుభ్రంగా మారుతుంటాయని దీంతో కాలానుగుణంగా అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం పొంచి ఉందని,తదనుగుణంగా ప్రతి ఒక్క వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కెఎల్‌యు విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ సూచించారు.శుక్రవారం దుగ్గిరాల మండలంలోని పెదపాలెం గ్రామంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ మరియు ఏఐ అండ్ డిఎస్ విభాగం,గ్రామ సచివాలయం సంయుక్తాధ్వర్యంలో స్వచ్ఛ భారత్ అభియాన్ కింద వాలంటీర్లు,ఏఎన్ఎం ఎం.మేరీలత, ఆశావర్కర్లు "పరిసరాల శుభ్రతతో మన ఆరోగ్యం" అనే కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి శుభ్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించినట్లు డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లా ఖాన్ వివరించారు.పరిసరాల్లో ఖాళీ కొబ్బరి బోండాలు,పాత టైర్లు,కుండీలు,నీటి తొట్టెలు ఉంచడంతో దోమలకు ఆవాసాలుగా మారి ప్రమాదకరమైన డెంగ్యూ,మలేరియా,



చికెన్‌గున్యా జ్వరాలు,కలుషిత నీటి వలన టైఫాయిడ్,కలరా,హెపటైటిస్-ఏ, చర్మవ్యాధులు వస్తాయని ఏఐ అండ్ డిఎస్ విభాగాధిపతి డాక్టర్ విఎస్‌వి ప్రభాకర్ పేర్కొన్నారు.మల,మూత్ర విసర్జనకు మరుగుదొడ్ల వాడటం,దోమ తెరలు వాడటం,నీటి ట్యాంకులు డ్రమ్ములపై మూతలు ఉంచడం ద్వారా వ్యాధులు దరిచేరని ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి సూచించారు.కార్యక్రమం సమన్వయకర్త పి.సురేష్, వాలంటీర్లను గ్రామ పెద్ద పాటిబండ్ల కృష్ణప్రసాద్, గ్రామ సచివాలయ సెక్రటరీ వెంకట్రావ్,యూనివర్సిటీ ప్రొఫెసర్ వీసీలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్రామ్ ,డాక్టర్ కె.రాజశేఖర్‌రావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, తదితరులు అభినందించారు.

## అర్ధరాత్రి పుట్టినరోజు సంబరాలు

# కేసు నమోదు

**గుంటూరు తూర్పు, ఆగస్టు 1 (ప్రభాతవార్త) :** అర్ధరాత్రి పుట్టినరోజు వేడుకల పేరిట రోడ్డుపై హంగామా చేసిన యువకులపై పాత గుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు. రోడ్డుపై బైకులు నిలిపి, బాణాసంచా కాల్చి హంగామా చేసినట్లు డిఎస్పీ అజీజ్ తెలిపారు. ప్రజాశాంతికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. బర్త్‌డే వేడుకలు ఇంట్లో చేసుకోవాలని, కానీ రోడ్ల మీద చేసుకుంటామంటే ఊరుకునేది లేదని డిఎస్పీ స్పష్టం చేశారు.

# పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉంది : ఎమ్మెల్యే జీవీ

**శావల్యాపురం,ఆగస్టు1,ప్రభాతవార్త:** పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతుందని ప్రభుత్వ చీఫ్‌విప్ ,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని కనమర్లపూడి గ్రామంలో జరిగిన పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో జీ.వీ పాల్గొన్నారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి దైవ బలం,ప్రజాబలం మెండుగా ఉన్నాయని అమ్మ ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసేందుకు పని చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీనురాయల్ తదితరులు పాల్గొన్నారు.

# పెదనందిపాడులో 91 శాతం పింఛన్లు పంపిణీ

**పెదనందిపాడు ఆగస్టు 1.,(ప్రభాతవార్త) :** పెదనందిపాడు మండలంలో శుక్రవారం చేపట్టిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మొత్తం పెన్షన్లు 6,662 కు గాను సాయంత్రం వరకు



6,094 మందికి పెన్షన్లు పంపిణీ జరిపినట్లు ఎంపీడీవో . జి లక్ష్మీదేవి తెలిపారు. మండలంలో 91.47 పెన్షన్ల పంపిణీ జరిగినట్లు వారు పేర్కొన్నారు. మండలంలోని వరగాని గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో . టిడిపి అధ్యక్షులు చెన్నుపాటి సురేంద్ర.కట్టా సురేష్ . జనసేన నాయకులు దిరిశాల శ్రీనివాసరావు. ఎంపీడీవో లక్ష్మీదేవి. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు

**పెదనందిపాడు ఆగస్టు 1,(ప్రభాతవార్త):** మండలంలోని పెదనందిపాడు సెక్టార్ అన్నపర్రు గ్రామంలోని ఎస్సి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు మొదటి రోజు శుక్రవారం పెదనందిపాడు



సెక్టార్ సూపర్వైజర్ మెహరున్నిసా బేగం ప్రారంభించారు. కొప్పర్రులో వరగాని సెక్టార్ సూపర్వైజర్ జరీనా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు తెలియజేసినారు. తల్లిపాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దాం. తల్లిపాలు బిడ్డహక్కు. తొలి టీకా జీవితానికి కవచం. ఆరోగ్య భవితకు బలమైన పునాది. తల్లిపాలు బిడ్డకు ఇవ్వటం వలన బిడ్డకే కాదు తల్లికి కూడా శారీరకంగా మానసికంగా రక్షణ లభిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రవల్లిక మరియు ఆశ, అంగన్వాడి కార్యకర్తలు మరియు తల్లులు పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసిన కేసులో భర్తకు యావజ్జీవ కారాగార శిక్ష

**గుంటూరు ,ఆగష్టు 1,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా పెదకాకాని మండలం, అగతవరప్పాడు గ్రామంలో 26.07.2015 న జరిగిన దారుణ హత్య కేసులో నిందితుడైన భర్త గవిరిబోయిన శివశంకర్‌కు గౌరవ న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.3,000/ జరిమానా విధించింది. గుంటూరు జిల్లాల్లో ఇప్పటివరకు న్యాయస్థానాల్లో విచారణలో ఉన్న పలు కేసులో బాధితులకు న్యాయం జరిగే విధంగా వీలైనంత త్వరగా నిందితులకు శిక్షలు పడే విధంగా పోలీస్ అధికారులు మరియు కోర్టు కానిస్టేబుల్ సిబ్బంది విశేష కృషి చేస్తున్నారని తెలిపిన గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ఫిర్యాదుదారుడు తోట ఎడుకొండలు అగతవరప్పాడు గ్రామానికి చెందినవారు, తన కుమార్తె శారద (26)ను అదే గ్రామానికి చెందిన గవిరిబోయిన శివశంకర్‌తో 06.05.2009న వివాహం జరిపించినారు. శివశంకర్ భారత ఆర్మీలో పనిచేస్తున్నాడు

శివశంకర్ సెలవులో ఇంటికి వచ్చిన సమయంలో, అతని కుటుంబ సభ్యుల ప్రభావంతో భార్య శారదపై అనుచిత ఆరోపణలు చేశాడు. ఈ వివాదం పెద్దల మధ్య రాజీ కుదిరినా, ఆ తరువాత శారద తన తల్లిదండ్రుల ఇంటిలో ఉండడం మొదలుపెట్టింది. అప్పట్లో నెలకి శివశంకర్ రూ.3000 చెల్లించడానికి అంగీకరించగా, శారద రూ.6000 అడిగిన నేపథ్యంలో అతని కుటుంబ సభ్యులు అతన్ని భార్యను హత్య చేయమని ప్రేరేపించినట్లు ఆరోపణలు వచ్చాయి 2015 జూలై 26 న శివశంకర్ తన భార్య శారదపై కత్తితో దాడి చేసి ఆమెను హత్య చేశాడు. ఘటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన మల్లేశ్వరి అనే మహిళ గాయపడ్డారు. సంఘటనపై శారద తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఈ కేసులో సాక్ష్యాధారాలను పరిశీలించిన గౌరవ రెండవ అదనపు జిల్లా కోర్టు జడ్జి శ్రీ వై. నాగరాజా గారు మొదటి నిందితుడు గవిరిబోయిన శివశంకర్‌ను యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.3,000/ జరిమానా విధించారు రెండవ నిందితురాలు గవిరిబోయిన సుబ్బమ్మ మృతి చెందినందున కేసు ముగిసింది

**పోలీస్ శాఖకు అభినందనలు**

ఈ కేసును విజయం వైపు నడిపించిన పెదకాకాని ఎస్‌హెచ్‌ఓ అప్పటి సీఐ కె. శేషగిరిరావు గారు, వాదనను సమర్థంగా నిర్వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎండి బర్కత్ అలీ ఖాన్ కేసు పర్యవేక్షణలో ఉన్న సిఎంఎస సీఐ నరసింహారావు, సహకరించిన పెదకాకాని సీఐ నారాయణ స్వామి, కోర్టు కానిస్టేబుల్ శివ నాగేశ్వరావు సిఎంఎస్ కానిస్టేబుల్ ప్రసాద్ గారిని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్ గారు అభినందించారు.

# శ్రావ్యంగా శాస్త్రీయ సంగీత కచేరీలు

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 1,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో అన్నమయ్య కళావేదికపై జరుగుతున్న దాస సాహిత్య ప్రాజెక్టు తిరుమల తిరుపతి దేవస్థానం,శ్రీకంచి కామకోటి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం గుంటూరు, ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్‌దిఆర్ట్స్

న్యూఢిల్లీ (తిరుపతి రీజియన్),ద్వారం లక్ష్మీ అకాడమి ఫర్ మ్యూజికల్ సర్వీసెస్,తిరుపతి వారి సంయుక్త నిర్వహణలో సంగీత నృత్యోత్సవాల్లో భాగంగా శుక్రవారం ద్వారం లక్ష్మీ దంపతులు,ఆలయ పాలకమండలి వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలనుప్రారంభించారు.తొలుత ఎమ్.అంజనా సుధాకర్,లంకా తేజస్వీ బృందం,అనంతరం ప్రముఖ విద్వాంసులు మోదుమూడి సుధాకర్‌ల శాస్త్రీయ సంగీత కచేరీలు వీనుల విందుగా జరిగాయి. వీరివురి కచేరీలకు వయోలిన్ పై పెరవలి నందకుమార్ ,మృదంగంపై కార్తికేయ ఆదినారాయణ శర్మ వాయిద్య సహకారాన్ని అందించారు.

# భవన నిర్మాణ ప్లాన్ తీసుకోకుండా, ప్లాన్‌కి భిన్నంగా నిర్మాణాలు చేస్తే చర్యలు

## కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు తూర్పు, ఆగస్టు 1 (ప్రభాతవార్త) :** అనధికార నిర్మాణాలను ఉపేక్షించబోమని, పట్టాభిపురంలో నిర్దేశిత భవన నిర్మాణ ప్లాన్ లేకుండా నిబంధనలు పాటించకుండా జరుగు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ప్లాన్ మంజరుకు అనేక నిబంధనలను సరళతరం చేసినప్పటికీ ప్లాన్ తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠినంగ వ్యవహరిస్తామని స్పష్టం




తున్న నిర్మాణాన్ని కూల్చి వేయాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టాభిపు,ం స్తంభాల గరువు, మిర్చి యార్డ్ రోడ్, విఐపి రోడ్లలో పర్యటించి ఆయా ప్రాంతాల్లో అనధికార కట్టాడాలు, రోడ్ డ్రైన్ ఆక్రమణలపై తీసుకోవాల్సిన చర్యలపై పట్టణ ప్రణాళికాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో జిఎంసి నుండి నిర్ధేశిత భవన నిర్మాణ ప్లాన్ తీసుకోకుండా లేదా ప్లాన్‌కి భిన్నంగా నిర్మాణాలు చేస్తే పట్టణ ప్రణాళిక అధికారులు సదరు నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి చట్ట ప్రకారం కూల్చి వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ ప్లాన్ మంజూరుకు అనేక నిబంధనలను సరళతరం చేసినప్పటికీ ప్లాన్ చేశారు. సచివాలయం పరిధిలో అనధికార, అక్రమ నిర్మానాలు జరుగుతుంటే పర్యవేక్షణ చేయాల్సిన సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, అధికారులు ఏమి చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్లు, డ్రైన్ల ఆక్రమణల తొలగింపుపై ఇప్పటికే పలు దఫాలు తెలియచేసినప్పటికీ కొందరు మారడం లేదని, అటువంటి ఆక్రమణలను తక్షణం తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణల తొలగింపు వాహనాలు రాత్రి సమయాల్లో కూడా వార్డుల వారీగా మెయిన్ రోడ్లపై పర్యటించి ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఏసిపి రెహ్మాన్, ప్రజా రోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పదవిని బాధ్యతగా భావిస్తా

## తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరు తూర్పు, ఆగస్టు 1 (ప్రభాతవార్త) :** తెలుగుదేశం పార్టీలో సమర్థత, ప్రజల పట్ల అంకితభావం నేయులు, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమీషనర్ పులి శ్రీనివాసులు ఇతర నాయకులు హాజరయ్యారు. ఈ



కలిగి నాయకుడిగా ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ గుర్తింపు పొందారని, అందుకే పదవులు వెతుక్కుంటూ వస్తున్నాయని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే నసీర్ అసెంబ్లీ మైనార్టీ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా శనివారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, బూర్ల రామాంజ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు మంచి భవిష్యత్తును అందించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పదవిని బాధ్యతగా భావిస్తానని అన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మైనార్టీల కోసం నిరంతరం కష్టపడతారని పేర్కొన్నారు.

# శ్రావణ శుక్రవారం అమ్మవార్లకు అభిషేకార్చనలు కలువపూల పూజ

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 1,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేట లోని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి 30వ కోటి కుంకుమార్చన ఉత్సవాలు ఆలయ ప్రధానార్చకులు మర్రిపాటి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రమంలో రెండవ శుక్రవారం ఉదయం నిత్య పూజలు,వివిధ సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకార్చన జరిగింది.అనంతరం కలువపూలతో అర్చన,వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని అర్చించి,విశేష హారతులు ప్రత్యేకంగా నక్షత్ర




హారతి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు.కోటి కుంకుమార్చనలో పాల్గొన్న సువాసినులకు,భక్తులకు తీర్థప్రసాదాలు,అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా ప్రసాద్ శర్మ మాట్లాడుతూ రెండవ మంగళవారం 108కిలోల పసుపు పూజ ప్రత్యేకంగా జరుగుతుందన్నారు.

# ప్రతి విద్యార్థి ఒక ప్రాణ రక్షకుడు కావాలి

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు క్రైమ్,ఆగష్టు 1,ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ఒక ప్రాణ రక్షకుడిగా తయారు కావాలని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.శుక్రవారం చంద్రమౌళీనగర్ మెయిన్ క్యాంపస్‌లో విద్యార్థులకు సిపిఆర్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవి ముఖ్యఅతిధిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. మారిన జీవనశైలిలో




కార్డియాక్ అరెస్టు ఏ వయస్సులోనైనా రావచ్చు ,ప్రాథమిక ప్రథమ చికిత్స తెలిసి ఉండడం తప్పనిసరి అని,ప్రతి విద్యార్థి సిపిర్ నేర్చుకోవాలని,ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదన్నారు.ఉత్సాహంగా చదువు మాత్రమే కాకుండా,ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ అవగాహన సదస్సులో నన్ను భాగస్వామ్యం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ,రానున్న రోజుల్లో మేము ఏర్పాటుచేసే మెడికల్ క్యాంపుల్లో ముందుగా ఈ సిపిఆర్ మీద అవగాహన కల్పిస్తామని ఇంతమంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన భాష్యం రామకృష్ణకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినందనలు తెలిపారు.

**పురపాలక సంఘ కార్యాలయం**
**నరసరావుపేట**

ఆర్.ఓ.సి.నెం.1014/2022/ఎ4

తేది : 01-08-2025

**నరసరావుపేట పురపాలక సంఘం వారి బహిరంగ వేలము ప్రకటన**

నరసరావుపేట పురపాలక సంఘ యాజమాన్యం నందలి గల షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఖాళీగా ఉన్న షాపు రూములకు సంబంధించి ది.11-08-2025 సోమవారం సాయంత్రం 3.30 గంటలకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణ నందు బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలంపాటలు కమిషనర్ గారిచే గాని లేక వారి అనుమతి పొందిన అధికారిచే గాని జరుపబడును. ఇతర వివరములను పురపాలక సంఘం కార్యాలయ పనివేళల్లో రెవిన్యూ విభాగం నందు తెలుసుకొనగలరు.

**కమిషనర్**
నరసరావుపేట పురపాలక సంఘం.